సంపుటి : 78 సంచిక : 12 పుటలు : 52

# జాగృతి

కలి 5127-శ్రీ విశ్వావసు పుష్య బహుళ విదియ
వెల : ₹20/-
05-11 జనవరి 2026




# దొంగ ఓట్లు 8 కోట్లు




## విజయవంతంగా విశ్వ సంఘ శిబిరం

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.





# రాష్ట్ర ప్రేరణ స్థల్

ఉత్తరప్రదేశ్ రాజధాని లక్నోలోని హర్దోయ్ రోడ్ ప్రాంతంలో, గోమతి నది ఒడ్డున 65 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించిన ఒక గొప్ప జాతీయ స్మారక సముదాయంగా రాష్ట్ర ప్రేరణ స్థల్ పేరొందింది. ఇది జాతీయవాదులైన ముగ్గురు ప్రముఖ నాయకులు - డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ, పండిత దీనదయాళ్ ఉపాధ్యాయ, మాజీ ప్రధానమంత్రి అటల్ బిహారీ వాజపేయి జీవితం, ఆదర్శాలు, దేశ నిర్మాణంలో వారు చేసిన కృషిని స్మరించుకునేందుకు అంకితం అయ్యింది. సుమారు రూ.230 కోట్లతో నిర్మించిన ఈ కాంప్లెక్స్‌ను డిసెంబర్ 25న అటల్ బిహారీ వాజ్‌పేయి 101వ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ప్రారంభించారు. ఈ స్మారక సముదాయాన్ని దేశభక్తి, ఆత్మగౌరవం, ఏకత్వం, సేవా భావనలను ప్రేరేపించేలా రూపొందించారు. ముఖ్యంగా యువతకు నాయకత్వం, మంచి పాలన ఆదర్శాలను నేర్పేందుకు ఉద్దేశించారు. 65 అడుగుల ఎత్తైన ముగ్గురు నాయకుల కాంస్య విగ్రహాలు ప్రధాన ఆకర్షణగా నిలిచాయి. ప్రతి విగ్రహం 42 టన్నుల బరువుంటుంది. మొత్తం సముదాయాన్ని కమలం ఆకారంలో రూపొందించారు. ఇందులో రెండు అంతస్తుల అత్యాధునిక మ్యూజియం ఉంది. ఇది సుమారు 98,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విస్తరించి ఉంది. మ్యూజియంలో ఐదు గ్యాలరీలు ఉన్నాయి. అటల్‌జీ కవితలు, ప్రసంగాలు, శ్యామాప్రసాద్ ముఖర్జీ జాతీయవాద భావనలు, దీనదయాళ్ ఉపాధ్యాయ ఆలోచనలు ఆడియో-విజువల్ ప్రదర్శనల ద్వారా చూపిస్తారు. డిజిటల్, ఇమ్మర్సివ్ టెక్నాలజీతో భారత జాతీయ ప్రయాణం, నాయకత్వ విలువలను ఆకర్షణీయంగా ప్రదర్శిస్తారు. ఈ కాంప్లెక్స్‌లో 3,000 సీట్ల అంఫీథియేటర్, మెడిటేషన్ హాల్, యోగా సెంటర్, మ్యూజికల్ బ్లాక్, హెలిప్యాడ్‌లు, 2 లక్షల మంది సామర్థ్యం ఉన్న ర్యాలీ గ్రౌండ్, కెఫటేరియా, పార్కింగ్ సౌకర్యాలు ఉన్నాయి. ఈ రాష్ట్ర ప్రేరణ స్థల్ దేశ నిర్మాణంలో ప్రతి అడుగు దేశానికి అంకితం చేయాలనే సందేశాన్ని ఇస్తుందని ప్రధానమంత్రి మోదీ పేర్కొన్నారు. ఇది లక్నోను టూరిజం మ్యాప్‌పై మరింత ప్రకాశవంతం చేస్తుంది.



# ఆర్‌ఎస్‌ఎస్ సర్‌కార్యవాహ దత్తాత్రేయ హోసబలేతో ముఖాముఖి వచ్చేవారం...

# ఏమన్నారు?



**పంచపరివర్తన**

"భారత్ ఐక్యత, సాంస్కృతిక పరిరక్షణ అంటే, హిందుత్వం అంటే కేవలం అయోధ్య, ఆర్టికల్ 370 రద్దు ఉద్యమాలు కాదు. యుగధర్మాన్ని నిలుపుకోవడం. దేశ మౌలిక విలువలు రక్షణ కూడా. పంచపరివర్తన ద్వారా భారతీయ సమాజంలో సానుకూల ఫలితాలు సాధించాలని సంఘం ఆశిస్తున్నది. పర్యావరణం, కుటుంబ రక్షణ, పౌర బాధ్యతల గురించి బలమైన చైతన్యం కల్పించడమే పంచపరివర్తన ఉద్దేశం."

**వందేమాతర గేయం**

"కొంతకాలం క్రితం వరకు జనగణమన గీతానికీ, వందేమాతర గీతానికి సమ ప్రాధాన్యం ఉండేది. వలసవాద బుద్ధితో కొందరు ఉదారవాదులు వందేమాతర గీతాన్ని పక్కకు పెట్టారు. పార్లమెంట్‌లో చర్చ ద్వారా ఇటీవల తరాలకు ఆ గేయం, స్వాతంత్ర్యోద్యమంలో నిర్వహించిన పాత్ర తెలుసుకునే అవకాశం వచ్చింది."

**పేరు మాత్రమే కొత్తది**

"జన్‌జీ –పేరు మాత్రమే కొత్తది కాని, అది అనాదిగా సమాజంలో ఉన్నదే. ప్రతి తరానికి తన సమకాలీన సమాజం పట్ల ఆగ్రహం ఉండడం సహజం. కానీ భారత్ పొరుగు దేశాలు ఆ అశాంతికి, అలజడికి సరైన తీరులో సమాధానం ఇవ్వలేకపోయాయి. కారణం అవి అవినీతి కూపాలు కావడం."

**అర్బన్ నక్సలిజం మరింత ప్రమాదం**

"దోపిడీ వ్యవస్థ మీద అందరికీ ఆగ్రహం ఉంటుంది. అలాగే మావోయిస్టులకూ ఉంది. వారు తిరగబడ్డారు. కానీ అందుకు వారు ఎంచుకున్న పంథా సరైనది కాదు. మారుతున్న పరిస్థితులను అర్థం చేసుకోలేకపోయారు. కానీ అడవులలోని నక్సలిజం కంటే, కొండ కోనలలోని నక్సలిజం కన్నా, అర్బన్ నక్సలిజం మరింత ప్రమాదకరం."

**స్వదేశీ అంటే స్వావలంబన**

స్వదేశీ కేవలం ఆర్థిక కోణం నుంచి చూసేది కాదు. సామాజిక జీవనంలోని సంస్కృతి, మాతృభాష, స్వావలంబనలను కూడా సాధించేందుకు ఉపయోగపడుతుంది.

ఇంకా–

**కొన్ని సామాజిక మాధ్యమాల అధిపతులు తమ పిల్లలను వాటికి దూరంగా ఉంచుతున్నారు. కానీ సమాజం మీద ప్రతీది వదిలిపెడుతున్నారు. ఈ ద్వంద్వ వైఖరి ఏమిటి?**

**సంఘ శతాబ్ది ఆశయాలకు ప్రజల స్పందన ఏమిటి?**

*(పూర్తి వివరాలు 12–18 జనవరి 2026 సంక్రాంతి సంచికలో...)*

ఇది **జాగృతి**
తెలుగు వారపత్రికకు ప్రత్యేకం

ప్రతి పౌరుడి హృదయాన్ని సాటి పౌరుల హృదయాలతో తాదాత్మ్యం చెందేటట్టు చేసేదే జాతీయగీతం. అందులో ఉండేవి కొన్ని అక్షరాల కూడికతో వచ్చిన పదబంధాలో, ఆ పదాల అల్లికతో వచ్చిన పంక్తులో అనుకోలేం. అవన్నీ ముక్తకంఠంతో జాతీయ ఆత్మను వినిపిస్తాయి. మట్టి వాసనతో గుబాళిస్తాయి. కేరళలోని అళప్పుజకు చెందిన థెరిసా, ఆగ్నెస్ అనే అక్కాచెల్లెళ్లు సెప్టెంబర్ 21, 2021న ఐక్యరాజ్య సమితి నిర్వహించిన జాతీయగీతాల ఆలాపన కార్యక్రమంలో పాల్గొన్నారు. 'జాతికి వందనం' పేరుతో జరిపిన ఆ కార్యక్రమానికి 193 దేశాల నుంచి గాయనీ గాయకులు ఎంపికయ్యారు. అప్పటికి మెల్‌బోర్న్‌లో ఉంటున్న ఆ ఇద్దరు అమ్మాయిలు మన జాతీయగీతం ఆలపించేందుకు ఎంపికయ్యారు (మాతృభూమి.కామ్.). ఆ సందర్భంగా వారి చెవిన పడిన ఉత్తేజకరమైన మాట గురించి చెప్పారు, తరువాత. అల్జీరియా జాతీయగీతంలో కదిలించే పాదాలు కొన్ని ఉన్నాయి. వాటిని కవి మౌఫ్డి జకారియా వేలు ఖండించి ఆ రక్తంతో రాయవలసి వచ్చిందట. జాతీయగీతాన్ని అంతర్జాతీయ వేదిక మీద వినిపించిన బాలికలు పుట్టిన కేరళలోనే జాతీయగీతంతో ముడిపడి ఉన్న మరొక ఉదంతం జరిగింది.

కేంద్ర ఎన్నికల సంఘంలో నమోదైన మేరకు ఆ పార్టీ పేరు భారత జాతీయ కాంగ్రెస్. డిసెంబర్ 28, 2025న 140వ వ్యవస్థాపక దినోత్సవం జరుపుకుంది. కేరళలోనూ ఘనంగా జరిపారు. ఖద్దరుధారులైన ఆ పార్టీ నాయకులు జనగణమన అధినాయక జయహే అంటూ జాతీయగీతం పాడేశామని అనుకున్నారు. అయితే 'జనగణ మంగళదాయక జయహే' అంటూ పాడి, జాతీయగీతానికి తీరని అపచారం చేశారు. ఒంటి మీదకు కాస్త స్పృహ వచ్చిన తరువాత గాని నేతలు తమ నిర్వాకం గమనించలేకపోయారు. కానీ సామాజిక మాధ్యమాలు సదా చురుకుగానే ఉంటాయి. జాతీయగీతాలాపనలో స్వతంత్రం తెచ్చిన పార్టీ నేతల ప్రతిభను జాతిజనులు చూసి తరించడానికి ఏదీ దాచుకోకుండా వైరల్ చేశాయి. ఇది సాక్షాత్తు ఆ రాష్ట్ర రాజధాని తిరువనంతపురంలో, ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ కార్యాలయంలో జరిగింది. కేంద్ర మాజీమంత్రి ఏకే ఆంటోనీ, వీఎం సుధీరన్, పీసీ విష్ణునాథ్ వంటి ఉద్దండుల

**శాలివాహన 1947 శ్రీ విశ్వావసు పుష్య బహుళ విదియ**


Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి.తుకారాం : సర్క్యులేషన్ మేనేజర్
**040-27561453 / 9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి : అసోసియేట్ ఎడిటర్ -
సబ్ ఎడిటర్ : - **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎడ్ల కృష్ణ


## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

Link / QR Code ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

విడి ప్రతి రూ.20

5 సం॥ల చందా రూ.4000 సంవత్సర చందా రూ.850

**బ్యాంకు ఖాతా వివరాలు**

A/c Name & No. Jagriti Prakashan Trust, 920010061405325, Axis Bank, Kothapet Branch.
IFSC : UTIB0002157, PAN : AAATJ3829L

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

## లోపలి పేజీలలో...





ముఖపత్ర కథనం
**దొంగ ఓట్లు 8 కోట్లు** 6లో

ధారావాహిక నవల
(17) **గణపతిదేవుడు**
– మత్తి భానుమూర్తి 20లో





ప్రత్యేక వ్యాసం
**తమకూ ఓ స్వయంసేవక్ సంఘ్ కావాలన్న ఆకాంక్ష విదేశాల్లో పెరిగింది : మోహన్ భాగవత్** 26లో




# జాగృతి

## సంపాదకీయం

సమక్షంలోనే జాతీయగీతం ఇలా ఖూనీ అయింది. అది తప్పని వాళ్లకి తెలియలేదో, లేదంటే ఆ తప్పుడు పాదమే ఒప్పు అని గట్టిగా నమ్మారో ఏమో, అక్కడ నిలబడిన వారు ఎవరూ మాట్లాడలేదు. అది తప్పని చెప్పడమూ కాంగ్రెస్ తరహా క్రమశిక్షణకు వ్యతిరేకమని భావించారేమో కూడా. నిజానికి 2025 కాంగ్రెస్‌కు బాగా గుర్తుండి పోవాలి మరి! సరిగ్గా సంవత్సరం ఆరంభంలో ఒక సందర్భంలో కేరళ కాంగ్రెస్ నేతలంతా ఇలాగే జాతీయగీతాన్ని ఖూనీ చేసిన సంఘటన జరిగింది. మళ్లీ సంవత్సరాంతంలో అదే జరిగింది.

జాతీయగీతాన్ని కూడా మరచిపోయిన కాంగ్రెస్‌కు వ్యవస్థాపక దినోత్సవం

# జాతీయగీతం-140 ఏళ్ల కాంగ్రెస్

జరుపుకునే నైతిక హక్కు ఉందా? అది వారి విజ్ఞతకే వదిలేయాల్సిన ప్రశ్న. నిజానికి కాంగ్రెస్ వ్యవస్థాపక దినోత్సవం పేరుతో సమీక్షించుకోవలసినదే విరివిగా కనిపిస్తుంది. గర్వించదగినదాని కంటే, నాలుక్కరుచుకోవసినవీ, లెంపలు వేసుకోవలసిన పనులే ఎక్కువ ఉంటాయి. ఆ పార్టీ హయాంలో ఆవిష్కరించుకున్న రాజ్యాంగంలోని చాలా అంశాలు నాయకులకు గుర్తు లేనేలేవు. ఇవాళ ఆ పార్టీని ఉద్ధరిస్తున్న కుటుంబం సహా, చాలా మంది నేతలకు సొంత పార్టీ చరిత్ర గుర్తు లేదు. కానీ బీజేపీకి, ఆర్ఎస్ఎస్‌కు స్వాతంత్ర్యోద్యమంతో సంబంధమే లేదంటూ మడతపేచీకి దిగడం రివాజుగా మారింది. డిసెంబర్ 28,1885న భారత జాతీయ కాంగ్రెస్ అలెన్ ఆక్టేవియన్ హ్యూమ్ ప్రారంభించాడు. అతడు ఐర్లెండ్‌కు చెందినవాడు. అదేమిటో, సంపూర్ణ జాతీయవాదులు ఎవరూ అందులో ఇమడలేకపోయారు. అదే ఆ జాతీయత ప్రత్యేకత.

బాలగంగాధర తిలక్‌నూ, లాలా లాజ్‌పతిరాయ్‌నూ, పురుషోత్తమదాస్ టండన్‌నూ, అస్సాం నేత బార్దొలొయ్‌నూ, టంగుటూరినీ, కడు పేదరికంతో కన్నుమూసిన మువ్వన్నెల జెండా సృష్టికర్త పింగళి వెంకయ్యనీ ఏనాడో మరచిపోయింది సంస్థ. నేతాజీ బోస్ వంటి వారిని తప్పక స్మరిస్తున్నది. బ్రిటిష్ జాతి విభజన కుట్ర నుంచి ఈ దేశాన్ని ఐక్యంగా నిలబెట్టడంలో అహరహం శ్రమించిన సర్దార్ పటేల్‌నూ విస్మరించింది. ఇక భగత్‌సింగ్, ఆజాద్, అల్లూరి, బీర్సాముండా వంటి వారు కాంగ్రెస్‌కు అసలే గుర్తుకు రాని జాబితాలోని వారే.

గత చరిత్రనే కాదు, సమీప గతాన్ని కూడా సౌకర్యంగా మరచిపోయే విశేషమైన విద్యను కూడా కాంగ్రెస్ శ్రద్ధతో అభ్యసించింది. కాలం గడుస్తున్న కొద్దీ అందులో చాలా మెలకువలు కూడా ఆకళింపు చేసుకుంటున్నది. ఇందుకు చాలా ఉదాహరణలు ఉన్నాయి. ప్రధాని మోదీ ఏలుబడి అత్యవసర పరిస్థితి కాలాన్ని గుర్తుకు తెస్తున్నదని దబాయిస్తూ, తమ పార్టీ హయాంలోనే, ఇందిరా గాంధీ స్వతంత్ర భారతంలో తొలిసారి అత్యవసర పరిస్థితిని విధించిన సంగతిని విస్మరిస్తున్నది. రాజ్యాంగంలోని 370 అధికరణం గురించి ఆ పార్టీ విస్మృతి చరిత్రాత్మకమైనదంటే నమ్మాలి. దీనిని ఏనాటికైనా తొలగించాలని, కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని ఇవ్వడం సమాఖ్య స్ఫూర్తికి భంగమని సాక్షాత్తు రాజ్యాంగకర్తలు పేర్కొన్న సంగతినే కాంగ్రెస్ మరచిపోయింది. అందుకే బీజేపీ ప్రభుత్వం రద్దు చేసిన ఆ అధికరణను మళ్లీ ఆవాహన చేస్తామని చెబుతోంది. కాంగ్రెస్ మరపు జాడ్యానికి రుజువుగా తాజాగా మన కళ్ల ముందు కనిపిస్తున్నది ఓటర్ల జాబితాల సవరణపై రగడ. 2002లో కూడా జరిగిన ఓటర్ల జాబితా సవరణ రాజ్యాంగ విరుద్ధమంటూ 140 ఏళ్ల పార్టీ సుప్రీంకోర్టుకు వెళ్లిందంటే దాని మతిమరుపు ఏ స్థాయిలో ఉన్నదో తెలియడం లేదా? జరిగిన ఘోర తప్పిదానికి ఏ లోకాన ఉన్నా గాని విశ్వకవి రవీంద్రుడు క్షమిస్తారని ఆశిద్దాం.

05 జనవరి 2026, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




కథ

**శ్వేతపత్రం**

– పి. చంద్రశేఖర అజాద్





| | | |
|---|---|---|
| 'ఇండి' కూటమిలో ఏకాకి కాంగ్రెస్..! (జాతీయం) | - | 12 |
| బోగస్ పొరుగుసేవలు...ఖజానాకు రూ.కోట్లు గండి (తెలంగాణ) | - | 14 |
| రాజకీయ వైరి...వ్యక్తిగతంగా ఆరాధ్యుడు (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| మూడు దేశాలతో వ్యూహాత్మక దౌత్యం! (అంతర్జాతీయం) | - | 24 |
| తంజావూరు సరస్వతీ మహల్ రహస్యం (గళమెత్తిన గతం) | - | 30 |
| బీఎంఎస్ భవనంతో పాటు కార్యాచరణా... (ప్రారంభోత్సవం) | - | 32 |
| ఉపాధి పథకానికి కొత్త దశ, దిశ! (మార్పు) | - | 34 |
| అమెరికాలో ఉద్యోగాలు క్రైస్తవులకేనా? (వివాదం) | - | 37 |
| తెలుగు తేజానికి ఎండమావిలా ఖేల్‌రత్న! (క్రీడ) | - | 43 |
| కొత్త ఆశలతో నూతన ఏడాదిలోకి... (సినిమా) | - | 50 |

భారత ఎన్నికల ప్రక్రియకు పట్టిన అక్రమ ఓట్ల చీడ పరాకాష్టకు చేరింది. ఆ చీడను నిర్మొహమాటంగా ఏరివేయక తప్పదు. అప్పుడే ప్రజాస్వామ్యం నుంచి ఆరోగ్యవంతమైన ఫలితాలు దక్కించుకోగలం. నేటి ఓటర్ల జాబితాల సవరణ ఆశయం ఇదే. బిహార్, మరొక 12 రాష్ట్ర, కేంద్ర పాలిత ప్రాంతాలలో ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమం చేపడితే ఇంతవరకు బయటపడిన చీడ ఓట్లు దాదాపు 8 కోట్లు. మరణించిన ఓటర్ల పేర్లు జాబితాలలోనే సుస్థిరంగా ఉన్నాయి. వలసపోయిన వారి ఓట్లు ఎవరికో ఉపయోగ పడుతున్నాయి. ఒకే ఓటరు ఒకటి కంటే ఎక్కువ పర్యాయాలు నమోదు చేయించుకున్న ఓట్లు కూడా భద్రంగా కొనసాగుతున్నాయి. నకిలీ ఓట్లు లక్షల సంఖ్యలో పెరిగిపోతున్నాయి. ఇంకా చిత్రం-చొరబాటుదారుల ఓట్లు మొత్తం ఎన్నికల ప్రక్రియకే సవాళ్లు విసురుతున్నాయి. ప్రజాప్రాతినిధ్య చట్టం నిబంధనలన్నీ కకావికలయినాయి.

# దొంగ ఓట




రాజ్యాంగంలోని 324 అధికరణం, ప్రజా ప్రాతినిధ్య చట్టం 21(3) నిబంధన ప్రకారం కేంద్ర ఎన్నికల సంఘం ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా దేశంలో ఏ మూల అయినా ఓటర్ల జాబితాలను సవరించవచ్చు. 1952లో దేశంలో తొలి ఎన్నికలు జరిగిన నాటి నుంచి 13 పర్యాయాలు ఈ ప్రక్రియ నిర్వహించారు. 1952- 1956, 1957, 1961, 1965, 1966, 1983-84, 1987-89, 1992, 1993, 1995, 2002, 2003, 2004లలో ఆ ప్రక్రియను అమలు చేశారు. 2026లో పశ్చిమ బెంగాల్, అస్సాం, తమిళనాడు, కేరళ, పుదుచ్చేరి అసెంబ్లీలకు ఎన్నికలు నిర్వహించ వలసి ఉన్నది కాబట్టి భారత ఎన్నికల సంఘం ఓటర్ల జాబితా సవరణకు 2025లో ఉపక్రమించింది. అంటే రెండు దశాబ్దాల తరువాత మళ్లీ ఇప్పుడు జాబితాల సవరణ మొదలుపెట్టారు. మొదటి దశ బిహార్‌లో విజయవంతంగా నిర్వహించారు. తరువాత రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మొత్తం 12 చోట్ల ప్రక్రియ చేపట్టారు. కానీ కాంగ్రెస్, టీఎంసీ, సీపీఐ (ఎం), సమాజ్‌వాదీ పార్టీ, డీఎంకే, ఆర్‌జేడీ ఈ ప్రక్రియను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాయి. రాహుల్ ఈ ప్రక్రియకు ఓట్‌చోరీ అని పేరు పెట్టి బిహార్‌లో యాత్ర నిర్వహించారు. కాంగ్రెస్ నాయకుడే అయినా శశిథరూర్ ఓటర్ల జాబితా సవరణను స్వాగతించారు.

**విపక్షాల మంకుపట్టు**

అత్యంత సహజంగా, నిబంధనల మేరకు జరగవలసిన ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమం భారత్‌లో మాటల యుద్ధాల నడుమ, న్యాయపోరాటాల మధ్య, అధికార పార్టీలే రోడ్డెక్కే విచిత్ర వాతావరణంలో సాగుతున్నది. ఇదే భారతదేశ విపక్షాల ప్రత్యేకత.

దొంగ ఓటర్లనే కాదు, పాకిస్తాన్, బాంగ్లాదేశ్‌ల నుంచి వచ్చి తిష్టవేసిన వారి పేర్లు ఓటర్ల జాబితాల నిండుగా లక్షల సంఖ్యలో ఉన్నాయి. విపక్షాలు చేస్తున్న ఇప్పటి మాటల యుద్ధం, న్యాయపోరాటాలు చొరబాటుదారుల పేర్లను జాబితాలలో కొనసాగించాలనే. బిహార్‌లో ఎస్ఐఆర్ విజయవంతంగా ముగిసింది. అయినా ఎన్‌డీఏ అధికారంలోకి వచ్చింది. విపక్షాల నినాదాన్ని ప్రజలు తుంగలో తొక్కారు. ఏమైనా ఆరుమాసాలుగా ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ అదే- ఎస్ఐఆర్ పేరును అడ్డం పెట్టుకుని ప్రతిపక్షాలు భారత రాజకీయాలను గందరగోళపరిచే ప్రయత్నం చేస్తున్నాయి. విమర్శల నడుమ కేంద్ర ఎన్నికల సంఘం తన కార్యక్రమాన్ని సాగిస్తున్నది. ఇందుకు సుప్రీంకోర్టు ఆదేశాలు కూడా దోహదపడినాయి. ఎస్ఐఆర్ వ్యతిరేక రగడతో అంతిమంగా తేలేదీ, రేపటి చరిత్ర ధ్రువపరిచేదీ ఒకటే- ఈ పార్టీలు కోరుతున్నది చొరబాటుదారులు ఓటర్లుగా కొనసాగడం. భారత్‌ను ధర్మశాలగానే మిగల్చడం.

ఈ నేపథ్యంలో ఆరంభమైంది, ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమం (ఎస్ఐఆర్). ఆ ప్రక్రియ బయటపెట్టిన విస్తుపోయే వాస్తవమే– అర్హత లేని 8 కోట్ల ఓట్లు జాబితాలలో వర్ధిల్లుతున్నాయి. వాటిని అలాగే కొనసాగించాలనీ, తొలగించడం అంటే బీజేపీకి లబ్ధి చేకూర్చడమేననీ అర్థం లేని విమర్శలకు పాల్పడుతున్నాయి విపక్షాలు. ఏడు దశాబ్దాలుగా సాగుతున్న ఓటర్ల జాబితాల ప్రక్షాళనను ఇప్పుడు బీజేపీ, భారత ఎన్నికల సంఘం మధ్య లాలూచీగా విపక్షాలు నిస్సిగ్గుగా, విజ్ఞత లేకుండా ఆరోపిస్తున్నాయి. నిన్న బిహార్, తాజాగా 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలోనే ఇంత చీడ బయటపడితే, ఇక తరువాతి దశలో మిగిలిన భారతావనిలో జరిగే సవరణలో ఇంకెన్ని కోట్ల అవాంఛనీయ ఓట్లు బయటపడతాయో ఊహించడం కష్టం కాదు. ఈ చీడను మరింత విస్తరించే అవకాశం ఇవ్వాలని విపక్షాలు ఉద్యమిస్తున్నాయి.




## ఇది 97 కోట్ల ఓట్లు ఉన్న జాబితాల ప్రక్షాళన

బిహార్ తరువాత 12 చోట్ల నవంబర్ 4న ఎస్ఐఆర్ పని మొదలయింది. తొలిగా చేపట్టిన బిహార్ ఎస్ఐఆర్‌ని కలుపుకుంటే ఇది భారత్‌లోని 97 కోట్ల మంది ఓటర్లకు సంబంధించిన ప్రక్షాళన ప్రక్రియ. బిహార్‌లో 65 లక్షల ఓట్లు తొలగించవలసి వచ్చింది. తరువాత అండమాన్ నికోబార్ దీవులు, ఛత్తీస్‌గఢ్, గోవా, గుజరాత్, కేరళ, లక్షద్వీప్, మధ్య ప్రదేశ్, పుదుచ్చేరి, రాజస్థాన్, తమిళనాడు, ఉత్తర ప్రదేశ్, పశ్చిమ బెంగాల్‌లలో మొదలు పెట్టారు. ఎస్ఐఆర్ పట్ల పశ్చిమ బెంగాల్, అక్కడి అధికార పక్షం టీఎంసీ చేస్తున్న అల్లరి, దుష్ప్రచారం దేశంలో మరెక్కడా లేదు. ఎందుకంటే టీఎంసీకి బాంగ్లా నుంచి వచ్చి దశాబ్దాలుగా తిష్ట వేసిన రొహింగ్యాలు, ముస్లింలు తదితర సంఘ వ్యతిరేక శక్తులే అసలైన బలం. తమిళనాడులో స్టాలిన్ కూడా మొదట కాస్త గొడవ చేసినా, చివరికి తలొంచారు. కేరళలో సీపీఎం ముఖ్యమంత్రి పినరయి విజయన్ సవాళ్లు విసరాలని చూసి భంగపడ్డారు.

## రెండు దశాబ్దాల తరువాత..

రెండు దశాబ్దాల తరువాత ఇప్పుడు చేపట్టిన ఎస్ఐఆర్ అసలు ఉద్దేశం ఏమిటి? ఎన్నికల ప్రక్రియలో ఉండాల్సిన పారదర్శకతకు అది ఎలా కీలకం కాగలదు? దీని మీద ప్రజాస్వామ్య మూలాలను హరించే విధంగా ఉన్న విపక్షం వాదనలు ఏమిటి? ఒకసారి చూడాలి.

18 సంవత్సరాలు నిండిన ప్రతివారిని కొత్తగా ఓటర్ల జాబితాలో చేర్చడం.

ప్రస్తుత జాబితాలో పేర్లు కొనసాగడానికి అర్హత ఉందా లేదా పరిశీలించడం.

నిజానికి ఈ రెండే కీలకం. వేగంగా పెరుగుతున్న పట్టణీకరణ, తరచు జరిగే వలసలు, ఓటు హక్కుకు అర్హమైన యువతకు అవకాశం ఇవ్వడం దీని ఉద్దేశమని కేంద్రం చెప్పింది. అంతేకాదు, మరణించిన వారి పేర్లు జాబితా నుంచి తొలగించక పోవడం, కొందరు విదేశాల నుంచి వచ్చిన చొర బాటుదారుల పేర్లు చేరడం గురించి సమీక్షించడం కూడా ఇందులో ఉంది. ఈ ప్రక్రియను కేంద్ర ఎన్నికల సంఘం తిరుగులేని తీరులో అమలు చేయడానికి పూనుకున్నది. అందుకు మొదటి అడుగుగా లక్షల సంఖ్యలో బూత్ లెవెల్ ఆఫీసర్లను (బీఎల్ఓలు)నియోగించింది. ఓటరుగా నమోదు చేయించుకోవడానికి వీలు కల్పించే పత్రాలను వీరే ఇంటింటికీ తిరిగి అందచేశారు. తరువాత వీటిని డిజిటైజ్ చేస్తారు. ఇదంతా రెండు మాసాల ప్రక్రియ.

## ఎస్ఐఆర్ ఈసీ బాధ్యత

ఎస్ఐఆర్ అక్రమం అంటూ సుప్రీంకోర్టులో పిటిషన్ వేసినవారు–ఆర్ఎస్ భారతి (డీఎంకే), పి.షణ్ముగం (సీపీఎం), సెల్వపెరుతగయ్ (కాంగ్రెస్, తమిళనాడు), డోలా సేన్ (టీఎంసీ), శుభంకర్

సర్కార్ (కాంగ్రెస్, పశ్చిమ బెంగాల్). కపిల్ సిబల్ వీరి తరఫున వాదించారు. తమిళనాడులో ఎస్ఐఆర్ ఇప్పుడు చేపట్టడం సరికాదని సిబల్ వాదన. ఎందుకు? అక్కడ వర్షాలు పడి, ఎక్కువ మంది వ్యవసాయ పనుల్లో తలమునకలై ఉన్నారట. పైగా నాలుగు రోజులు ఆగితే క్రిస్మస్, సంక్రాంతి కూడా వస్తాయి. కాబట్టి ఎక్కువ మంది అందుబాటులో ఉండరు. అలాగే పశ్చిమ బెంగాల్‌లో ఆ ప్రక్రియను ఎందుకు ఆపాలో కూడా సిబల్ సుప్రీంకోర్టుకు నివేదించారు. అక్కడ చాలా ప్రాంతాలకు రవాణా సదుపాయం లేదు. అంతిమంగా, ఈ సమస్యల గురించి ఎన్నికల కమిషన్ (ఈసీ)ఆలోచిస్తుంది. అందుకు తగ్గట్టే ఏర్పాట్లు చేస్తుంది. ఎస్ఐఆర్ నిర్వహించడానికి కమిషన్‌కు ఉన్న హక్కును తిరస్కరించలేం అని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది. ఈ అంశంలో సిబల్‌తో పాటు ప్రశాంతభూషణ్ ఆధార్ కార్డులు ఇచ్చి రక్షిస్తున్నది. పశ్చిమ బెంగాల్‌లో ఇంతవరకు 58 లక్షల వరకు ఓట్లు తొలగించారు. ఇక్కడి పరిస్థితు లను బట్టి ఆ సంఖ్య పెరుగుతుందనే అనుకుంటు న్నారు.

**ఉత్తరప్రదేశ్**

దేశంలోనే అతి పెద్ద రాష్ట్రం ఉత్తరప్రదేశ్ నుంచి అందుతున్న సమాచారం ప్రకారం 2.89 కోట్ల ఓట్లు తొలగించారు. ఇందులో వలసపోయిన ఓటర్లు 1.26 కోట్లు. 46 లక్షల మంది మరణించారు. వీరి ఓట్లు ఎలాగూ తొలిగిస్తారు. 23.70 లక్షలు నకిలీ ఓట్లు. 83.73 ఆబ్సెంట్ (ఓటు హక్కును మెయిల్ ద్వారా ఉపయోగించుకునే వారు) ఓటర్లు. మరొక 9.57 లక్షలు ఇతరత్రా కారణాలతో తొలగించిన ఓట్లు ఉన్నాయి. ఇదంతా డిసెంబర్ 26 నాటికి అందిన సమాచారం. ఉత్తరప్రదేశ్‌లో మొత్తం ఓటర్ల సంఖ్య 15.44 కోట్లు. ఇందులో ఇప్పటి వరకు 2.89 ఎన్నికల సంఘం తావీయడం లేదు.

**కేరళ**

కేరళలో తొలగించిన పేర్లతో తాత్కాలిక జాబితాను డిసెంబర్ 24న విడుదల చేశారు. ఎస్ఐఆర్ పట్ల వ్యతిరేకతను వ్యక్తం చేస్తున్న రాష్ట్రాలలో కేరళ ఉంది. ఇక్కడ 24.08 లక్షల పేర్లు తొలగించారు. మొత్తం 2,78,50,855 ఓటర్లు ఉండగా, వారిలో 2,54,42,352 మంది తమ ఎన్యూమరేషన్ ఫారాలు అప్పగించారు. 6.5 లక్షల మృతుల ఓట్లు ఉన్నాయి. వలస పోవడం, మెయిల్ ద్వారా ఓటు హక్కు వినియోగించుకుంటున్న వారి ఓట్లు 14,61,769. ఒకటి కంటే ఎక్కువ చోట్ల కనిపించిన పేర్లు 1,36,029.

**తమిళనాడు**

ఎస్ఐఆర్ తరువాత తమిళనాడులో కేవలం చెన్నై, తిరుప్పూర్ క్లస్టర్లలోనే 50 లక్షల ఓట్లు




వంటి వారు ఎంత జుగుప్సాకరమైన వాదనలు దేశం మీద వదిలారు. అక్రమ చొరబాటుదారులకు భారత్‌లో ఉండే హక్కు ఉందన్నారు. ఆ హక్కును లాక్కోరాదట.

**సరిహద్దు రాష్ట్రాలలో పెనుసవాళ్లు**

జాబితాల సవరణకు సర్వత్రా ఒకే వాతావరణం లేదు. బాంగ్లాదేశ్ వంటి పొరుగు దేశంతో సరి హద్దును పంచుకుంటున్న పశ్చిమ బెంగాల్, అస్సాం, త్రిపుర రాష్ట్రాలలో జాబితాల సవరణ ఒక సవాలని ఎన్నికల సంఘానికి తెలుసు. పశ్చిమ బెంగాల్ మరీ సమస్యాత్మకం. అక్కడ పొరుగు దేశం నుంచి జరిగే అక్రమ ప్రవేశాలకు సాక్షాత్తు టీఎంసీయే అనుమతి స్తున్నది. ఓటరు కార్డులు, కోట్ల ఓట్లు (19 శాతం) తొలగించారు. అయినా ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ ఒక్కమాట కూడా అనలేదు. ఎన్నికల సంఘానికి అడ్డంకులు కల్పించే పని అసలే చేయలేదు. తాత్కాలిక జాబితా డిసెంబర్ 31న విడుదల అయిందని తరువాత దాని మీద అభ్యంతరాలు తెలియచేయవచ్చునని ఆ రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారి నవదీప్ రిన్వా వెల్లడిం చారు. ఆ అభ్యంతరాలను ఫిబ్రవరి 21, 2026 వరకు స్వీకరిస్తారు. తుది జాబితా ఫిబ్రవరి 28న ప్రకటిస్తారు. ఇక్కడ 2003 నాటి ఓటర్ల జాబితా ఆధారంగా సవరణ చేస్తున్నారు. అయితే 91 శాతం ఓటర్లు తిరిగి నమోదయ్యారు. ఇదే నియమం అన్ని రాష్ట్రాలకు వర్తింప చేస్తున్నారు. వివక్ష ఆరోపణలకు తొలగించారు. ప్రకటించిన తాత్కాలిక జాబితా ప్రకారం మొత్తం 97.37 లక్షల ఓట్లు రాష్ట్రవ్యాప్తంగా తొలగించారు. అందులో ఆ రెండు క్లస్టర్లలో తొలగించినవే 50.17 శాతం. ఒక్క చెన్నై నగరం లోనే 14.25 లక్షల ఓట్లు తొలగించారు. తొలగిన ఓట్లు ఎక్కువగా అధికార డీఎంకే కంచుకోటలలోనివే. ముఖ్యమంత్రి స్టాలిన్ నియోజకవర్గంలో 1.03 లక్షల ఓట్లు తొలగించారు. ఉప ముఖ్యమంత్రి ఉదయనిధి పోటీ చేసిన చెపాక్-తిరువల్లికేని నియోజక వర్గంలో 89,000 మంది ఓటర్ల పేర్లు తీసేశారు. ముసాయిదా జాబితాల తయారీలో లోటుపాట్లు ఉన్నాయని ముఖ్యమంత్రి స్టాలిన్ ఆరోపించారు. అర్హులైన వారి పేర్లను బీజేపీ ప్రభుత్వం తొలగించడానికి కుట్ర

పన్నిందని అన్నారు. అలాంటివే ఉంటే సరిచేయించుకోవడానికి ఫిబ్రవరి వరకు సమయం ఇచ్చారు. అది స్టాలిన్‌కు తెలియదా? మరి ఎందుకీ రగడ? బిహార్‌లో ఎస్ఐఆర్ ప్రక్రియకు ఇదే అల్లరి జరిగింది. కానీ రాహుల్ సహా ఎవరూ కోర్టులో సవాలు చేయలేదు. ఎన్నికల సంఘానికి సవరణలు అక్రమమంటూ వినతి పత్రాలు సమర్పించలేదు.

రాజస్థాన్ (41.85 లక్షలు), మధ్యప్రదేశ్ (42.75 లక్షలు), పుదుచ్చేరి (లక్ష), ఛత్తీస్‌గఢ్ (27.34 లక్షలు), అండమాన్ నికోబార్ (64,000), గుజరాత్ (73.7 లక్షలు), గోవా (లక్ష), లక్షద్వీప్ (1,429) ఓట్లు తొలగించారు.

**అస్సాం**

అస్సాంలోను ఓటర్ల జాబితాల సవరణ చేపట్టినప్పటికీ, దేశంలో నిర్వహించిన ఎస్ఐఆర్‌కు, ఈ సవరణకు కొంచెం తేడా ఉంది. ఇక్కడ పౌరసత్వ నిబంధనలను బట్టి సుప్రీంకోర్టు ఆదేశం, పర్యవేక్షణలతో సవరణలు చేశారు. తాత్కాలిక జాబితా నుంచి 10.56 లక్షల ఓట్లు తొలగించారు. ఇక్కడ 2026లో అసెంబ్లీ ఎన్నికలు జరుగుతాయి. 93,021 మంది పౌరసత్వం అనుమానాస్పదం కాబట్టి వారిని జాబితా నుంచి తొలగించారు. వీరిని డి–ఓటర్స్ అంటున్నారు. రాష్ట్రంలోని 61 లక్షల ఇళ్లకు వెళ్లి సేకరించిన సమాచారం మేరకు తాత్కాలిక ఓటర్ల జాబితా సిద్ధమయింది. 4.78 లక్షల మంది చనిపోయిన వారి ఓట్లు ఉన్నాయి. ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన వారి ఓట్ల సంఖ్య 5.23 లక్షలు. నకిలీ ఓట్లు 53,619. ఇవన్నీ తొలగించారు.

**పశ్చిమ బెంగాల్**

దేశంలో జరిగిన ఎస్ఐఆర్ తీరుతెన్నులకూ, పశ్చిమ బెంగాల్‌లో జరిగిన తీరుకు చాలా తేడా ఉంది. ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఎస్ఐఆర్ కుదరదంటూ రోడ్డెక్కారు. బూత్ లెవెల్ ఆఫీసర్లు ఏ కారణంగా మరణించినా, అది ఎస్ఐఆర్ ఒత్తిడి వల్లనేనని దబాయించారు. అయినా ప్రక్రియ ఆగలేదు. నిజానికి అక్కడ చొరబాటుదారులు ఎవరో నిజమైన ఓటర్లు ఎవరో తెలుసుకోవడం కష్టమే నన్నంతగా పరిస్థితి తయారు చేశారు. ఇంతకాలంగా అక్కడి ప్రభుత్వాలు అర్హత కలిగిన ఓటర్ల వల్ల ఏర్పడినాయా? చొరబాటుదారులు నెగ్గించినవా అంటే చెప్పడం కష్టమే. అక్కడ చొరబాటుదారుల సమస్య ఐదు దశాబ్దాలుగా నానుతున్నది. మొదట కాంగ్రెస్, తరువాత సీపీఎం, ఇప్పుడు టీఎంసీ బాంగ్లా చొరబాటుదారులకు ఓటు బ్యాంక్ రాజకీయాలతో ఎర్ర తివాచీ పరిచాయి. 1971 బాంగ్లా విమోచన యుద్ధం సమయంలోనే పది లక్షల మంది భారత్‌కు చేరుకున్నారు. 1980 నాటికి అస్సాం చొరబాటుదారుల సమస్యతో అతలాకుతలం కావడం మొదలయింది. చొరబాటుదారులు కేవలం ఆశ్రయం



కోసం ఇక్కడ ఉండడం లేదు. ప్రత్యేక దేశం కోరే ధోరణిలో ఉన్నారు. అంతర్జాతీయంగా ఇస్లామిక్ ఉగ్రవాదం పెరిగిన తరువాత చొరబాటుదారుల సమస్యకు కొన్ని కొత్తకోణాలు వచ్చాయి. అందులో మొదటిది స్థానికులను అక్కడ నుంచి తరిమివేయడం. ఇన్ని వాస్తవాలు ఉన్నప్పటికీ దొడ్డితోవన తమ రాష్ట్రంలో ఎస్ఐఆర్‌ను అమలు చేస్తున్నారని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ ఆరోపించారు. నిజానికి ఇది కోర్టుల మీద విమర్శ. కోర్టులు మెడలు విరిచిన తరువాతే ఆమె ఎస్ఐఆర్ నిర్వహణకు అడ్డు తొలిగారు. మొదట రాష్ట్రంలో ఎస్ఐఆర్‌ను అనుమతించేది లేదని దంబాలు పలికినా కోర్టులు మొట్టికాయలు వేయడంతోనే ఆమె తలొంచక తప్పలేదు. కానీ ఇలాంటి ఆరోపణలు ఎస్ఐఆర్‌లో పనిచేస్తున్న వారి ఆత్మస్థయిర్యాన్ని పోగొడతాయని, చొరబాటుదారులుగా వచ్చి ఓటర్లుగా నమోదైన వారు బోర విరుచుకుని నడిచే అవకాశం ఇస్తాయని గ్రహించాలి. కానీ కేంద్రం, సుప్రీంకోర్టు మమతా బెనర్జీ వంటి శక్తులను దారికి తెచ్చాయి. మమత, స్టాలిన్, అఖిలేశ్, తేజస్వీయాదవ్ వంటివారితో సహా బీబీసీ కూడా ఎస్ఐఆర్‌తో చొరబాటుదారులు ఎంతో అసౌకర్యానికి గురి అవుతున్నారని వాపోయింది.

ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ పశ్చిమ బెంగాల్‌లో ప్రకంపనలు సృష్టిస్తున్నది. ఇది అనూహ్యం కాదు. వచ్చే అసెంబ్లీ ఎన్నికలలో సవరణల ప్రభావం గణనీయంగానే ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఎందుకంటే ఇప్పటివరకు 58 లక్షల మంది పేర్లను జాబితాల నుంచి తొలగించారు. ఎన్ని అడ్డంకులు సృష్టించాలని చూసినా పశ్చిమ బెంగాల్‌లో మొదటి విడత ఎస్ఐఆర్ పని పూర్తయింది. డిసెంబర్ 27న బెంగాల్ ఓటర్ల జాబితాల ప్రత్యేక సవరణ కార్యక్రమంలో కీలక దశ మొదలయింది. అదే, అధికారులు 'అన్‌మ్యాప్డ్ ఓటర్స్' వివరణలు వినడం. ఇంతకీ అన్‌మ్యాప్డ్ ఓటర్స్ అంటే ఎవరు? ఓటర్ల జాబితాల సవరణ 2002లో జరిగిన సంగతి తెలుసు కదా! ఆనాటి ఓటర్ల జాబితాలో ఉన్న వివరాలకూ, తాజాగా అందుతున్న వివరాలకూ పొంతన లేని ఓటర్లు. వీరి సంఖ్య తక్కువేమీ కాదు, 32 లక్షలు. ఈ దశలో పౌరుల పత్రాలను కఠినంగా పరీక్షిస్తారు. ఇందు కోసం 4,500 మందిని నియమించారు. 3,234 కేంద్రాలు ఏర్పాటు చేశారు. మీకు సంబంధించిన వివరాలు రెండు దశాబ్దాల క్రితం ఇచ్చిన ఓటర్ల జాబితాలో నమోదు చేసిన వివరాలతో సరిపోలడం లేదు, కాబట్టి వివరణ ఇవ్వవలసిందంటూ మొదట ఆ 32 లక్షల మందికి, ఇంటింటికి నోటీసులు పంపించారు. ఈ దశ ఉద్దేశం ఒకటి అంతకంటే ఎక్కువ చోట్ల ఓటరుగా ఎవరైనా నమోదై ఉంటే అలాంటి పేర్లు కనుగొనడం. అనర్హుల పేర్లు తొలగించడం. తండ్రి, భర్త వంటి వారి పేర్లు సరిగా లేకున్నా జాబితా నుంచి తప్పించడం. మొత్తంగా ఓటర్ల జాబితాలో పారదర్శకతను తీసుకురావడమే. ఓటర్‌గా నమోదు కావడానికి ఆధారాలుగా చూపడానికి అనుమతించిన 12 పత్రాలలో ఒకటి తప్పనిసరిగా చూపించాలి. అయితే ఆధార్ ఒక్కటే ఓటర్‌గా నమోదు కావడానికి పూర్తి ఆధారం కాలేదు.

2002లో చివరిగా ఓటర్ల జాబితాలను సవరించారు. వాటిలో ఇచ్చిన వివరాలు, తాజాగా డిజిటైజ్ అయిన, ఓటర్లే ఇచ్చిన సమాచారం మేరకు కూడా సరిపోలడం లేదు. ఇపిఐసి నంబర్ (ఎలక్టర్స్ ఫోటో ఐడెంటిటీ కార్డ్ నంబర్), భర్త పేరును తండ్రిగా నమోదు చేయడం వంటి వాటితో పాటు, ఆనాడు ఉన్న ఓట్లు, గుట్టలు గుట్టలుగా తాజా ప్రక్రియలో కనిపించకుండా పోయాయి. వీటి మీద ఫిర్యాదు

### ఒకటి రెండు దశలలో జాబితాలు సవరించిన బిహార్, 12 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలలో తొలగించిన ఓట్ల వివరాలు

| రాష్ట్రం | మొత్తం ఓట్లు | తొలగించినవి |
|---|---|---|
| బిహార్ | 7,89,69,844 | 65 లక్షలు |
| ఉత్తర ప్రదేశ్ | 15,44,30,092 | 2.89 కోట్లు |
| రాజస్థాన్ | 5,48,84,479 | 41.85 లక్షలు |
| మధ్యప్రదేశ్ | 5,74,06,143 | 42.7 లక్షలు |
| తమిళనాడు | 6,41,14,587 | 97 లక్షలు |
| పశ్చిమ బెంగాల్ | 7,66,37,529 | 58 లక్షలు |
| పుదుచ్చేరి | 10,21,578 | 1 లక్ష |
| చత్తీస్‌గఢ్ | 2,12,30,737 | 27.34 లక్షలు |
| అండమాన్-నికోబార్ | 3, 10, 404 | 64,000 లక్షలు |
| కేరళ | 2,78,50,855 | 24.08 లక్షలు |
| గుజరాత్ | 5,08,43,436 | 73.7 లక్షలు |
| గోవా | 11,85,034 | 1,00,042 |
| లక్షద్వీప్ | 57,813 | 1,429 |
| మొత్తం (డిసెంబర్ 26, 2025 నాటికి) | | 7,78,42,471 కోట్లు |

చేసే అవకాశం కూడా రెండో దశలో ప్రధాన అంశం. ఫిర్యాదులను పరిశీలించి, లోటుపాట్లు జరిగి ఉంటే సవరిస్తారు. అర్హులకు యథాప్రకారం ఓటు హక్కు తిరిగి ఇస్తారు. పశ్చిమ బెంగాల్‌లో తాజా సవరణ ప్రక్రియ ప్రకారం 7.64 కోట్ల మంది ఎన్యూమరేషన్ ఫారాలు అందుకున్నారు. అందులో 41 శాతం, అంటే 3.15 కోట్ల మంది నుంచి వచ్చిన ఫారాలను డిజిటైజ్ చేశారు. మిగతా వాటి విషయంలోనే సమస్యలన్నీ వస్తున్నాయి. ఇందుకు ప్రధాన కారణం 2002 నాటి జాబితాలోని తీవ్ర తప్పిదాలు. అయినా వారిని ఇంతకాలం పోలింగ్‌స్టేషన్‌లలోకి ఎలా అనుమతించారు?

ఇది తప్పక వేసుకోవలసిన ప్రశ్న. ఇదంతా నాటి సీపీఎం ప్రభుత్వం కావాలని చేయించిన పని. అప్రజాస్వామిక విధానాలు, గూండాయిజం వంటివన్నీ సీపీఎం నుంచే నేర్చుకున్న మమతా బెనర్జీ ఓటర్ల జాబితా తప్పులను కూడా సీపీఎం పంథాలోనే ఉపయోగించుకున్నారు. ఇప్పుడైనా తొలగించిన ఓట్లు, రొహింగ్యాలు, చొరబాటుదారులు ఆ రాష్ట్రం నుంచి పారిపోయిన తరువాత తేలినవి.

#### బెంగాల్ జాబితాల నిండా వింతలే

2002 జాబితా ఒక పార్టీ అక్రమంగా ఎన్నిక కావడానికి ఎన్ని అఘాయిత్యాలు చేస్తుందో వెల్లడిస్తుంది. దాదాపు 86 లక్షల ఓటర్లకు తండ్రి పేరు సరిపోలడం లేదు. అప్పుడొక పేరు ఉంది. ఇప్పుడు ఇంకొకటి అన్నమాట. మొత్తం బెంగాల్ ఓట్లలో ఇవి 11.09 శాతం. 24 లక్షల మంది ఓటర్లు తమ సంతానం ఆరుగురు కంటే ఎక్కువ మంది అని చెప్పారు. వీరిలో మళ్లీ తండ్రి, పిల్లల మధ్య వయోభేదం నమ్మేదిగా లేదు. 12 లక్షల మంది ఓటర్లలో తండ్రికీ, తల్లికీ మధ్య వయోభేదం 15 సంవత్సరాలుగా కనిపిస్తున్నది. మరొక 8 లక్షల 78 వేల ఓటర్ల తల్లిదండ్రుల మధ్య వయోభేదం 50 ఏళ్లకు పైనే. ఇంకొక రకం ఓటర్లు ఉన్నారు. వీరు 3 లక్షల 30 వేలు. ఇందులో ఓటర్‌కీ, అతడి తాతకీ మధ్య వయో భేదం నలభయ్ ఏళ్ల కంటే తక్కువ.

పశ్చిమ బెంగాల్‌లోనే తూర్పు మిడ్నాపూర్ జిల్లాలో రఘునాథ్‌పూర్-1 గ్రామ పంచాయతీ పరిధిలో పలువురి ఓటర్ గుర్తింపు కార్డుల మీద ఒకటే నంబర్ ఉంది. ఇంతకంటే అసంబద్ధత ఉండదు. ఓటర్ నంబర్ ఎవరిది వారికే. అది రెండో కార్డుతోనే సరిపోలదు. ఒకే ఓటర్ గురింపు నంబర్‌తో 200 కార్డులు కనుగొన్నామని అధికారులే చెప్పారు. అంతేకాదు, ఇదే ప్రాంతానికి చెందిన ఇంకొందరి కార్డుల మీద ఇపీఐసీ నంబర్ లేదు. పశ్చిమ బెంగాల్‌లోనే కూచ్ బిహార్‌లోని మాగాభంగా అనే బూత్ పరిధిలో 2002 జాబితా ప్రకారం మొత్తం ఓటర్లు 846 మంది. కానీ తాజా ప్రక్రియలో పనిచేసిన బీఎల్ఓ అక్కడ 416 మంది ఓటర్ల పేర్లే ఇచ్చారు. ఉత్తర పరగణాలు జిల్లాలోని అశోక్‌నగర్ అసెంబ్లీ నియోజకవర్గం, 159 బూత్ ఊసే లేదు. ఉత్తర పరగణాల జిల్లాలోనే ఒకచోట ఓటర్ల సంఖ్య ఆన్‌లైన్‌లో 903 వద్ద పూర్తయింది. కానీ ఫిజికల్ లిస్ట్ 984 వరకు ఉంది.

మరొక విచిత్రమైన ఉదంతం మయానవీ గోస్వామి అనే మహిళా ఓటర్‌ది. ఈ ఉదంతం గమనిస్తే కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ కూడా బిత్తరపోవడం ఖాయం. ఈమె పశ్చిమ బర్ద్వాన్ జిల్లా, పాండబేశ్వర్ గ్రామానికి చెందిన గృహిణి. ఈమె పేరు ఆ చుట్టుపక్కల బూత్‌లకు చెందిన ఓటర్ల జాబితాలలో మొత్తం 44 చోట్ల నమోదై ఉంది. అయితే ఇంటిపేరు కాస్త మారింది. రాయ్, నాయా, మొండాల్ నుంచి ఘోష్ వరకు ఆ మార్పులు కనిపించాయి. అయినా ఈ పేర్లన్నీ మాయానవీవేనని ఎలా చెప్పారు? భర్త పేరు ఒక్కటే ఉంది. కానీ ఇందులోని విషాదం ఏమిటంటే, ఆమె వితంతువు. ఉత్తరప్రదేశ్‌లోను, బిహార్‌లోను ఓటర్ల జాబితాల అవకతవకల మీద వీరంగం వేసిన రాహుల్ మరొక విషయం కూడా గమనించాలి. ఇది కూడా పశ్చిమ బెంగాల్‌లోనే కనుగొన్నారు. నాదియా జిల్లా మయాపూర్ అనేచోట ఏకంగా 65 ఓటర్ గుర్తింపు కార్డుల మీద తండ్రి పేరు ఒక్కటే. ఆ పేరు జయపాథక్‌స్వామి దాస్. వారణాసిలో ఒక తరహా సన్యాసం వారు తమకు దీక్షను ఇచ్చిన గురువునే తండ్రిగా పేర్కొంటారు. కాబట్టి వారంతా ఆయన పేరునే ఓటర్ జాబితాలోను తండ్రిగా నమోదు చేయించారు. కొన్ని నెలల క్రితం ఈ విషయం మీద రాహుల్ చాలా గొడవ చేశారు. ఇప్పుడు మయాపూర్‌లో జరిగినదీ సరిగ్గా అదే. ఆ 65 మంది ఓటర్లు ఇస్కాన్ సభ్యులు. వారు కూడా గురువునే తండ్రిగా భావిస్తారు. కానీ దీని మీద బీజేపీ కాకిగోల చేయలేదు. బీజేపీ గెలిస్తే అక్రమాలు జరిగాయని విమర్శిస్తున్నారు. కాంగ్రెస్ గెలిస్తే అది రాహుల్ ఘనతగా చెబుతున్నారు. ఓటర్ల జాబితాల సవరణకు అదనంగా ఈవీఎంల మార్పు గురించి కూడా విపక్షాలు మాట్లాడుతున్నాయి. మళ్లీ బ్యాలెట్ బాక్సులు రావాలని కాంగ్రెస్, సమాజ్‌వాదీ, ఆర్‌జేడీ వంటి పార్టీలు తహతహలాడుతున్నాయి. ఇంత తిరో గమనం ఎక్కడా ఉండదు. ఈ దశలో ఎన్‌సీపీ నాయకురాలు సుప్రియా శూలే తాను నాలుగు పర్యాయాలు ఈవీఎంల ద్వారానే లోక్‌సభకు వచ్చానని, వాటిని అనుమానించనని విపక్షాల చెంప చెళ్లుమనిపించారు.

రెండు దశాబ్దాల పాటు ఓటర్ల జాబితాల నిర్వహణ సక్రమంగా లేనందున వాటి నిండా చీడ చెద పుచ్చింది. దానిని తొలగించక తప్పదు. అది పెరిగే కొద్దీ అసలైన ఓటర్లకు చోటు తగ్గిపోతుంది. తద్వారా రాజ్యాంగ వ్యవస్థలలో అర్హులకు చోటు కూడా కుంచించుకుపోతుంది. బుజ్జగింపు రాజకీయాలు రాజ్యమేలతాయి. మొత్తంగా ప్రజాస్వామ్య వ్యవస్థ డొల్లగా మారిపోతుంది. అసలు దేశ సరిహద్దులు మారిపోయే పరిస్థితే దాపురించవచ్చు కూడా. కాబట్టి ఇప్పటికైనా కాంగ్రెస్, కమ్యూనిస్టులు, డీఎంకే, టీఎంసీ వంటి విపక్షాలు స్వార్థ రాజకీయాలు వీడి ఎస్ఐఆర్ ప్రక్రియను స్వాగతించాలి. సజావుగా సాగేందుకు సహకరించాలి.

**– జాగృతి డెస్క్**



INTO YOUR LIFE
SURYA
INTO YOUR LIFE, WE BRING LIGHT, WARMTH, & STRENGTH.
INTO YOUR LIFE, WE BRING SURYA ROSHNI.
Surya Roshni is the trusted companion bringing light, warmth, and care to every moment.
From purity in every sip to safe spaces, we bring innovation and reliability into your life.
Let's brighten up your world together!
Consumer Lighting | Steel & PVC Pipes | Fans | Appliances | Professional Lighting
I am SURYA | 50 YEARS OF TRUST | DURABLE PRODUCTS | ASSURED QUALITY
SURYA ROSHNI LIMITED | www.surya.co.in | surya surya_roshni surya.roshni surya-roshni
Email: info@surya.in Tel.: +91-11-47108000




# 'ఇండి' కూటమిలో

**నరేంద్ర మోదీ ప్రభంజనాన్ని తట్టుకోలేమని నిర్ణయానికి వచ్చిన వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన కాంగ్రెస్ 2024 సార్వత్రిక ఎన్నికలకు ముందు బీజేపీతో విభేదించే ఇతర ప్రతిపక్షాలతో కలిసి ఆర్భాటంగా ప్రారంభించిన 'ఇండియన్ నేషనల్ డెవలప్‌మెంట్ ఇన్‌క్లూజివ్ అలయెన్స్' ('ఇండి' కూటమి) ఉనికి కోల్పోయే స్థితికి చేరుకుంది. 2014, 2019లో వరుసగా రెండు సార్లు కేంద్రంలో బీజేపీ అధికారంలోకి రావడంతో 'కాంగ్రెస్ ముక్త్ భారత్' దిశగా పరిస్థితులు ఏర్పడడంతో ఆ పార్టీ 35కు పైగా పార్టీలతో జతకట్టి జులై, 2023లో 'ఇండి' కూటమిని ఏర్పాటు చేసింది.**

దేశంలో రోజురోజుకు ప్రజాదరణ కోల్పోతూ ఎన్నికల్లో ఓడిపోతున్న కాంగ్రెస్ తనతో పాటు మిత్రపక్షాలను కూడా నిండా ముంచుతోంది. లోక్ సభ ఎన్నికలు మొదలుకొని హరియాణా, మహారాష్ట్ర, ఢిల్లీ, బిహార్ శాసనసభ ఎన్నికల్లో ఓడిపోయిన కాంగ్రెస్ పార్టీతో తమకు కూడా నష్టం జరుగుతుందనే నిశ్చయానికి వచ్చిన కూటమిలోని ఇతర పార్టీలు 'ఇండి' కార్యకలాపాలకు దూరంగా ఉంటున్నాయి. ప్రధానంగా ఓట్ చోరీ, ఈవీఎంలపై కాంగ్రెస్ చేస్తున్న విమర్శలపై మిత్రపక్షాలు ఆచితూచి వ్యవహరిస్తున్నాయి. ఎన్నికల్లో గెలిస్తే తమ విజయంగా చెప్పుకునే కాంగ్రెస్ ఓటమి చెందితే మాత్రం ఎన్నికల సంఘంపై విమర్శలు గుప్పించడం ఆ పార్టీ ద్వంద్వ నీతికి నిదర్శనం.

కాంగ్రెస్ పార్టీ నేత రాహుల్ గాంధీ 'ఓట్ చోరీ' పేరుతో చేస్తున్న హడావిడిపై 'ఇండి' గ్రూపులోని ఇతర పార్టీలు పెదవి విరుస్తున్నాయి. ఓట్ చోరీ కాంగ్రెస్‌కు సంబంధించిన కార్యక్రమంగానే భావిస్తున్నాయి. ఓటర్ల జాబితాలో ప్రక్షాళన కోసం ఎన్నికల సంఘం చేపడుతున్న 'సర్' ప్రక్రియపై కాంగ్రెస్ మిత్రపక్షాలు ఆ పార్టీతో పార్లమెంట్‌లో గొంతు కలుపుతున్నా బయట విమర్శలు గుప్పిస్తున్నాయి. బిహార్ రాష్ట్ర శాసనసభ ఎన్నికల ముందు రాహుల్ గాంధీ ఆ రాష్ట్రంలో 16 రోజుల పాటు చేపట్టిన 'ఓట్ అధికార్ యాత్ర' విజయవంతం అయిందని కాంగ్రెస్ పార్టీ చెబుతున్నా ఎన్నికల్లో మాత్రం మహాఘట్ బంధన్ గా పిలవబడే 'ఇండి' కూటమికి పరాజయమే ఎదురైంది. దీంతో తమ ఓటమికి కాంగ్రెస్ పార్టీ విధానమే కారణమని మిత్రపక్షం ఆర్జేడీ విమర్శించింది. కాంగ్రెస్ పార్టీ లేవనెత్తిన ఓట్ చోరీ అంశంతో 'ఇండి' కూటమికి ఎలాంటి సంబంధం లేదని జమ్ము కాశ్మీర్ ముఖ్యమంత్రి, నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీ అధినేత ఒమర్ అబ్దుల్లా స్పష్టం చేశారు. అది కూడా కాంగ్రెస్ పార్టీ ఢిల్లీలో నిర్వహించిన ఓట్ చోరీ బహిరంగ సభ మరునాడే ప్రకటించడం విశేషం. దీన్నిబట్టి కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ఓట్ చోరీ నినాదం పట్ల ఎంత విశ్వసనీయత ఉన్నదీ అర్థం చేసుకోవచ్చు. ఈయన అంతకుముందు మరో సందర్భంలో మాట్లాడుతూ 'ఇండి' కూటమి పరిస్థితి వెంటిలేటర్‌పై ఉన్నట్లుందని వ్యాఖ్యానించారు.

వరుసగా ఎన్నికల్లో ఓడిపోతున్న కాంగ్రెస్ పార్టీ ఓట్ చోరీ కంటే ముందు ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల (ఈవీఎం)పై, వీవీప్యాట్‌లపై విమర్శించి నవ్వులపాలైంది. మహారాష్ట్రలో వారి మిత్రపక్షం ఎన్సీపీ (ఎస్పీ)కి చెందిన ఎంపీ సుప్రియా సూలే మాట్లాడుతూ మహారాష్ట్ర ఎన్నికల్లో బీజేపీ విజయానికి ఈవీఎంలు, వీవీప్యాట్‌లను అనుమానించలేమని అన్నారు. ఆ రాష్ట్రంలోని బారమతి నియోజకవర్గం ఎంపీగా తాను అదే ఈవీఎంపై నాలుగుసార్లు గెలిచానని సూలే స్పష్టంగా వ్యాఖ్యానించడంతో కాంగ్రెస్ చేస్తున్న ఆరోపణలు ఎంత ఆధారరహితమో అర్థమవుతున్నాయి. ప్రధానంగా మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో అక్రమాలు జరగడంతోనే తాము ఓడిపోయామని, అక్కడి ఎన్నికలపై ఎన్నో అనుమానాలున్నాయని కాంగ్రెస్ ఆరోపిస్తున్న నేపథ్యంలో ఆ రాష్ట్రంలో వారి మిత్రపక్షమైన ఎన్సీపీ కీలక నేత సుప్రియా సూలే అందుకు వ్యతిరేకంగా మాట్లాడటం గమనార్హం.

కాంగ్రెస్ పార్టీ వరుస ఓటములపై ఆత్మవిమర్శ చేసుకోకుండా నిరాధారమైన సాకులు వెతుకుతోందని ఒమర్ అబ్దుల్లా, సుప్రియా సూలే వ్యాఖ్యలే నిరూపిస్తున్నాయి. అసత్యాలనే సత్యమనేలా భ్రమలు కల్పిస్తూ, పలుమార్లు వ్యాఖ్యానిస్తూ కాంగ్రెస్ పార్టీ గోబెల్ ప్రచారంపైనే పూర్తిగా ఆధారపడిందని చెప్పడానికి ఆ పార్టీ మిత్రపక్షాల ప్రకటనలే తార్కాణం.

బిహార్ అసెంబ్లీ ఎన్నికల్లో 'ఇండి' కూటమి ఓటమి ప్రభావం మరో పెద్ద రాష్ట్రమైన ఉత్తర ప్రదేశ్‌పైన కూడా పడింది. కూటమిలో కీలకమైన సమాజ్‌వాద్ పార్టీ (ఎస్పీ) కాంగ్రెస్ పార్టీ పెత్తనానికి చెక్ పెట్టేందుకు సిద్ధమవుతోంది. యూపీలో ఈ రెండు పార్టీల మధ్య పొసగక ఒకరిపై ఒకరు అహంకారం అంటూ ఆరోపణలు చేసుకుంటూ ఈ మిత్రపక్షాలు రాబోయే పంచాయతీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో విడివిడిగా బరిలోకి దిగాలని నిర్ణయించుకుంటూనే, 2027 శాసనసభ ఎన్నికల్లో పొత్తు కొనసాగుతుందని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఈ పార్టీలు అహంకారం అంటూ ఒకరిపై ఒకరు చేసుకుంటున్న ఆరోపణలకు రెండు పక్షాల మధ్య సీట్ల పంపకంలో ఏర్పడ్డ సంక్షోభమే ప్రధాన కారణం. మహారాష్ట్ర, బిహార్‌లో కాంగ్రెస్ ఒత్తిడికి లొంగి ఆ రాష్ట్రాల్లో ఎన్సీపీ (ఎస్పీ), శివసేన (యూబీటీ), ఆర్జేడీ పార్టీలు నష్టపోయిన తీరును చూసిన ఎస్పీ ముందు జాగ్రత్తపడుతూ కాంగ్రెస్‌ని దారిలో పెట్టాలని చూస్తోంది. అంతకుముందు బిహార్ ఎన్నికల్లో ఎస్పీ అధినేత అఖిలేష్ యాదవ్ కాంగ్రెస్ కంటే ఆర్జేడీ తరఫునే అధికంగా ప్రచారం చేసి కాంగ్రెస్ పార్టీపై తమ వైఖరిని స్పష్టం చేశారు.

ఉత్తరప్రదేశ్‌పైనే కాకుండా జార్ఖండ్‌పైనా బిహార్ ప్రభావం పడింది. ఈ ఎన్నికల్లో తమకు ప్రాధాన్యతివ్వలేదని, సీట్ల కేటాయింపులో వివక్ష చూపించారంటూ జార్ఖండ్ ముక్తి మోర్చా (జేఎంఎం) పార్టీ 'ఇండి' కూటమికి దూరంగా ఉంది. ఈ నేపథ్యంలో 'ఇండి' గ్రూపు చేతిలో ఉన్న జార్ఖండ్ రాష్ట్రం చేజారిపోయే అవకాశాలున్నట్టు రాజకీయ పండితులు విశ్లేషిస్తున్నారు. కూటమిలో మరో భాగస్వామి ఆమ్ ఆద్మీ పార్టీ(ఆప్) కూడా బిహార్‌లో ఒంటరిగా పోటీ




# ఏకాకి కాంగ్రెస్..!

చేసి తనకు ఎవరితో సంబంధాలు లేవని తేటతెల్లం చేసింది. బిహార్ అసెంబ్లీ ఫలితాలు కూటమికి కనువిప్పు కావాలని శివసేన (యూబీటీ) పేర్కొంది. నిత్యం ఎన్నికల సంఘం యంత్రాంగాన్ని విమర్శించడం కన్నా 'ఇండి' కూటమిలో అంతర్గత సమన్వయాన్ని ఈ పార్టీ ప్రశ్నించడంతో కూటమిలోని పక్షాల మధ్య ఉన్న సత్సంబంధాల వైఫల్యం బహిర్గతమవుతోంది. పెద్ద పార్టీగా కాంగ్రెస్ పెద్దన్న పాత్ర పోషిస్తూ మిత్రపక్షాలను విశ్వాసంలోకి తీసుకోకపోతే కూటమి ఆశించిన రీతిలో ఎన్నటికీ విజయవంతం కాలేదని శివసేన (యుబీటీ) అభిప్రాయపడిందంటే కాంగ్రెస్‌పై వారికున్న అసంతృప్తి స్పష్టమవుతోంది. ఇటీవల మహారాష్ట్ర స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ నేతృత్వంలోని 'మహాయుతి' కూటమి ఘన విజయం సాధించగా ఇక్కడ కాంగ్రెస్, ఎన్సీపీ (ఎస్), శివసేన (యూటీ) పార్టీల మధ్య పొత్తు కుదిరినా వారి 'మహా వికాస్ అఘాడీ' ఘోర పరాజయం పొందింది. ఈ పార్టీల మధ్య పేరుకు పొత్తు కుదిరినా సయోధ్య లేకపోవడంతో ఘోర పరాజయం మూటగట్టుకోవాల్సి వచ్చిందని మూడు పార్టీల నేతలు ఒకరినొకరు విమర్శించు కోవడంతో మహారాష్ట్రలో 'ఇండీ' కూటమికి బీటలు పడ్డాయి.

పశ్చిమ బెంగాల్‌లో మమతా బెనర్జీ నేతృత్వంలోని తృణముల్ కాంగ్రెస్ (టీఎంసీ) కూడా 'ఇండి' కూటమికి ప్రాధాన్యతివ్వడం లేదు. 2024 పార్లమెంట్ ఎన్నికల్లో విడివిడిగా పోటీ చేసిన టీఎంసీ, కాంగ్రెస్, వామపక్షాల కూటమి రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లోనూ ఇదే పంథాను కొనసాగించ నున్నాయి. మేము ప్రాంతీయ అంశాలకే మొదటి ప్రాధాన్యతిస్తామని టీఎంసీ కుండబద్దలు కొడుతూ కాంగ్రెస్ పార్టీతో కలిసే ప్రశ్నే లేదని స్పష్టం చేసింది. కూటమిలో కాంగ్రెస్ తర్వాత రెండో అతి పెద్ద పార్టీగా ఉన్న డీఎంకే ఆచితూచి వ్యవహరిస్తోంది. ఉత్తరాది రాష్ట్రాల ఎన్నికల్లో కాంగ్రెస్ పరాజయాలను పరిగణలోకి తీసుకొని దక్షిణాదిన ఆ పార్టీని కీలుబొమ్మగా మార్చాలనే యత్నంలో డీఎంకే ఉంది. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు మిత్రపక్షంగా పాతిక సీట్లలోపే కేటాయించి చెప్పుచేతుల్లో ఉంచుకోవాలని చూస్తోంది. మరోవైపు సీట్ల బేరసారాల్లో డీఎంకేను దారిలోకి తెచ్చుకునేందుకు సినీ నటుడు విజయ్ ప్రారంభించిన టీవీకే పార్టీకి స్నేహ హస్తం అందించాలని కాంగ్రెస్ యోచిస్తోంది. పాత మిత్రులు డీఎంకే, కొత్త పార్టీ టీవీకే మధ్య దోబూచులాడాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి రెండు వైపులా భంగపాటు తప్పదని స్థానిక రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు.

పంజాబ్ రాష్ట్రంలో అధికారంలో ఉన్న ఆప్ పార్టీ తీరు కూటమిలో ప్రత్యేకతను సంతరించుకుంది. కూటమిలో పెద్దన్న పాత్ర పోషిస్తున్న కాంగ్రెస్ పార్టీతో ఆప్‌కు నిత్యం కయ్యాలే. పంజాబ్, ఢిల్లీ అసెంబ్లీ ఎన్నికల్లో అధికారం కోసం విడివిడిగా పోటీ చేసిన ఈ రెండు పార్టీలు జాతీయ అంశాలపై స్నేహంగా ఉండటం విచిత్రం. హరియాణాలో లోక్‌సభ ఎన్నికల్లో కలిసి పోటీ చేసిన ఈ పార్టీలు ఆ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో మాత్రం ఎవరికి వారే యమునా తీరే అన్నట్లు పోటీ చేయడం వీరి అవకాశవాద రాజకీయాలకు నిదర్శనం.

సైద్ధాంతికంగా బీజేపీతో ఏమాత్రం పొసగని వామపక్షాల తీరు మరింత విచిత్రం. దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీతో పూసుకొని తిరిగే వామపక్షాలు కేరళ రాష్ట్రంలో మాత్రం ఆ పార్టీతో కయ్యానికి కాలు దువ్వుతుంటాయి. రాష్ట్రంలో త్వరలో జరిగే అసెంబ్లీ ఎన్నికల్లో ఆధిపత్యం కోసం కత్తులు దూసుకుంటున్న ఈ జాతీయ మిత్రులు ఒక్కో రాష్ట్రంలో ఒక్కోలా వ్యవహరిస్తున్నారు. కేరళలో కొట్టుకునే వీరు పశ్చిమ బెంగాల్‌లో మాత్రం పూసుకొని తిరుగుతారు. అక్కడ వీరికి కూటమిలో మరో పార్టీ అయిన టీఎంసీతో పడదు. అంటే పశ్చిమ బెంగాల్‌లో కూటమిలో రెండు పక్షాలు ప్రత్యర్థులుగా తలపడుతున్నాయి.

అవకాశవాదంతో చేతులు కలిపిన ఇండి కూటమిలోని పార్టీల అనైక్యత ఇప్పటికిప్పుడు ఏర్పడింది కాదు. 2019 ఓటమి తర్వాత ఇక మోదీని ఓడించలేమనే స్థిరమైన నిర్ణయానికి వచ్చిన కాంగ్రెస్ పార్టీ మోసపూరిత రాజకీయాలను పసిగట్టిన ఇతర పార్టీలు, నేతలు ఎవరిదారి వారు చూసు కుంటున్నారు. అందుకే ఒమర్ అబ్దుల్లా 'ఇండి' కూటమిపై వ్యాఖ్యానిస్తూ అది క్షేత్రస్థాయిలో కలిసికట్టుగా ఎలాంటి రాజకీయ కార్యకలాపాలు, వ్యూహాలు రూపొందించకుండా కేవలం కాగితాలపైనే కనిపిస్తోందని అన్నారు.

2024 లోక్‌సభ ఎన్నికల తర్వాత కాంగ్రెస్ పార్టీ వైఖరిలో మార్పు వచ్చింది. తమ ఎజెండా ప్రకారం కూటమిలోని పార్టీలు నడవాలనే భావించింది. అందులో భాగంగా 'ఓట్ చోరీ' అంశాన్ని బల వంతంగా కూటమిలో పార్టీలపై కూడా రుద్దాలని చూసి భంగపడిం ది. లోక్‌సభ ఎన్నికల్లో 2019తో పోలిస్తే 2024లో కాంగ్రెస్ కొన్ని స్థానాలు అధికంగా పొందడంతో 'ఇండి' గ్రూపులో ఆ పార్టీ ఆధిపత్యానికి ప్రయత్నించడంతో ఇతర పార్టీలు విసిగిపోయాయి. అనంతరం జరిగిన హరియాణా, జమ్మూ కశ్మీర్, మహారాష్ట్ర, జార్ఖండ్, ఢిల్లీ, బిహార్ రాష్ట్రాల శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ సాధించిన పరాజయాలతో మిత్రపక్షాలకు ఆ పార్టీపై భ్రమలు తొలగిపోవడంతో వారు 'ఇండి' కూటమితో అంటీముట్టనట్టు వ్యవహరిస్తున్నారు. 'ఓట్ చోరీ' పై కూటమిలోని పార్టీలే కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా వ్యాఖ్యానించడం చూస్తుంటే రాహుల్‌గాంధీ అసత్య ప్రచారాలు ఏ స్థాయిలో ఉన్నాయో అర్థమవుతోంది.

కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో పనిచేస్తే ప్రయోజనం కన్నా నష్టమే అధికమని గుర్తించి ఇతర పార్టీలు కూటమికి దూరంగా ఉంటున్నాయి. దీంతో 'ఇండి' కూటమి కథ ముగిసినట్టే అనే అభిప్రాయం సర్వత్రా వినిపిస్తోంది. 'ఓట్ చోరీ' వంటి అంశాలతో పెద్దన్న పాత్ర పోషిస్తూ కూటమిలో పెత్తనం చెలాయించాలని చూస్తున్న కాంగ్రెస్ వ్యూహాలను పసిగట్టిన ఇతర పార్టీలు కాంగ్రెస్ విసురుతున్న వలలో పడకుండా తగినంత దూరాన్ని పాటిస్తున్నాయి. లోక్‌సభ ఎన్నికల్లో లబ్ధి కోసం కాంగ్రెస్ చేస్తున్న రాజకీయాలతో స్థానికంగా దెబ్బతింటున్నామని అనుభవపూర్వకంగా తెలుసుకుంటున్న ప్రాంతీయ పార్టీలు రాహుల్ గాంధీ చేపడుతున్న ఒంటెత్తుపోకడల కార్యక్రమాలకు దూరంగా ఉంటున్నారు. ప్రస్తుత పరిణామాలను గమనిస్తే లోక్‌సభ ఎన్నికల ముందు అధికారమే పరమావధిగా 2023లో ఏర్పడిన 'ఇండి' కూటమి రాబోయే లోక్‌సభ ఎన్నికల్లోపు విచ్ఛిన్నమయ్యే దిశగా పయనిస్తోంది అని అనడంలో ఎలాంటి అతిశయోక్తి లేదు.

– శ్రీపాద



# బోగస్ పొరుగుసేవలు.

**రాష్ట్ర ప్రభుత్వంలో బోగస్ ఉద్యోగుల పేరిట అందినకాడికి దోపిడీ దందా నడుస్తోందా? రాష్ట్రం దివాళా తీసిందని ప్రభుత్వాధినేతలు ప్రకటించిన సందర్భాలు ఉండగా, ఉద్యోగులు పొరుగు సేవల పేరుతో సర్కారు ఖజానాకు పెద్దమొత్తంలో చిల్లులు వేస్తున్న వ్యవహారం బయటపడటం ప్రకంపనలు సృష్టిస్తోంది. తాత్కాలిక ఉద్యోగుల పేరుతో వేలాది మంది నకిలీ ఉద్యోగుల జాబితాను తయారు చేసి కోట్లాది రూపాయలు ఖజానా నుంచే బొక్కేస్తున్నారు. ప్రభుత్వ అవసరాలు కొందరికి ఆదాయ వనరులుగా మారిపోయాయి. కాదు.. కాదు.. కొందరు తమకు తెలిసిన లొసుగులతో వాటిని ఆదాయ వనరులుగా మార్చేసుకొని, సర్కారు సొమ్మును యథేచ్ఛగా యేళ్ల తరబడి దిగమింగుతున్నారు.**

ప్రభుత్వంలో పొరుగు సేవల పేరుతో పెద్ద స్థాయిలో జరుగుతున్న నిధుల దోపిడీ, దుర్వినియోగం వెనుక కొందరు ఐఏఎస్‌లు, ఉన్నతాధికారులు, రాజకీయ నాయకులు కూడా ఉండవచ్చని అనుమానాలు వ్యక్తమవుతుండగా అందుకు సంబంధించి ఆధారాలు కూడా దొరికాయంటున్నారు. దీనిపై కొరడా ఝుళిపించేందుకు ప్రభుత్వం సిద్ధమవుతోంది. ప్రభుత్వంలో పనిచేస్తున్న వాళ్ల లెక్కలన్నీ బయటకు తీయాలని, గుట్టును రట్టు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను గట్టిగానే ఆదేశించారు. ఆ లెక్కలన్నీ తేల్చడానికి గడువు కూడా విధించారు. దీంతో, ఇన్నేళ్లుగా అక్రమార్జనకు అలవాటు పడిన వాళ్ల గుండెల్లో రైళ్లు పరుగెడుతున్నాయి. అంతేకాదు.. ఈ తతంగాన్ని నిలిపివేయించేలా ఒత్తిళ్లు మొదల య్యాయన్న గుసగుసలు కూడా వినిపిస్తున్నాయి. ఆ సొమ్మునంతా కక్కిస్తామన్న ప్రభుత్వం మాటలు ఏ మేరకు అమలవుతాయో చెప్పలేమనే వాదనలు వినిపిస్తున్నాయి.

ప్రభుత్వంలో పెద్ద స్థాయిల్లో ఉన్నవాళ్లు, రూ.లక్షల్లో జీతాలు తీసుకుంటున్న వాళ్లు, అంతకు మించి అదనపు ఆదాయాలు ఉన్నవాళ్లే మరింత అత్యాశతో ఔట్ సోర్సింగ్ దందాను సాగిస్తున్నట్లు విచారణలో వెల్లడవుతోంది. కొందరు బినామీ పేర్లతో ఏజెన్సీల దందా జరిపిస్తున్నట్లు ఆధారాలు బయటకు వస్తున్నాయి. మరికొందరు ఆయా ఏజెన్సీల్లో వాటాలు వచ్చేలా ఏర్పాట్లు చేసుకున్నారు. అయితే, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులకు సంబంధించిన లెక్కలు చూసేవాళ్లు, వారికి జీతాలు చెల్లించే స్థాయిలో ఉన్నవాళ్లు, నియామకాలను, వాళ్ల జీతాల లెక్కలను ప్రభావితం చేయగలిగే హోదాల్లో ఉన్నవారే కొందరు ఇలా బినామీ ఏజెన్సీలు, వాటాలను సమకూర్చుకున్నారు. కొన్ని ఏజెన్సీల్లో సంబంధిత విభాగంలో వాస్తవంగా పనిచేస్తున్న ఉద్యోగుల కంటే రికార్డుల్లో ఉండేవారి సంఖ్యే ఎక్కువగా ఉంటోందట. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు రంగంలోకి దిగిన ఆర్థిక శాఖ ఈ ఔట్ సోర్సింగ్ డొంకలను కదిలిస్తూ, వీటివెనుక ఉన్నవాళ్ల చిట్టాను బయటకు లాగుతోంది. ప్రభుత్వ ఉద్యోగులే కొన్ని విభాగాల్లో ఒక్కో వ్యక్తి రెండు వేతనాలు తీసుకుంటున్నట్లు ఆర్థిక శాఖ విచారణలో గుర్తించారట. అలాంటి ఉద్యోగులు 600 మందికిపైగా ఉన్నట్లు అధికారులు అంచనాకు వచ్చారు. ఒకే వ్యక్తి వేర్వేరు ప్రభుత్వ విభాగాల్లో ఐడీలు మార్చి రెండు జీతాలు తీసుకున్నట్లు విచారణలో బయట పడిందంటున్నారు. చెక్ రూపంలో వేతనాలు ఇచ్చే చోట, ఆధార్ డేటా అనుసంధానం కాని విభాగాల్లో ఉద్యోగి ఐడీని మాత్రమే చూపి వేతనాలు పొందుతున్నట్లు గుర్తించారు. ఇక ఫారిన్ సర్వీస్ పేరుతోనూ అటవీ శాఖ, పురపాలక శాఖ, నీటిపారుదల విభాగాల్లో ఈ తరహా ఉద్యోగులు కొందరు రెండు వేతనాలు పొందుతున్నారని తేలిందంటున్నారు.

ఔట్‌సోర్సింగ్‌లో సుమారు 25 వేల మంది బోగస్ ఉద్యోగులు ఉన్నట్లు ప్రాథమికంగా గుర్తించారు. వీరి పేరుతో జరిగిన వేతనాల చెల్లింపుల నుంచి ఎవరు లబ్ధి పొందారనే లెక్కలు కూడా బయటకు తీస్తున్నారు. ఔట్‌సోర్సింగ్ పేరుతో జరిగిన అక్రమాలు చూస్తే, దిమ్మదిరిగి పోతోందని విచారణ సాగిస్తున్న ఆర్థిక శాఖ అధికారులు చెబుతున్నారు. ప్రభుత్వంలోని కొందరు శాశ్వత ఉద్యోగులు ఔట్ సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా తాత్కాలిక ఉద్యోగులుగా నమోదైనట్టు అధికారులు గుర్తించారు. రాష్ట్రవ్యాప్తంగా సుమారు 900 ఏజెన్సీలు ఉండగా,వాటి పరిధిలో పనిచేస్తున్నట్లు చూపిస్తున్న సంఖ్యకు, వాస్తవ సంఖ్యకు సుమారు 25 వేల ఉద్యోగుల వరకు తేడా ఉందట. అంటే వీరంతా బోగస్ ఉద్యోగుల పేరుతో వేతనాలు పొందుతున్నట్లు గుర్తించామని, వీరి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు చెబుతున్నారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు.. హాజరు రిజిస్టర్‌లు, మాన్యువల్ ఎంట్రీలు, నకిలీ సంతకాల ద్వారా వేతనాలు పొందినట్లు విచారణలో బయటపడుతోంది. సాంకేతికత అందుబాటులోకి వచ్చినప్పటికీ కొన్ని శాఖలు ఏజెన్సీలతో కుమ్మక్కై మాన్యువల్ రిజిస్టర్ల పేరుతో ఈ కుంభకోణానికి పాల్పడినట్లు చెబుతున్నారు.

పురపాలక శాఖలో పారిశుద్ధ్య కార్మికులు, డ్రైవర్లు, టెక్నికల్ సిబ్బంది ముసుగులో సుమారు 8 వేల మంది వరకు నకిలీ ఉద్యోగులు ఉన్నట్లు సమాచారం. వైద్య ఆరోగ్య శాఖలో ఔట్‌సోర్సింగ్ విధానంలో నర్సింగ్, పేషెంట్ అటెండర్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సుమారు 5 వేల మంది, విద్యా శాఖలో క్లర్కులు, ఆఫీస్ సబార్డినేట్లు, బోధనేతర సిబ్బంది, డేటా ఎంట్రీ ఆపరేటర్లు సుమారు 3 వేల మంది, రెవెన్యూ శాఖలో సర్వేయర్లు, కంప్యూటర్ ఆపరేటర్లు, అటెండర్ల ముసుగులో సుమారు 2 వేల మంది; విద్యుత్తు, ఇతర మౌలిక వసతుల విభాగాల్లో

లైన్ మెన్లు, హెల్పర్లు, సూపర్‌వైజర్లు వంటి ఉద్యోగాల్లో సుమారు 3 వేల మంది నకిలీ ఉద్యోగులు ఉన్నట్లు సమాచారం. గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్, పౌరసరఫరాలు, నీటిపారుదల వంటి శాఖల్లోనూ ఔట్‌సోర్సింగ్ పేరుతో సుమారు 4 వేల మంది బోగస్ ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు తేలుతున్నాయంటున్నారు. అన్ని శాఖల లెక్కలు తేలితే ఈ సంఖ్య మరింత పెరిగే అవకాశం కూడా ఉందని సమాచారం.

రాష్ట్ర ప్రభుత్వంలోని 31 శాఖల్లోనూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీటిలోని 9 శాఖల్లో పర్మినెంట్ ఉద్యోగుల కంటే ఔట్ సోర్సింగ్ సిబ్బందే అధికంగా ఉన్నారట. ఆర్థిక శాఖ లెక్కల ప్రకారం.. పలు శాఖల్లో పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగులు 5లక్షల 21వేల 692 మంది ఉండగా, 4లక్షల 93వేల 820 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నట్లు రికార్డులు దండుకుంటున్నాయనే ఆరోపణలు ఉన్నాయి. వీటికి సంబంధిత శాఖల బాధ్యులు, అధికారులు కూడా మద్దతుగా ఉన్నారన్న అనుమానా లున్నాయి.

ప్రభుత్వ శాఖల్లో పనిచేస్తున్న కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను మూడు విభాగాలుగా విభజించారు. కేటగిరీ-1 ఉద్యోగికి మూలవేతనం రూ. 15600. దీనికి తోడు ఈపీఎఫ్ కింద 13 శాతం, ఈఎస్ఐ కింద 3.25 శాతం, వీటిపై 18 శాతం జీఎస్టీని ప్రభుత్వం చెల్లిస్తోంది. అంటే 13శాతం ఈపీఎఫ్ కింద రూ. 2028, ఈఎస్ఐ కింద రూ. 507, ఏజెన్సీ కమీషన్ 4 శాతం కింద రూ. 624 కలిపితే మొత్తం రూ. 18,756 అవుతుంది. దీనికి 18 శాతం జీఎస్టీ కింద రూ. 3,377 కలిపి ఒక ఉద్యోగికి ప్రభుత్వం రూ. 22,136 చెల్లిస్తోంది. అయితే ఇందులో వాస్తవంగా ఏజెన్సీ ఉద్యోగికి రూ. 13,611 మాత్రమే చెల్లిస్తోంది. మూలవేతనం

**రాష్ట్ర ప్రభుత్వంలోని 31 శాఖల్లోనూ కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులు పనిచేస్తున్నారు. వీటిలోని 9 శాఖల్లో పర్మినెంట్ ఉద్యోగుల కంటే ఔట్ సోర్సింగ్ సిబ్బందే అధికంగా ఉన్నారట. ఆర్థిక శాఖ లెక్కల ప్రకారం.. పలు శాఖల్లో పర్మినెంట్ ప్రభుత్వ ఉద్యోగులు 5లక్షల 21వేల 692 మంది ఉండగా, 4లక్షల 93వేల 820 మంది కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో పనిచేస్తున్నట్లు రికార్డులు చెబుతున్నాయి.**

విధించాయి. ప్రభుత్వ శాఖల్లో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులను నియమించుకునేందుకు ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేస్తూ, దాని ద్వారానే ఉద్యోగుల

# .. ఖజానాకు రూ. కోట్లు గండి

చెబుతున్నాయి. శాఖల వారీగా చూస్తే... మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ శాఖలో 60,492 మంది, విద్యాశాఖలో 78,146 , రెవెన్యూ శాఖలో 12,843, పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖలో 94వేల 179,పురపాలక, పట్టణాభివృద్ధి శాఖలో 62,913, మైనారిటీ సంక్షేమ శాఖలో 20,903, విద్యుత్ శాఖలో 22,223, వైద్య, ఆరోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖలో 60,934, హోం శాఖలో 21,765 మంది తాత్కాలిక ఉద్యోగులు ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అయితే, ఆర్థిక శాఖ ఆధార్ వివరాలతో క్రోడీకరించగా.. దాదాపు 5 లక్షల మంది నమోదైన తాత్కాలిక ఉద్యోగుల్లో కేవలం 2లక్షల 74వేల 844 మంది వివరాలు మాత్రమే ఐఎఫ్ఎంఎస్ పోర్టల్‌లో అప్‌లోడ్ అయ్యాయని అంటున్నారు.

రాష్ట్ర ప్రభుత్వ శాఖల్లో ఇలా ఔట్‌సోర్సింగ్ పద్ధతిలో ఉద్యోగులను సరఫరా చేస్తున్న ఏజెన్సీలు జీతాలు, కమీషన్ల రూపంలోనే పెద్ద మొత్తంలో ఆదాయం పొందుతున్నాయి. నకిలీ ఉద్యోగులు, రెండు జీతాల ఉద్యోగులకు ఇది అదనం. నిర్దేశించిన విధులను నిర్వర్తించడంలో ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులు శ్రమిస్తుంటే.. వారికి అరకొరగా వచ్చే వేతనం నుంచి కమీషన్లు, అటు ప్రభుత్వం నుంచి నేరుగా అందే వచ్చే సొమ్ముతో జేబులు నింపుకుంటున్నాయి. కేవలం కమీషన్ పేరిట ఈ ఏజెన్సీలు నెలకు కనీసం రూ. 50 కోట్లు సంపాదిస్తున్నాయి. కాగా తమ ఏజెన్సీ కింద పనిచేసే ఉద్యోగులకు ఇచ్చే వేతనాల్లో కోత వేయడం, జీతాలు చెల్లింపులో జాప్యం చేయడంతో బ్యాంకుల్లో జమ అయ్యే వడ్డీ, ఇతరత్రా రూపాల్లో అందిన కాడికి నుంచి ఈపీఎఫ్ 12శాతం ఈఎస్ఐ, వృత్తి పన్ను 0.75 శాతం కట్ చేస్తారు. అయితే ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల్లో చాలా వరకు ఉద్యోగులకు ఈపీఎఫ్, ఈఎస్ఐ కట్టడం లేదు. ఒక్కో ఉద్యోగికి ఈపీఎఫ్, ఈఎస్ఐ, జీఎస్టీతోపాటు ఏజెన్సీ కమీషన్‌తో కలిపి ఏజెన్సీకి మొత్తం రూ. 9,425 వస్తుంది. ఇందులో కమీషన్ మినహాయించి మిగిలింది ఉద్యోగులకు ఇవ్వాల్సి ఉంటుంది. కానీ, అలా ఇవ్వడం లేదు. కేటగిరీ-2 ఔట్‌సోర్సింగ్ ఉద్యోగికి జీఎస్టీ కింద రూ. 4,115 ప్రభుత్వం ఏజెన్సీలకు చెల్లిస్తోంది. మూడో కేటగిరీ ఉద్యోగులకు దీనికి మించే చెల్లిస్తోంది. ఈపీఎఫ్, ఈఎస్ఐ, 4 శాతం కమీషన్, జీఎస్టీ వంటివన్నీ కలుపుకొని ప్రతి నెలా ఏజెన్సీలకు సుమారు రూ. 200 కోట్లు అందుతున్నాయి. అయితే 50 శాతం పైగా ఏజెన్సీలు ఈపీఎఫ్, ఈఎస్ఐలను సకాలంలో చెల్లించడం లేదనే ఫిర్యాదులు ఉన్నాయి. ఏజెన్సీలు పూర్తిస్థాయిలో పన్నులు కూడా చెల్లించడం లేదంటున్నారు.

ప్రభుత్వ శాఖల్లోని ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కష్టం ఏజెన్సీల పాలవుతోందనే విమర్శలు ఎప్పటినుంచో ఉన్నాయి. ప్రభుత్వం ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల బ్యాంకు ఖాతాల్లో సకాలంలో నిధులు జమ చేస్తున్నప్పటికీ.. ఏజెన్సీలు వెంటవెంటనే ఉద్యోగులకు విడుదల చేయకుండా, ఆ నిధుల ద్వారా వచ్చే వడ్డీని అనుభవిస్తున్నాయి. మరికొన్ని ఏజెన్సీలు గైర్హాజరు, ఇతరత్రా కారణాలను చూపుతూ ప్రభుత్వానికి, అధికారులకు తెలియకుండా వేతనాల్లో కోతలు పెడుతున్నాయి. ఇలాంటి ఏజెన్సీలపై పలు రాష్ట్రాలు నిషేధం ఎంపిక చేపట్టి ఏజెన్సీలకు చెల్లించే 4 శాతం కమీషన్ నిధులు కూడా నేరుగా ఉద్యోగికే అందుతున్నాయి. పైగా.. జీతాల్లో ఎలాంటి అనధికారిక కోతలకు తావుండటం లేదు. ఈ విధానం ఇప్పటికే ఆంధ్ర ప్రదేశ్, ఉత్తర్‌ప్రదేశ్‌లాంటి రాష్ట్రాలు అమలు చేస్తున్నాయి. తెలంగాణ ప్రభుత్వం కూడా అలాంటి ఆలోచనే చేస్తున్నప్పటికీ కొన్ని శక్తులు ఆ ప్రయత్నాలకు అడ్డుపుల్లలు వేస్తున్నాయని తెలుస్తోంది. ప్రత్యేకంగా కార్పొరేషన్ ద్వారా నియమించుకోవడం వల్ల ఎంపికలో పారదర్శకత ఉంటుందని, మరోవైపు ఏజెన్సీలకు కమీషన్ ఇవ్వాల్సిన అవసరమూ ఉండదని, ఫలితంగా ఉద్యోగులకు కొంచెం ఎక్కువ వేతనం అందడం, జీతాల్లో కోతలు పెట్టకుండా ఉండటం వల్ల వారి జీవన పరిస్థితులు మెరుగు పడేందుకు అవకాశం ఉంటుందంటున్నారు. రాష్ట్రంలో గిగ్ వర్కర్ల కోసం ప్రత్యేక పాలసీని తీసుకొచ్చిన ప్రభుత్వం.. కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగుల కోసం కూడా ప్రత్యేక విధానాన్ని రూపొందించాలని కోరుతున్నారు.

దాదాపు పదేళ్లుగా జరుగుతున్న ఈ గోల్‌మాల్ లెక్కలను బయటకు తీసి.. అక్రమంగా జీతాలు పొందిన వారి నుంచి సొమ్ము రికవరీ చేస్తామని రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించింది. కానీ, ఏజెన్సీల అక్రమాలు, నకిలీ ఉద్యోగుల వివరాలు బయటకు వచ్చాక ఎవరిపై కేసులు నమోదు చేస్తారనేది కూడా చర్చనీయాంశంగా మారింది.

**సుజాత గోపగోని**
సీనియర్ జర్నలిస్ట్, 6302164068

**అటల్ బిహారీ వాజ్‌పేయి శత జయంతి ఉత్సవాల సందర్భంగా నిర్వహించిన 'అటల్-మోదీ సుపరిపాలన యాత్ర' ముగింపు సభ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ ఆధ్వర్యంలో అమరావతిలోని వెంకటపాలెంలో వాజ్‌పేయి జయంతి డిసెంబరు 25న ఘనంగా జరిగింది. వాజ్‌పేయి కాంస్య విగ్రహావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, కేంద్ర మంత్రులు శివరాజ్ సింగ్ చౌహాన్, భూపతిరాజు శ్రీనివాసవర్మ, పెమ్మసాని చంద్రశేఖర్,రాష్ట్ర మంత్రులు సత్యకుమార్ యాదవ్, కందుల దుర్గేష్, భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధ్యక్షులు పీవీఎన్ మాధవ్ తదితరులు హాజరయ్యారు. వాజ్‌పేయి చిత్రంతో కూడిన పోస్టల్ స్టాంప్‌ను శివరాజ్‌సింగ్‌తో కలిసి చంద్రబాబు ఆవిష్కరించారు.**



# రాజకీయ వైరి... వ్య

రాజకీయాల్లో ప్రత్యర్థులు ఉన్నప్పటికీ, శత్రువులులేని గొప్ప వ్యక్తిత్వం అటల్ బిహారీ వాజ్‌పేయి అని, విద్వేష పూరిత రాజకీయాలకు ఆయన ఎప్పుడూ దూరంగా ఉండేవారని, విలువలతో కూడిన రాజకీయాలకు ఆయన నిలువుటద్దమని కేంద్రమంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ శ్లాఘించారు. వాజ్‌పేయిని తన రాజకీయ జీవితానికి ప్రధాన ప్రేరణ అని పేర్కొన్నారు. 'నేను భోపాల్‌లో చదువుకునే రోజుల్లో వాజ్‌పేయి ప్రసంగాలకు ముగ్ధుడనై, వాటిని స్ఫూర్తిగా తీసుకున్నాను. దశాబ్దాలు గడిచినా, ఆయన మాటలు చెవుల్లో మారుమోగుతున్నాయి. ఆయన ప్రసంగాలు ఎంతో గంభీరంగా ఉండేవి' అంటూ 1957లో వాజ్‌పేయి తొలిసారి పార్లమెంటుకు ఎన్నికైన నాటి పరిస్థితులను చౌహాన్ విశ్లేషించారు. అప్పటి ప్రధాని జవహార్‌లాల్ నెహ్రూ సైతం వాజ్‌పేయి ప్రసంగాలను ఎంతో శ్రద్ధగా వినేవారని గుర్తుచేశారు. "వాజ్‌పేయి ఏదో ఒకరోజు ఈ దేశానికి ప్రధాని అవుతారు" అని నెహ్రూ ఆనాడే ఊహించి చెప్పిన విషయాన్ని ప్రస్తావిస్తూ, వాజ్‌పేయి ప్రతిభను శ్లాఘించారు. వాజ్‌పేయి హయాంలో జరిగిన అభివృద్ధి పనులను చౌహాన్ ప్రస్తుత కాలంతో అనుసంధానించారు. ముఖ్యంగా 1998లో నిర్వహించిన పోఖ్రాన్-2 అణుపరీక్షల గురించి పేర్కొంటూ, అమెరికా వంటి అగ్రరాజ్యాలు ఆర్థిక ఆంక్షలు విధిస్తామని హెచ్చరించినా వాజ్‌పేయి వెనకడుగు వేయలేదని పేర్కొన్నారు. దేశ భద్రత, ఆత్మగౌరవం విషయంలో ఆయన ఏ అంతర్జాతీయ ఒత్తిడికి లొంగలేదని పేర్కొన్నారు. వాజ్‌పేయి తీసుకున్న ఆ దృఢమైన నిర్ణయంవల్లే భారత్ ప్రపంచ దేశాల సరసన అణుశక్తి కలిగిన దేశంగా నిలిచిందని, ఇది ఆయన 'నిర్భయ నాయకత్వానికి', 'దేశభక్తికి' నిదర్శనమని చౌహాన్ స్పష్టం చేశారు.

"అటల్ బిహారీ వాజ్‌పేయి ప్రధానిగా ఉన్న కాలం భారతదేశ ఆర్థిక వ్యవస్థలో "సంస్కరణల శకం"గా నిలిచిపోయింది. ఆయన తీసుకున్న నిర్ణయాలు నేటి ఆధునిక భారత మౌలిక సదుపాయాలకు బలమైన పునాది వేశాయి. స్వర్ణ చతుర్భుజి ఆయన కలల ప్రాజెక్టు. దేశంలోని నాలుగు ప్రధాన నగరాలను (ఢిల్లీ, ముంబై, చెన్నై, కోల్‌కతా) కలుపుతూ నిర్మించిన నాలుగు/ఆరు వరుసల జాతీయ రహదారుల వ్యవస్థ వల్ల రాష్ట్రాల మధ్య రవాణా సమయం, వ్యాపార వ్యయాలు తగ్గాయి. ఆర్థిక కార్యకలాపాలు వేగవంతమయ్యాయి. పట్టణాలనే కాకుండా, మారుమూల గ్రామాలను కూడా ప్రధాన రహదారులతో అనుసంధానించడానికి 2000లో ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజనను ప్రారంభించారు. నేటికీ గ్రామీణ ఆర్థిక వ్యవస్థ అభివృద్ధిలో ఇది వెన్నెముకగా నిలిచింది. భారతదేశంలో మొబైల్ ఫోన్లు సామాన్యుడికి చేరడానికి వాజ్‌పేయి తెచ్చిన 'న్యూ టెలికాం పాలసీ' ప్రధాన కారణం. లైసెన్స్ ఫీజు విధానం నుంచి 'రెవెన్యూ షేరింగ్' (ఆదాయంలో వాటా) విధానానికి మారడం వల్ల టెలికాం కంపెనీలు తక్కువ ధరకే సేవలు అందించగలిగాయి. దీనివల్ల భారతదేశం ప్రపంచంలోనే రెండవ అతిపెద్ద టెలికాం మార్కెట్‌గా ఎదిగింది. '6 నుండి 14 ఏళ్ల లోపు పిల్లలందరికీ ప్రాథమిక విద్య'ను ప్రాథమిక హక్కుగా మారుస్తూ సర్వ శిక్షా అభియాన్ విప్లవాత్మక పథకాన్ని తెచ్చారు. దీనివల్ల దేశంలో అక్షరాస్యత శాతం గణనీయంగా పెరిగింది. వాజ్‌పేయి ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు నేటి ప్రధాని మోదీ పాలనలో ఒక చెరగని ముద్రగా నిలిచాయి' అని చౌహాన్ శ్లాఘించారు. వాజ్‌పేయి కేవలం ఒక రాజకీయ నాయకుడు మాత్రమే కాదని, ఒక సిద్ధాంతవేత్త, స్ఫూర్తి ప్రదాతని, ఆయన వేసిన అభివృద్ధి పునాదులే నేటి 'నవభారత' నిర్మాణానికి మార్గదర్శకాలయ్యాయని చౌహాన్ వివరించారు. చంద్రబాబునాయుడు... వాజ్‌పేయికి అత్యంత ఆత్మీయుడు, రాజకీయ సన్నిహితుడని పేర్కొన్నారు. ఆనాడు వాజ్‌పేయి సహకారంతో చంద్రబాబు సారథ్యంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధివైపు పరుగులు పెట్టిందని, ఇప్పుడు మోదీ, చంద్రబాబు నాయకత్వంలో స్వర్ణాంధ్ర దిశగా అడుగులు వేస్తున్నదని తెలిపారు. చంద్రబాబు నేతృత్వంలో కేంద్ర సహకారంతో ఆంధ్రప్రదేశ్ హెల్తీ, వెల్తీ, హ్యాపీ రాష్ట్రంగా నిలుస్తుందన్నారు. మోదీ, చంద్రబాబు ఒకటేనని, వారిద్దరూ కలిస్తే రెండు కాదు 11 అని ఆయన వ్యాఖ్యానించారు.

**వాజ్‌పేయి యుగపురుషుడు:చంద్రబాబు**

వాజ్‌పేయిని యుగపురుషుడని, ఆయన శత జయంతి ఉత్సవాలను ప్రజా రాజధాని, దేవతల రాజధాని అమరావతిలో జరుపుకోవడం సంతోషంగా ఉందని ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నారు.



# క్తిగతంగా ఆరాధ్యుడు

ప్రపంచంలో ఎక్కడా లేని విధంగా 29వేల మంది రైతులు ఒక్క రూపాయి తీసుకోకుండా 33వేల ఎకరాల భూమిని ఇచ్చారని, వారికి శిరస్సు వంచి నమస్కరిస్తున్నానని అన్నారు. వాజ్‌పేయ్‌తో కలిసి పని చేసిన రోజులు గుర్తు చేసుకున్నారు. 'అమరావతిలో ఒక చరిత్రను సృష్టించే విధంగా వాజ్‌పేయ్ విగ్రహం ఏర్పాటు చేసుకున్నాం. కూటమి పక్షాల సమన్వయంతో అన్ని జిల్లాల్లో వాజ్‌పేయి విగ్రహాలు పెట్టేందుకు చర్యలు తీసుకున్నాం. 14 అడుగుల విగ్రహం గల అమరావతిలో ఆయన జ్ఞాపకాలు ప్రజలకు శాశ్వతంగా గుర్తుండి పోయేలా 'స్మృతి వనం' ఏర్పాటు చేస్తాం. దేశానికి సుపరిపాలను యాత్రను పరిచయం చేసిన వ్యక్తి వాజ్‌పేయ్ పేరిట ప్రధాని నరేంద్రమోదీ డిసెంబర్ 25న గుడ్ గవర్నెన్స్ డే గా ప్రకటించారు. దేశంలో పీపీపీ విధానం ద్వారానే అభివృద్ధి సాధ్యమని ఆచరణలో చూపిన వ్యక్తి వాజ్‌పేయి. అందులో భాగంగానే జాతీయ రహదారులు, ఎయిర్‌పోర్టులను ఆ విధానంలో తీసుకొచ్చారు. పీపీపీ విధానం గురించి తెలియనివారు ప్రైవేట్ పరమంటూ మాట్లాడుతున్నారు. రాష్ట్రంలో వైద్య కళాశాలలను పీపీపీ విధానంలో నిర్మించేందుకు ప్రయత్నిస్తుంటే కొందరు మోకాలడ్డుతున్నారు. నాడు వాజ్‌పేయ్ , నేడు మోదీల్లో విలక్షణ వ్యక్తిత్వం, చరిత్రను తిరగరాసే నాయకత్వం ఉంది. మోదీ పాలన పగ్గాలు చేపట్టాక, 11వ స్థానంలో ఉన్న దేశ ఆర్థిక వ్యవస్థ 4వ స్థానానికి వచ్చింది. 2047 నాటికి మొదటి స్థానంలోకి వస్తుంది' అని విశ్వాసం వ్యక్తం చేశారు. దేశంలో కాంగ్రెస్‌కు వ్యతిరేకంగా పనిచేసిన నేతలు వాజ్‌పేయ్, ఆ తర్వాత యన్టీఆర్ మాత్రమే. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని నాడు కుట్రతో కూల్చినప్పుడు, అండగా నిలబడిన వ్యక్తులు వాజ్‌పేయ్, అద్వాణీ మాత్రమే. నేషనల్ ఫ్రంట్ పెట్టి.. చైర్మన్‌గా వాజ్‌పేయ్‌కు సహకరించిన వ్యక్తి యన్టీఆర్ అని గుర్తు చేసుకొన్నారు.

**అందరికీ ఆదర్శప్రాయుడు: మాధవ్**

వాజ్‌పేయ్ విలువలతో కూడిన రాజకీయాలు చేసి అందరికీ ఆదర్శప్రాయుడిగా నిలిచారని, రాజకీయ ప్రత్యర్థులు తప్ప శత్రువులు, లేని స్వచ్ఛమైన నాయకుడి విగ్రహం అమరావతిలో మొదటిది కావడం సంతోషంగా ఉందిన బీజేపీ రాష్ట్ర శాఖ అధ్యక్షుడు పీవీఎన్ మాధవ్ అన్నారు. బీజేపీ గుర్తు కమలంలోని ఐదు రెక్కలను పంచ నిష్ఠలుగా అటల్‌జీ భావించారని, దేశంలోని ప్రతి బీజేపీ కార్యకర్తా అదే స్ఫూర్తితో సాగుతున్నారని అన్నారు. ఆయన ఆశయాలను మోదీ ముందుకు నడిపిస్తున్నారని, భారత్ బలమైన శక్తిగా ఎదిగి తీరుతుందని ధీమా వ్యక్తం చేశారు..

**దేశం సత్తా చాటారు: భూపతిరాజు**

దేశంలో అనేక సంక్షేమ పథకాలకు ఆద్యుడు వాజ్‌పేయ్ అని, అణుపరీక్షలతో దేశం సత్తా చాటారని కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ అన్నారు. లాహోర్ బస్సుయాత్ర ద్వారా పాకిస్థాన్‌కు స్నేహహస్తం వారు కుట్రలు చేశారని అన్నారు. కార్గిల్ యుద్ధంలో పాకిస్తాన్‌కు బుద్ధి చెప్పిన ధైర్యశాలి అని అన్నారు. 1980వ దశకంలో బీజేపీ రెండే స్థానాలు గెలుచుకున్నా, కార్యకర్తలకు అండగా నిలిచి భవిష్యత్తులో అధికారం బీజేపేదేనని భరోసా ఇచ్చారని, పార్టీ నేడు అనేక రాష్ట్రాల్లో అధికారంలో ఉండడానికి వాజ్‌పేయ్ వేసిన పునాదేనని చెప్పారు.

'వాజ్‌పేయి గొప్ప నాయకుడు. నిజమైన దేశ భక్తుడు. అధికారంలో ఉన్నా అహంకారం లేని నేత. 29 పార్టీలను ఏకం చేసి ప్రభుత్వాన్ని నడిపి దేశాభివృద్ధే లక్ష్యంగా పనిచేశారు. ఎమర్జెన్సీ రోజుల్లో 19నెలలు జైలుకు వెళ్లారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు విజన్‌ను గుర్తించి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధికి సహకరించార్ను' అని కేంద్ర సహాయ మంత్రి పెమ్మసాని చంద్రశేఖర్ గుర్తు చేసుకున్నారు.

సుపరిపాలన, ఇతర నిర్ణయాలతో దేశ చరిత్రను తిరగ రాసిన ధీరుడు వాజ్‌పేయ్ అని, ఆయన స్ఫూర్తితోనే ప్రధాని మోదీ దేశాన్ని ముందుకు తీసు కెళ్తున్నారని రాష్ట్ర వైద్యారోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ అన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు కూడా అదే దారిలో నడుస్తూ రాష్ట్రాన్ని అభివృద్ధి చేస్తున్నారు. వాజ్‌పేయి, చంద్రబాబు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి చేస్తే.. మోదీ, చంద్రబాబు, పవన్ కల్యాణ్ కలిసి ఇప్పుడు రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్తున్నారు.

'దేశ రాజకీయచిత్రంలో అజాత శత్రువు, దేశంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలకు ఆద్యుడు వాజ్‌పేయ్ స్వర్ణ చతుర్భుజి, అంత్యోదయ, మౌలిక సదుపాయాల కల్పన ద్వారా దేశ దిశను మార్చారు. ఆయన స్ఫూర్తితో ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు సుపరిపాలన అందిస్తున్నారు' అని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ అన్నారు.

లోక్‌సభ సభ్యుడు సీఎం రమేష్, రాజ్యసభ సభ్యులు ఆర్. కృష్ణయ్య, పాకా వెంకట సత్యనారాయణ, మంత్రి పి.నారాయణ, ఎమ్మెల్సీ సోము వీర్రాజు, ఎమ్మెల్యేలు తెనాలి శ్రావణ్ కుమార్, ఆదినారాయణ రెడ్డి, రామాంజనేయులు, భాజపా రాష్ట్ర సంఘటన ప్రధాన కార్యదర్శి మధుకర్, బీజేపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శులు నాగోతు రమేష్‌నాయుడు, సన్నా రెడ్డి దయాకర్‌రెడ్డి, మట్టాప్రసాద్, సాలిగ్రామ లక్ష్మీ ప్రసన్న, ముఖ్య అధికార ప్రతినిధి వల్లూరి జయప్ర కాశ్, ప్రోగ్రాం కోఆర్డినేటర్ పాతూరి నాగభూషణం తదితరులు కార్యక్రమానికి హాజరయ్యారు.



**తురగా నాగభూషణం**

సీనియర్ జర్నలిస్ట్



నేను పూర్తిగా అజ్ఞానిగా ఉన్నప్పుడు... మదమెక్కిన ఏనుగులా నన్ను నేను సర్వజ్ఞునిగా భావించేవాడిని. కానీ జ్ఞానులైన వారి అనుగ్రహం చేత ఏదో కొంచెం తెలుసుకోగానే.. నేను వట్టి మూర్ఖుడిని అని అర్థమైంది. దానివల్లనే జ్వరం దిగిపోయినట్లుగా నాలో ఉన్న సర్వజ్ఞత అనే మదం కూడా దిగిపోయింది... అని నీతిశతకం 8వ శ్లోకం చెబుతోంది. పూర్ణ సర్వజ్ఞుడు ఈశ్వరుడొక్కడే. ఈశ్వర సత్త మాత్రమే అన్నింటికంటే ముందున్నది.

# అజ్ఞాని - సర్వజ్ఞుడు

కోపర్నికస్ కాలానికి సూర్యమండలానికి సంబంధించి అనేక అనుమానాలు ఉండేవి. లారియస్ పరిశోధనల్లో వాటి అస్తిత్వాలు నిరూపితమైనాయి. ఈ రకంగానే సర్వజ్ఞానంలోని అనుమానాలు కూడా సరైనవే అని కాలంలో తెలుస్తుంది.

'దృశ్యం ద్వారా ద్రష్టకు సంబంధించిన జ్ఞానాన్ని పొందవచ్చు' అని ఏంగెల్స్ చెప్పిన ఉదాహరణను ఈ సందర్భంలో చెప్పడం సరైనది కాదు. అంతదాకా ఎందుకు? మన రుషుల జ్ఞానం నేటికాలానికంటే చాలా ముందు ఉంది. వారు తమ పరిశోధనల్లో చెప్పిన దూరము–దగ్గరితనం, లోకం- పరలోకం, అస్త్రం -శస్త్రం, విమానం మొదలైన విజ్ఞానం దాకా కూడా నేటితరం వైజ్ఞానికులు ఇప్పటివరకూ చేరుకోలేదు. అంతటి రుషులు కూడా తాము సర్వజ్ఞులమని ఎప్పుడూ ప్రకటించుకోలేదు.

బ్రిటన్‌కి చెందిన ప్రసిద్ధ వైజ్ఞానికుడు, ప్రొఫెసర్ లోకా ఇలా చెప్పాడు. 'నా అభిప్రాయంలో ఈ యుగానికి సంబంధించిన అతిపెద్ద ఆవిష్కరణ ఏమిటంటే... మనం ఏ వస్తువునూ దేనినుంచి అది ఉత్పన్నం అవుతోందో... మూల వస్తువుకు, దీనికి కలిగిన సంబంధాన్ని మనం కొద్దిగా కూడా తెలుసుకోలేం అని.' ప్రసిద్ధ వైజ్ఞానికుడైన కేల్డర్ బ్రిటన్ లోని వైజ్ఞానిక వికాస సంఘ సమావేశంలో ఇదే అభిప్రాయాన్ని వేరేవిధంగా చెప్పాడు. సోక్రటీసుది కూడా ఇదే మార్గం.

ఆధ్యాత్మికవాదులకు ఇప్పటికి కూడా ఒక సవాల్ ఉంది. సంపూర్ణజ్ఞానం పొందడం సంగతి పక్కన పెడదాం. కనీసం దానిలోని లేశమాత్రమైనా మానవుడు పొందే అవకాశం ఉందా? వాస్తవానికి సత్త్వగుణ శుద్ధత చేత విశేషజ్ఞానం లభిస్తుంది. ఉపాసన లేదా యోగం ద్వారా ఎంతటి సాత్త్వికత పెంచుకోగలిగితే... అంతగా జ్ఞానం పెరుగుతూ ఉంటుంది. సర్వాతిశాయి అయిన సత్త్వబుద్ధి ఈశ్వరుడిది మాత్రమే. అందువల్ల పూర్ణ సర్వజ్ఞుడు ఆయనే. ఇతరులలో కల్పనామాత్రంగా సర్వజ్ఞత కనిపిస్తుంది. నిజానికి సర్వజ్ఞత అనేది లేనే లేదు.

ఇదే విధంగా గతము, మనసులను ప్రాథమికంగా స్వీకరించి భౌతికవాదులు కల్పించిన సిద్ధాంతమంతా భ్రమతో కూడినదే. నిజానికి గతం కంటే ముందుగా అత్యంతమూ ఆబాధ్యము, స్వప్రకాశము అయిన సత్ అస్తిత్వాన్ని నిరూపించడమే సిద్ధాంతం అయి ఉన్నది. దానినే భౌతికవాదులు తమ భ్రమచేత మనసు అని చెబుతుంటారు.

మనసునైతే అద్వైత వేదాంతులు కూడా భౌతికమనే పరిగణిస్తారు. అట్టి మనసును ప్రమాణానికి అధీనమైన ప్రమేయం ద్వారా సిద్ధపరుచుకోవచ్చు. బోధాధీనమైన బోధ్యము ద్వారా, వాటి కార్యవ్యవహారాల ద్వారా సిద్ధం చేసుకోవచ్చు. సత్త లేదా బోధ లేకుండా వస్తువులూ అస్తిత్వ హీనమయ్యే కారణంగా 'అసత్'నందే ఆగిపోతాయి. మళ్లీ ఈ తత్త్వరూపమైన బోధ ముందుగా గడిచిపోయిన కాలంకంటే ముందరిది. మట్టి లేకుండా కుండ రూపొందనే రూపొందదు. కుండకంటే వేరుగా మట్టి ఉండనే ఉంది. కుండ పగిలి ముక్కలైతే మట్టిలో కలిసిపోతుంది. అటువంటప్పుడు మట్టి ముందుగా ఉందా? కుండ నుంచి మట్టి పుట్టిందా? అంటే ఏమని సమాధానం చెప్పగలం? కుండగా ఉండక ముందు కూడా మట్టికి రూపాంతరం చెందే గుణం ఉంది. అలాగే అస్తిత్వం అనేది ఒక వస్తువులోనే ఉంటుందనుకోవడం సరికాదు. వేరొక వస్తువులా మారి ఉండవచ్చు. ఈ ఘటాన్ని గురించిన ఘటబుద్ధి అనేది ఘటం రూపం మార్చుకున్నప్పుడు కూడా తోస్తుంది. అయితే పటాన్ని (వస్త్రాన్ని) చూస్తున్నప్పుడు ఘటబుద్ధి ఏర్పడదు. అదే సద్బుద్ధి అందరిలోనూ అనువృత్తమవుతూనే ఉంటుంది.

భూతకాలం అనగానే గడిచిపోయిన కాలం పరస్పరం వ్యావృత్తం అవుతుంది. కానీ 'సత్' అనేది సర్వత్ర అవ్యావృత్తమైనది. అందువల్ల వ్యావృత్తమైన పుష్పాల నుంచి అనువృత్తమైన దారాన్ని హారానికి మునుముందుగా గుర్తించాలి. అదే విధంగా వ్యావృత్త లక్షణం కలిగిన గతకాలం కంటే ముందుగా అన్నింటిలోనూ అనువృత్తమయ్యే 'సత్' లేదా తత్స్వరూపమే అయిన బోధను కూడా గుర్తించడం అనివార్యం.

ఏ ప్రయోగమైనా, ప్రయోక్త అయినా ప్రయోగఫలం అయినా స్వప్రకాశం కలిగిన సత్తకంటే వేరుగా ఉండనే ఉండవు. అయినప్పటికీ బోధనే అన్నింటికంటే ముందుగా ఉన్నదానినిగా భావించాలి అని చెప్పడం సర్వథా నిరాధారం అయినది.

వాస్తవానికి ఏ విధంగా అయితే ఘటమునందు మట్టి ఉండడం సామాన్య ధర్మం అయి ఉన్నదో... కుండరూపంలో అది ఎలా లభ్యమవుతుందో... అలాగే కిరీటాలు, హారాలలో అనుస్యూతంగా సువర్ణం సామాన్యంగా ఉంటూ ఆభరణాల వంటి రూపాల్లో లభ్యమవుతోంది. సరిగ్గా అలాగే ఈ ప్రపంచం రూపంలో 'సత్' సామాన్యంగా ఉంటుంది. అట్టి విశేషమే తిరిగి మనకీ ప్రపంచం రూపంలో ఉపలబ్ధం అవుతూ ఉంటుంది. అందువల్ల 'సత్' ఒక్కటే అన్నింటికంటే ముందు ఉన్నది.

**(వచ్చేవారం... గ్రీకుల రాజనీతి)**

**హిందీమూలం : కరపాత్రీ స్వామి**

**అనువక్త : నేతి సూర్యనారాయణశర్మ**

# ఒక ఫోటో, ఒక వ్యాఖ్య.. ఓ కలకలం...



నిద్ర లేచినది మొదలు ఆర్‌ఎస్ఎస్‌నీ, బీజేపీనీ పడతిట్టేవాళ్లు కోకొల్లలు. అలా అని వాళ్లకి వాస్తవాలు తెలియక పోలేదు. ఉదాహరణకి కాంగ్రెస్ ప్రముఖుడు దిగ్విజయ్‌సింగ్ లేదా దిగ్గీరాజా. ఈయనది పార్టీలో రాజగురు స్థానం. రాహుల్ గాంధీకి ఈయనే రాజగురువు అని చెబుతారు. ఆయన డిసెంబర్ 27న తన ఎక్స్ ఖాతాలో ఒక ఫోటో పెట్టారు. అది బీజేపీ వారి గ్రూప్ ఫోటో, 1990లో శంకర్‌సింహ్ వాఘేలా గుజరాత్ ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారోత్సవం నాటిది. ఈ ఫోటో చూసి కాంగ్రెస్ అధినాయకత్వం చాలా తెలుసుకోవాలని దిగ్గీరాజా అభిప్రాయపడ్డారు. ఇదే 140 ఏళ్ల పార్టీలో కాస్త సందడి తెచ్చింది.

ఎల్‌కే ఆడ్వాణీ, వారి సతీమణి కమలా ఆడ్వాణీ, ప్రమోద్ మహాజన్, మహాజన్ కుమార్తె, ప్రస్తుత ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ వంటి వారంతా కుర్చీలలో కూర్చున్నారు. నేల మీద, ఆడ్వానీ పాదల దగ్గర కూర్చుని ఉన్నారు, నల్లగడ్డంతో ఒక యువ కార్యకర్త. ఆయన నరేంద్ర మోదీ. ఆ నలుపు తెలుపు ఫోటోనే దిగ్గీరాజా తన ఎక్స్ ఖాతాలో పోస్టు చేసి, దానితో పాటు ఒక సందేశం పంపారు. అది కాంగ్రెస్ అధిష్టానం కోసమే. బీజేపీ-ఆర్ఎస్ఎస్ బలమైన సంస్థలని వ్యాఖ్యానించారు. ఆ పరివారంలో ఒక సామాన్య కింది స్థాయి కార్యకర్త, ఒకప్పుడు వినయంగా నేల మీద కూర్చున్న వ్యక్తి ముఖ్య మంత్రిగా, ఆపై దేశ ప్రధానిగా ఎలా ఎదగగలిగారో ఈ ఫోటో చూపిస్తుంది అని నిజం చెప్పేశారు. కోరా సైట్‌లో కనిపించిన ఈ ఫోటో నన్ను బాగా ఆకర్షించింది. కింది స్థాయి సాధారణ కార్యకర్త, నేతల పాదాల దగ్గర కూర్చున్న కార్యకర్త ముఖ్యమంత్రి అయ్యారు, ఆపై దేశ ప్రధాని కూడా అయ్యారు. ఇదే ఆ సంస్థ వ్యవస్థాగత బలం అని మెచ్చేసుకున్నారు. ఈ వ్యాఖ్యను ఎలా ముగించారని! జై సియారామ్ అంటూ ముగించారు మరి!

ఈ ఫోటో పెట్టి, దానికి నా వ్యాఖ్య జోడించా నంటే, ఆర్ఎస్ఎస్-బీజేపీలని శ్లాఘించానంటే వేరుగా అర్థం చేసుకోవలసిన అవసరం లేదు. తాను, తన పార్టీ ఇప్పటికీ ఆర్ఎస్ఎస్- బీజేపీలకి బద్ధ వ్యతిరేకులమే అని దిగ్గీరాజా తెగేసి చెప్పారు. మరి ఈ ఫోటోను పోస్ట్ చేయడం వెనుక లక్ష్యం? రాహుల్ గాంధీ పనితీరు, అధిష్ఠానం గమనించవలసిన అంశాలు చాలా ఉన్నాయని గుర్తు చేయడమేనని అంటున్నారు పరిశీలకులు. ఎందుకంటే దిగ్గీరాజా ఎక్స్ ఖాతాదారులలో ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే, రాహుల్, ప్రియాంకా గాంధీ వాద్రా కూడా ఉన్నారట. ఈ వార్తలో ప్రస్తావించకున్నా, సోనియా గాంధీ కూడా ఆ ఖాతాదారులలో ఉండే ఉంటారు. నిజానికి ఈ ఫోటో చూసి తరించాల్సింది సోనియానే.

ఈ ఫోటో పెట్టడానికి వారం ముందే దిగ్విజయ్ ఒక పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌లో అంతర్గత సంస్కరణల అవసరం కొండంత ఉంది. పార్టీ వ్యవహారాలను రాహుల్ ఇంకా శ్రద్ధగా చూసుకోవడం మరీ మరీ అవసరం అన్నదే ఆ పిలుపు సారాంశం. డిసెంబర్ 19న ఆయన కాంగ్రెస్ మరింత ప్రజా ప్రయోజనం కోసం, వికేంద్రీకరణతో పని చేయాలి అని కూడా పిలుపునిచ్చారు. ఇంతకాలం నుంచి ఆ పార్టీలో ఉంటున్నారు కాబట్టి, అక్కడ ఏది సాధ్యమో, ఏదీ కాదో ఆయనకి తెలియకుండా ఉంటుందా? అందుకే, (రాహుల్) గాంధీని ఒప్పించడం అంత సులభమేమీ కాదనుకోండి అంటూ ముక్తాయించారు. ఇదీ అసలు రహస్యం. రాహుల్ జీ! మీరు సామా జిక ఆర్థిక అంశాల మీద సరైన పంథాలోనే వెళు తున్నారు. అందులో మీకు నూటికి నూరు మార్కులూ పడిపోతాయి. కానీ కాస్త భారత జాతీయ కాంగ్రెస్ అంతర్గత వ్యవహారాలు కూడా పట్టించుకోవాలి కదా? అని హితవు పలికారు దిగ్విజయ్. వికేంద్రీకరణ అవసరం ఉంది. ప్రజలకు చేరువగా వెళ్లాలి. అయినా ఈ విషయం గురించి మిమ్మల్ని ఒప్పించడం అంత సులభమేమీ కాదు అన్నారు.

ఇలాంటి ఫోటో పెట్టి, ఇలాంటి వ్యాఖ్య రాస్తే బీజేపీ ఆడుకోకుండా ఉంటుందా? సింగ్ వ్యాఖ్య కాంగ్రెస్ నిరంకుశ, అప్రజాస్వామిక నాయకత్వం గురించి వెల్లడిస్తున్నదని బీజేపీ అధికార ప్రతినిధి సీఆర్ కేశవన్ అన్నారు. వాస్తవం అనే ఈ బాంబు గురించి రాహుల్ గాంధీ ప్రతిస్పందించగలరా అని ఆయన సవాలు కూడా విసిరారు. కాంగ్రెస్ ప్రథమ కుటుంబం పార్టీని ఎంత నిర్దయగా నడుపుతున్నదో సింగ్ పోస్ట్‌తో బట్టబయలయిందని అన్నారు. ఇంకొందరు బీజేపీ నాయకులకు కొన్నేళ్ల క్రితం అమెరికా మాజీ అధ్యక్షుడు బరాక్ ఒబామా తన పుస్తకంలో చేసిన వ్యాఖ్యలు గుర్తుకొచ్చాయి. ఆ పుస్తకంలో ఒబామా రాహుల్‌ను ఉద్దేశించి, నాయకత్వానికి పనికొచ్చే ఒక్క లక్షణం కూడా లేదని రాయలేదా?!

మొత్తానికి దిగ్గీరాజా ఫోటో, వ్యాఖ్య కాంగ్రెస్ పార్టీకి చిన్నపాటిదే అయినా ఓ కుదుపునిచ్చాయి. మాణిక్కం ఠాకూర్ వంటి నెహ్రూ-గాంధీ కుటుంబ భజనపరులు దిగ్గీరాజాని దుమ్మెత్తిపోశారు. దిగ్గీరాజా గురుస్థానం కోల్పోయే అవకాశం ఏమైనా ఉన్నదో ఏమో, ఆ స్థానం ఇక తనదే అయినట్టు మాణిక్కం ఇంకో మాట అన్నారు. అల్ కాయిదా, ఆర్ఎస్ఎస్ విద్వేషాన్ని పెంచుతాయి, వాటి నుంచి మేమేమీ నేర్చుకోనక్కరలేదు అన్నారు. అయితే శశి థరూర్ మాత్రం, దిగ్విజయ్‌కి తన మాటలు తాను చెప్పగల సత్తా ఉందని, కాంగ్రెస్‌కు కూడా క్రమశిక్షణ అవసరమని ఇంకాస్త ఆజ్యం పోసిన తీరులో వ్యాఖ్యా నించారు. భారతదేశంలో రాజకీయ సమీకరణాల తీరుతెన్నులు, సామాజిక మాధ్యమాలను కాంగ్రెస్ నాయకత్వ మార్పు గురించి ఆ పార్టీలో జరుగుతున్న చర్చకు దిగ్గీరాజా వ్యాఖ్యలు ఇంకాస్త ఆజ్యం పోశా యని కొందరు అంటున్నారు. అలాగే వ్యవస్థీకృతంగా రాజకీయాలను నడపడంలో బీజేపీ నైపుణ్యం గురించి ఇది తెలియచేస్తున్నదని ఇంకొందరు అభిప్రాయ పడ్డారు. జైసియారామ్!

**- జాగృతి డెస్క్**

వర్తక బిడారు రాత్రివేళ అడవి మధ్యలో ఆగిపోయింది. ఆ చిమ్మచీకటిలో ఎక్కడినుండి వచ్చిపడ్డారో దారిదోపిడీగాళ్లు..ఓ యాభైమంది ఉంటారనుకుంటా.. వచ్చి మా బిడారుపై పడేవరకు ఎవ్వరూ చూడలేదు.వాళ్లు రావడం రావడమే కత్తులు బల్లెలతో వచ్చి మాపై దాడి చేశారు. మా నాన్న మెరుపువేగంతో ఆ చీకట్లో నన్ను గుంజుకుని లాక్కొని అడవిలోకి పరుగులు పెట్టాడు. వణిజులందరూ ఆ దోపిడీ ముఠాను గుర్తించడంతో అలాగే బళ్లను వదిలేసి అడవుల్లోకి పరుగులు పెట్టి ప్రాణాలు కాపాడుకున్నారు. ఒకరిద్దరి హాహాకారాలు నాకు వినబడ్డాయి. వాళ్లు దొరికిన వాళ్లను నిర్దాక్షిణ్యంగా చంపేస్తారని మా నాన్న నాకు చెప్పాడు. అలాగే ఆ రాత్రి వాళ్లు ఇద్దరిని చంపేశారు. ఎడ్లబళ్లను లాక్కుని పోయారు. సరుకులు అన్ని దోచుకున్నారు.



ఎవరు వాళ్లు అని మా నాన్నను అడిగాను. వాళ్లు దోపిడీ దొంగలని.. నిజానికి వాళ్లు ఆయా చుట్టుప్రక్కల గ్రామవాసులేనని.. ఏదో చిన్నతప్పు దొరికితే చాలు.. ఎవరో గ్రామ న్యాయస్థానానికి ఫిర్యాదు చేస్తారని,..వెంటనే గ్రామ సమయశెట్టిలు సాధారణంగా గ్రామ బహిష్కరణ విధిస్తారని.. వాళ్లు దూరంగా పోలేక.. ఆ చుట్టు ప్రక్కల అడవుల్లో ఉంటూ ఇలా బిడారులపై పడి దోచుకుంటారని.. వణిజులను, పెరికలను నిర్దాక్షిణ్యంగా చంపి వేస్తారని.. వాళ్ల ఆగ్రహానికి దుర్మార్గానికి కారణం ఎవరు? అంటే గ్రామ పెద్దలేనని నాన్న చెప్పాడు. అప్పటి నుంచి ఇలా గ్రామ బహిష్కరణ చేసే గ్రామపెద్దలపై నా ఆగ్రహం అలా స్థిరపడిపోయింది.

ఆ రాత్రి ఆ చీకటిలో ఆ అడవిలో బిక్కు బిక్కు మంటూ గడిపి మరునాడు చావు తప్పి కన్నులొట్ట పోయినట్లు మిగిలిన ఏవో నాలుగైదు పెరిక సంచులతో పెంటకు చేరాము. అక్కడ అప్పటికే అమ్మకాలకు ఏర్పాట్లు చేసిన అధికారులు అమ్మకాలకు ముందు చెల్లించవలసిన పన్నులు చెల్లించవలసినదేనని ఖరాఖండిగా చెప్పారు.

'మిమ్మల్ని దారిదోపిడి గాళ్లు దోచుకున్నందుకు మా సానుభూతి ఉంది కానీ మేము మా కర్తవ్యం నిర్వహించవలసిందే కాబట్టి మీరు పన్నులు సుంకాలు చెల్లించవలసిందే మేము వసూలు చేయవలసిందే..' అన్నారు. పెద్ద గొడవయ్యింది. నిత్యావసర వస్తువులు కొనుక్కోవడానికి వచ్చిన గ్రామస్తులు కూడా మాపై సానుభూతి చూపడమే కాదు ఆ సుంకాల వసూలుగాళ్లతో వాదనకు దిగారు.

ఈ సంఘటన మొత్తం నాపై తీవ్రం ప్రభావం చూపింది.

ఆ బాటలు అలా ఎందుకు ఉన్నాయి..! ఉన్నాయి సరే..!! వాటిని బాగుచేసేవారు ఎవ్వరు?ఆ బాటలకిరు పక్కలా దట్టమైన అడవులు ఉండడం వల్లనే ఆ దోపిడీ వర్గాలు మనుషులను నిర్దాక్షిణ్యంగా చంపివేసి దోచుకుంటున్నాయి. వాళ్లను కట్టడిచేసేవారు ఎవరు..? వణిజులు కాపలాగా పెట్టుకుని బిడారు వెంట తీసుకువచ్చే ముమ్మూరు దండు బృందాలు ఉన్నాయని.. వాళ్లకు చెల్లించడానికి తమకు లాభాలు తక్కువ అని సెట్టిలు వాపోతున్నారు. మా ప్రాణాలకు, మా ఎడ్ల ప్రాణాలకు రక్షణ లేదని మా నాన్న లాంటి పెరికెలు ఏడుస్తున్నారు.

ఈ నా చిన్ననాటి దుర్ఘటన నాపై తీవ్రప్రభావాన్ని చూపింది. నేను ఎదుగుతున్నకొద్దీ సమాజంలో దైనందినంలో జరుగుతున్న ఇలాంటి సంఘటనలు పరిశీలనగా చూడడానికి.. నాకొక సామాజిక దృక్పథం ఏర్పడడానికి ఈ సంఘటన కారణం."

మొత్తం ఆసక్తిగా విన్న చక్రవర్తి "నీపై మరణశిక్షలు, రాజ్య బహిష్కరణలు.. ఉన్నాయని విన్నాను. వాటి వివరాలు చెబితే పెద్దలు వింటారు" అన్నాడు.

"నాపై పాతిక రాజ్యాలలో రాజ్య బహిష్కరణ విధించారు. పదిమంది మహారాజులు నాకు ఉరిశిక్ష విధించారు.."

"ఎందుకు.. కేవలం వణిజుల్ని దోచుకోవడం వల్లనేనా?"

"ప్రధానంగా నాపై మహారాజులకు ఫిర్యాదు చేసిన వాళ్లు వణిజులే కాని.. ఇతరులు కూడా ఉన్నారు. అందులో అత్యంత బలవమైనవర్గం పండితవర్గం. అందులోనూ మతమూఢత్వం. చదువుతున్న మంత్రానికి అర్థం ఏమిటి అని అడిగితే చాలు గ్రామ బహిష్కరణ విధించే మహాజనులు చేసే ఫిర్యాదులు కూడా బోలెడు మహారాజా! ప్రతి గ్రామంలోని ప్రధాన రైతువర్గాలు ఈ పండితుల అభిప్రాయాలు, సలహాలు, సూచనల మేరకు మసలుకుంటాయి. ఇంతవరకు నాకు పేచీ లేదు. కాని ఇందులో కొందరు భూత ప్రేత పిశాచాలను పూజించే, ఆరాధించే వారుంరు. వారు ఈ అగ్ర శూద్రులను పీడించి భయపెట్టి ఆధిపత్యం నెరపుతూ ఉంటారు. వీళ్ల వల్ల అమాయకులైన గ్రామీణులు.. ముఖ్యంగా మహిళలు దారుణ హత్యల పాలవుతున్నారు.

మరో ఉదంతం చెబుతాను. హరిణపురం గ్రామం.

అర్థరాత్రి అమావాస్య కూడా. కన్ను పొడు చుకున్నా ఏమీ కనపడటం లేదు. ఊరిలోని ఇళ్ల వివరాలు తెలిసిన వారు మిణుగురు పురుగుల వెలుగులో సైతం అక్కడి నివాసాలు గుర్తించగలరు.

ఓ ఆజానుబాహుడు నల్లని పెద్దగుడ్డ భుజాల మీదుగా తిప్పి ముఖం కనిపించకుండా కప్పుకొని అక్కడికి చేరుకున్నాడు. ప్రతి గ్రామానికి ఓ గ్రామ దేవతగుడి తప్పకుండా ఉంటుంది. శైవవైష్ణవుల మధ్య పచ్చగడ్డి వేస్తే భగ్గుమంటుంది కాబట్టి మతాలకు సంబంధించి ఏదో ఒక్క గుడి

# గణపతిదేవుడు

## ఏకైక తెలుగు చక్రవర్తి



17

**'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన**

మాత్రమే ఉంటుంది. ప్రతి గ్రామాన్ని ఆవరించుకుని భూత ప్రేత పిశాచాలున్నాయని అందరూ ఏకగ్రీవంగా నమ్ముతారు. గ్రామదేవత లేదా ఆమె సోదరుడు పోతురాజు, వాటిని ఊరి మీదికి రాకుండా అడ్డుకుంటాడని నమ్ముతారు. అంతేకాదు శివుడే ఆ భూతాప్రేతాలను తరిమికొట్టి మనల్ని కాపాడు తున్నాడని కూడా.. నమ్ముతారు.

రోలదేవుడు అనే పండిత గ్రామస్తుడు ఆ చుట్టు ప్రక్కల గ్రామాలలో బాగా పేరు ప్రఖ్యాతులు గడించినవాడు. ఆయన పేరు చెబితే చాలు దగ్గరలోని పాతిక గ్రామాల ప్రజలు భయంతోనో భక్తితోనో లెంపలు వేసుకుంటారు. ఆయన చెప్పింది చెప్పినట్లుగా నూటికి నూరు శాతం నమ్ముతారు. ఆయన తన పూజలతో తన కబంధహస్తాలతో భూతప్రేతాలను బంధించి ఉంచడం వల్లనే ఈ పాతిక గ్రామాలు సుభిక్షంగా ఉన్నాయని ఆ గ్రామాల ప్రజలు గాఢంగా ఏకగ్రీవంగా నమ్ముతారు.

ప్రస్తుతం ఆ హరిణపురం గ్రామంలో సదరు రోలదేవుడి ఇంటిముందు నిలబడి ఉన్నాడా ఆజానుబాహుడు. ఆ తర్వాత ఏమి జరిగిందో ఏమో.. తెల్లగా తెల్లారి వీధులను, ఎదురొచ్చే మనుష్యులను గుర్తించే సమయానికి ఆ రోలదేవుడి ఇంటి ముందు దృశ్యం చూసిన గ్రామవాసులు పిచ్చి కేకలు పెట్టారు.

ఆ కేకలకు మరి కొందరు అక్కడికి చేరారు. అందరూ అక్కడున్న దృశ్యం చూసి గుండెలులు బాదుకుంటూ ఏడవడం మొదలెట్టారు.

ఆ దృశ్యం ఏవిటంటే సదరు రోలదేవుడు ఆయన ఇంటిముందున్న చెట్టుకు చేతులు విరిచికట్టి ఉన్నాడు. చెట్టు చుట్టూ ఎండుకట్టెలు, ముళ్ల కంపలు వేసి ఉన్నాయి. దాని ముందున్న రాయిపై తాపీగా ఆకుచుట్ట కాల్చుతూ కూర్చుని ఉన్నాడు రాత్రి అక్కడికి వచ్చిన ఆజానుబాహుడు.

వెలుగు పెరిగేకొద్దీ ఆ ఆజానుబాహుడిని కొందరు గ్రామస్తులు గుర్తించసాగారు.

అప్పుడాయన నోట్లోంచి ఆకుచుట్ట తీసి చెప్పాడు, "నేనే! మీరు అనుకుంటున్న డిండిమనాయడిని..

అందరూ ఆశ్చర్యపోతూ డిండిమకు చేతులెత్తి నమస్కరించారు. తన మాటలకు డిండిమ కొనసాగించాడు.

"ఈ రోలదేవుడిని నేను మంటల్లో వేసి కాల్చేయబోతున్నాను. వీడు అమాయక మహిళలను దెయ్యం పట్టింది అంటూ వేపాకులతో కొట్టి కొట్టి చంపడంలో ఆరితేరాడు. ఈ ఊరి స్త్రీలకు దెయ్యం పట్టలేదు. వీడే పట్టాడు. వీడే అసలు సిసలు దెయ్యం. వీడికి నేను పలుమార్లు చెప్పాను. ఆ దుర్మార్గం మానెయ్యమని. వినలేదు చెప్పి చెప్పి విసుగొచ్చింది. మీ ఊరికి పట్టిన ఈ దెయ్యాన్ని వదిలించ బోతున్నాను.."

చెబుతూనే కాలుస్తున్న చుట్టతో ఆ ఎండు కట్టెలకు మంట పెట్టాడు. రాత్రి డిండిమ తలుపు తట్టినప్పటి నుండి ఏడుస్తూనే ఉన్న రోలదేవుడు పిచ్చికేకలు పెట్టసాగాడు. రక్షించమంటూ గ్రామస్తులను వేడుకోసాగాడు. అప్పటి వరకూ అతడిని దేవుడుగా కొలిచిన గ్రామస్తుల భక్తీ గౌరవాలు ఈ డిండిమ ముందు చిన్నబోయాయి. నాకు ఏ రాజ్యంలోనయినా సాధారణ ప్రజల్లో అంతటి అభిమాన గౌరవాలు ఉన్నాయి. వేదమూర్తులయిన మా పండితులను అవమానిస్తావా ?అంటూ ఆ మహారాజు నాకు మరణ దండన విధించాడు ప్రభూ.."

ముగించాడు డిండిమ.

డిండిమ చెబుతున్న అంశాల పట్ల గణపతిదేవుడు తనకు కలిగిన ఆశ్చర్యాన్ని ఎవ్వరూ గుర్తించకుండా దాచుకుంటూ సభికుల ముఖాలలో తేజరిల్లుతున్న భావాలను చదవసాగాడు. అందరికి తినుబండారాలు, మంచినీళ్లు, చెరకు పానీయాలు అందిస్తున్న పరిచారికలు, దౌవారికులు సైతం అబ్బురంగా వింటున్నారు. ఇక పండితులు, యుద్ధవీరుల ఆశ్చర్యం సరేసరి.

ఇలా రాజాస్థానాలలో మాట్లాడినవారు, ఇలా అచ్చమైన ప్రజల సమస్యలను తానుగా అనుభవించి మహారాజు ముందు స్పష్టంగా విప్పి చెప్పినవారు.. ఒక్కడు.. ఒక్కడిని కూడా వాళ్లెప్పుడూ చూడలేదు.

ముఖ్యంగా పండిత వర్గాన్ని. భూత ప్రేతాలను నియంత్రించి, దెయ్యాలను పారద్రోలే పండితులకు అన్ని రాజ్యాలలో ఎనలేని గౌరవం. వాళ్లకు చిన్నపాటి శిక్ష వేయడానికి మహారాజులు కూడా జంకుతారు. అలాంటి దెయ్యాలను పారద్రోలే మహిమలున్న రోలదేవుడిని ఆ గ్రామ ప్రజలముందు మంటల్లో తోసి చంపినవాడట .. ఈతగాడు.. అమ్మో!! అందరికి ఊహించనలవి కానిది.

'ఇలాంటి వాడినే రాజ్యద్రోహి అంటారు. వీడిని ఇక్కడికిక్కడే నరికి పారెయ్యాలి. వీడి తలను వీధులలో ఊరేగించాలి..' అనుకుంటున్నారు సైనిక వీరులు. 'వీడు మాకు చేసిన,చేస్తున్న ద్రోహం ఇంతా అంతా కాదు. వీడిని మహారాజు తప్పక శిక్షిస్తాడు..' అనుకుంటున్నారు వణిజశెట్టిలు.

'ఇవన్నీ మనకు తెలిసినవే. అయితే గ్రామస్థాయి అధికారులు, సమయ సెట్టిలు, పండితులు చేసే ప్రతి పని రాజధాని స్థాయి అధికారులమైన మాకు తెలియదు కదా.. అయినా అవన్నీ స్థానిక సమయాల వారి బాధ్యత కదా..' అనుకుంటున్నారు నియోగులు, అమాత్యులు.

అంతిమంగాఅడిగాడు డిండిమ..

"ఒక్క చిన్న ప్రశ్న మహారాజా! రాజులకు.. ఈ అధికార వ్యవస్థ నిర్వాహణకు, ఇన్ని విభాగాలకు సొమ్ము ఎక్కడి నుండి వస్తోంది? వారి ఆదాయ మార్గం ఏవిటి? ఈ కోటలు, ఈ ప్రాసాదాలు, ఈ రత్నఖచిత సింహాసనాలు, ఈ మహా భవంతులు, కిరీటాలు, ఆ బంగారు నగా నట్రా, ఆ పట్టు చీనీ చీనాంబరాలు, ఈ పరిచారికలు, ప్రతి క్షణం కంటికి రెప్పవెయ్యకుండా మీకు కాపలా కాసే ఈ మహాయోధులు, మీ కోసం.. అంటే మీ రాచరికం కోసం అను నిత్యం ప్రాణాలు వదలడానికి సిద్ధపడుతున్న ఈ సామంత మండలేశ్వరులు మీకు



మత్తి భానుమూర్తి

ఎలా సంప్రాప్తమయ్యారు?

అన్నింటికీ మూలం మీరు వసూలు చేస్తున్న సొమ్ము!! అవును కదా.. ఆ సొమ్ము ఎలా వస్తోంది? కేవలం ప్రజలపై విధించే పన్నుల ద్వారా.. మీరు మీ అనుచరగణం పేద, ధనిక ప్రజల ముక్కుపిండి వసూలు చేసి మీ ధనాగారాన్ని నింపుతున్నారు..”

కాకతీయ రాజ్య భాండాగారాధిపతి వసుదేవ పాలుడు ఒక్క పెట్టున అరిచాడు.

“తప్పు. పన్నుల సొమ్ము, ప్రథమంగా గ్రామ సమయానికి, స్థల సమయానికి, విషయ సమయానికి ఇంత.. ఇంత..చొప్పున మినహాయించుకుని ఆఖరున కోటలోని ధనాగారానికి చేరుతుంది. మహారాజావారి వాటా అందులో కేవలం ఆరవవంతు మాత్రమే. పన్నుల రూపంలో వసూలయ్యే సొమ్మంతా మహారాజు గారే తీసుకుంటున్నట్లు పేలడం అవివేకం. అందుకు నీకు..” రెచ్చిపోతున్నారు.

మహారాజును దైవస్వరూపుడుగా కొలిచే భక్తవర్గానికి అతడు అలా రెచ్చిపోవడం కత్తి దూయడం మహదానందాన్ని కలిగించింది. కాని డిండిమ ఇలాంటివి తనకు మామూలే అన్నట్లు నిమ్మకు నీరెత్తినట్లు మౌనాన్ని ఆశ్రయించగా,వసుదేవపాలుడిని ఆపమన్నట్లు గణపతిదేవుడు చేయెత్తాడు.

లిప్తకాలంలో సభ మొత్తం మౌనమై పోయింది.

“డిండిమా! నీ పై ఎన్నిరాజ్యాలలో ఏయే అభియోగాలున్నాయి?” అన్నాడు.

“ఈ అనుమకొండ చుట్టుప్రక్కల.. అంటే ఈ పీఠభూమి ప్రాంతంలో చిన్నా పెద్ద కలిపి నలభై రెండు రాజ్యాలున్నాయి మహారాజా. అందులో దాదాపు అన్ని రాజ్యాలలో నాపై అభియోగాలున్నాయి. కొందరు మరణశిక్ష విధించా రు. కొందరు యావజ్జీవ కారాగారం అన్నారు. కొందరు తలనరకాలి అన్నారు. కొందరు గ్రామ బహిష్కరణ శిక్ష అంటే మరికొందరు బహిరంగ ఉరి అన్నారు..”

**ఏ సామాన్యుడైనా వచ్చి గంట మోగిస్తే ఆయన సమస్య ఏవిటో విని దానిని పరిష్కరించాలి అనేదే కదా దాని ఆశయం. కానీ వాయించడానికి దానిని ఎవరికీ అంద నంత ఎత్తులో కడతారు. కట్టినా దానికి గంట ఉండదు. గంట ఉన్నా దానిని అందుకుని మ్రోగించాలంటే ఓ పెద్దతాడు ఉండాలి. అది ఉండదు. సరే ఎలాగోలా వాయించగానే మహారాజుగారు బయటకు పరిగెత్తుకు వచ్చేస్తాడు అనుకుంటే అది మన భ్రమ.**

“మరణ శిక్షలకు కారణం ఏవిటి?”

“శిక్షలకు కారణాలను హైందవ ధర్మశాస్త్రాలు, బౌద్ధ, జైన శాస్త్రాలు కూడా. ఏవేవో నీతిమంత జీవిత విలువలను చెబుతూ శిక్షలను రాసేశారు. అవన్నీ ప్రజల దైనందిన సమస్యలను దృష్టిలో ఉంచుకుని రాసినవి కాదని నా అభిప్రాయం. కేవలం కొన్ని ఆదర్శ భావాలను పేర్కొంటూ అవి ఉల్లంఘిస్తే ఇదిగో ఈ శిక్ష అంటూ చాంతాడంత శిక్షలు పేర్కొన్నారు. నిజజీవితంలో వాస్తవ పరిస్థితులకు, ఆ ఆదర్శ జీవితాలకు లంకె కుదరదు. అది ఇప్పటి న్యాయమూర్తులకు అనవసరం. వాళ్లు ధర్మశాస్త్రం అనే ఓ తాటాకులకట్టను తెరచి ఆ శిక్ష ఏదో చదివి నాపై విధిస్తారు. మనం అనుభవించి తీరాల్సిందే. హాస్యం ఏమిటంటే ఈ మహారాజులు, ఈ పండితులు ఈ న్యాయ, ధర్మశాస్త్రాలకు అతీతులట.వాళ్లు తప్పులు చేయరు. చేసినా శిక్షార్హులు కాదట. ఇదేమి న్యాయం?”

చెప్పి పకపకా నవ్వాడు. అతని అభిప్రాయంతో ఏకీభవించిన వాళ్లు కూడా పకపకా నవ్వారు. కొందరు పండితులు మూతిముడుచుకున్నారు.




కొందరు నవ్వీ నవ్వకుండా ఉన్నారు.

అందులో గణపతిదేవుడు కూడా ఉన్నాడు.

“సరే సరే. నువ్వు చేసిన కొన్ని తప్పులు.. అంటే న్యాయసభలవారు పేర్కొన్నవి, వాటికి వేసిన శిక్షలు చెప్పు.”

“ఉదాహరణకు..” గుర్తు తెచ్చుకోవడానికి యత్నించి, “ఆ.. ఓ మహారాజు గారు కోట వద్ద ఓ ధర్మగంట పెట్టించాడు. అంటే ఏ పౌరుడైనా తనకు అన్యాయం జరిగినప్పుడు వచ్చి న్యాయంకోసం ఆ గంటను మోగిస్తే మహారాజు గారొచ్చి వాడికి న్యాయం చేస్తారన్నమాట..” ఆపాడు.

కొందరి ముఖాలలో ఆనందంగా కనిపించింది. ఆరాజుగారు ఎంత మంచివారో కదా అనే భావనలు సదరు పండితుల ముఖాలలో కదలాడాయి.

“ఈ రాజుగారి ఆలోచన ప్రజల్లో కలకలం రేపింది. అది చూసి ఆ రాజ్య ప్రజల సంగతి అలా ఉంచి మిగతా రాజులు కూడా వెనువెంటనే తమ రాజ్యాలలో కూడా గంటలు పెట్టించారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నట్లు భట్రాజుల పొగడ్తల్లో చెప్పించుకుని మురిసిపోయారు.”

“మంచి ఆలోచన. ప్రజల సమస్యలు సగానికి సగం తీరిపోయినట్లేగా..” ఓ మేధావి అన్నాడు.

“అవును. తీరిపోయి పాపం ఆ పౌరుడు సరాసరి నరకానికి పోయాడు. ఏ సామాన్యుడైనా వచ్చి గంట మోగిస్తే ఆయన సమస్య ఏవిటో విని దానిని పరిష్కరించాలి అనేదే కదా దాని ఆశయం. కానీ వాయించడానికి దానిని ఎవరి కీ అందనంత ఎత్తులో కడతారు. కట్టినా దానికి గంట ఉండదు. గంట ఉన్నా దానిని అందుకుని మ్రోగించాలంటే ఓ పెద్దతాడు ఉండాలి. అది ఉండదు. సరే ఎలాగోలా వాయించగానే మహారాజుగారు బయటకు పరిగెత్తుకు వచ్చేస్తాడు అనుకుంటే అది మన భ్రమ. గంటపక్కనే ఉన్న భటుడు మనలను పక్కకు లాగి పనీపాటా లేదా అని ఉగ్రుడౌతాడు. వాడి చేతిలోని శూలంతో పొడిచి చంపేస్తానని బెదిరిస్తాడు..”

డిండిమ చెప్పిన విధానానికి అందరూ ఫక్కున నవ్వారు. కొందరు విస్తుపోయారు. ‘ఎవడైనా మహారాజుగారి నిర్ణయాలను మహత్తర కార్యాలుగా వర్ణించాలి కానీ ఇలా వ్యంగ్యంగా అనడం..ఛ..ఛ. కలికాలం వచ్చేసింది..’ అనుకున్నారు కొందరు.

“అది సరే.. ఈ ధర్మగంట సంగతి సరే. నీకెందుకు మరణశిక్ష విధించారు?”

“అసలు పౌరుల కోసం ధర్మగంట పెట్టాలి అని ఉద్యమం చేసినవాడిని నేనే మహారాజా.”

“అందుకని నీకు మరణశిక్ష విధించారా..?”

“అవును. ప్రజలకు మంచి చేయడానికే కదా మహారాజులు, రాజ నియోగాలు ఉన్నది!? కాబట్టి నువ్వు అడగడం.. గట్టిగా.. గోలగోలగా ఊరు వాడా అల్లరి చేయడం.. రాజద్రోహం. అందుకు మరణశిక్షే

తగినది' అని నన్ను చెరశాలలో పెట్టిన మహారాజు గారు.. ఏమనుకున్నాడో ఏమో ధర్మగంట పెట్టించాడు. నా సంగతి వదిలేయండి. రాజుగారికి మంచి పేరు వచ్చింది. అశోకుడి తర్వాత పౌరుడికి సహాయపడే ఓ పని చేసిన మహారాజుగా పొగి డించుకొన్నాడు. చేయవలసినది చేయకుండా.. చేస్తున్నట్లు చెప్పుకోవడం ఇప్పుడే మొదలయ్యింది మహారాజా.. "

అందరూ తలోమాటా అనసాగారు.

మళ్లీడిండిమ చెప్పాడు. "తర్వాత కోవెలకుండ్ల మహారాజుగారు కూడా ఇదే అంశం మీద నాకు ఉరిశిక్ష విధించారు.."

"అయ్యో.. అదేవిటి?"

"ఆ మహారాజుగారు పెట్టించిన ధర్మగంట ఎవరో కొడితే ఆయనకు నిద్రాభంగం అయ్యిందట. అందుకు పాతిక కొరడా దెబ్బలు కొట్టేలా శిక్ష ధర్మశాస్త్రంలో రాయించాడు. అలా న్యాయశాస్త్రంలో ఉన్నదని నాకు తెలియదు కదా! కొరడాదెబ్బల శిక్ష అన్యాయం అని ఆ రాజ్యంలో ఉద్యమం చేసినందుకు వారు నాకు ఉరిశిక్ష వేశారు.."

అందరూ నవ్వారు.

"గ్రామాలన్నీ రాత్రివేళ చీకట్లలో మగ్గుతున్నాయి. అనేకానేక నేరాలు ఘోరాలు అ చీకటి వల్లే జరుగుతున్నాయి కాబట్టి ప్రతి గ్రామంలో వీధి దీపాలు ఏర్పాటు చేయించండి అన్నందుకు పానుగల్లు మహారాజు మరణశిక్ష విధించాడు.."

దాంతో ఇతర రాజ్యాల్లో కూడా అన్ని గ్రామాలలో వీధి దీపాలు వచ్చాయి.

"కొణిదెన రాజ్యంలో ప్రతి గ్రామంలో వైద్యశాల ఉండాలని కోరాను. కోరడం అంటే..అదే.. ఉద్యమం చేశాను. వైద్యులు అక్కడక్కడా ఉంటారు.. ప్రతి గ్రామంలో ఉండటం ఏవిటి? అన్నారు. చివరికి ప్రజా ప్రతిఘటన వల్ల ప్రతి గ్రామంలో వైద్యుడు, వైద్యశాల వచ్చాయి. కానీ ఉద్యమం చేసినవాడు రాజద్రోహి కాబట్టి నాకు శిక్ష తప్ప లేదు."

"వెలనాడు రాజ్యంలో కూడా గ్రామ గ్రామాన వైద్యుడు వచ్చాడు గాని వాడికి పశు వైద్యం రాదు. గ్రామంలో వంద ఇళ్లు, వెయ్యిమంది జనాబా ఉంటే ఒక్కొక్క ఊళ్లో పదివేల జంతువులుంటాయి. మరి పశువైద్యుడు లేకుంటే ఎట్టా? నిజానికి చాలా గ్రామాల్లో మాదిగలే పశువైద్యులు.. వాళ్లు చచ్చిన జంతువులనే లాక్కుపోతారా! వైద్యం కూడా చేస్తారా! ప్రతి గ్రామానికి వైద్యునితో పాటు పశువైద్యుడు కూడా ఉండాలి అని ఉద్యమం చేశాను. మరి శిక్ష వెయ్యరా.. వేశారు మహారాజా..!?"

"దగ్గరలో నదులు ప్రవహిస్తుంటే కాలువలకు నీటికి లోటులేదు. కానీ నీటి వసతి ఏమీ లేని రాజ్యాలు బోలెడు. నీటిచుక్క లేని గ్రామాలలో చెరువులు, బావులు తవ్వించాలని రేనాడు రాజ్యంలో ఉద్యమం చేస్తుంటే నేనూ వాళ్లతో కలిశాను. కాకపోతే రాజులకు భయపడి అందరూ నా వెనుక నిలబడ్డారు. బావులు, చెరువులు తవ్వించకత తప్పని మహారాజులు ముందున్న నన్ను వదిలిపెట్టలేదు."

"చెరువులు తవ్వించారు సరే. రైతులు, గ్రామీణులు ఆ నీరు మాకు ముందు.. అంటే మాకు ముందు.. అంటూ తగవులు పడుతుంటే నాకెందుకు అని ఊరుకోలేదు. నీటి నిర్వహణకు ప్రతి గ్రామంలో నీరుకట్టు ఉద్యోగిని నియమించ మన్నందుకు నాకు శిక్ష తప్పలేదు.."

ఇలాంటివే మరెన్నో ఉదాహరణలు డిండిమ చెప్పాడు.

అందరూ నిబిడాశ్చర్యంతో విన్నారు. ఓ మహారాజుగారి సమక్షంలో ప్రజా సమస్యలను చర్చించే సమావేశంలో ఇలా నిర్మొహమాటంగా ఉన్నది ఉన్నట్లు నిజమైన ప్రజాసమస్యలు చెప్పిన వాళ్లెవ్వరూ లేరు. ఒకవేళ అలాంటివారు ఉన్నారని తెలిసినా రాజ సమావేశాలలో మాట్లాడించింది లేదు.

"వెలనాడు రాజ్యంలో కూడా గ్రామ గ్రామాన వైద్యుడు వచ్చాడు గాని వాడికి పశు వైద్యం రాదు. గ్రామంలో వంద ఇళ్లు, వెయ్యిమంది జనాబా ఉంటే ఒక్కొక్క ఊళ్లో పదివేల జంతువులుంటాయి. మరి పశువైద్యుడు లేకుంటే ఎట్టా? నిజానికి చాలా గ్రామాల్లో మాదిగలే పశువైద్యులు.. వాళ్లు చచ్చిన జంతువులనే లాక్కుపోతారా! వైద్యం కూడా చేస్తారా! ప్రతి గ్రామానికి వైద్యునితో పాటు పశువైద్యుడు కూడా ఉండాలి అని ఉద్యమం చేశాను. మరి శిక్ష వెయ్యరా.. వేశారు మహారాజా..!?"

డిండిమ చెప్పడం ముగించాక ఎవ్వరూ చాలాసేపు మాట్లాడలేకపోయారు. ఉద్వేగంతో అలా ఉండిపోయారు. గణపతిదేవునితో సహా.

"అంటే అన్ని రాజ్యాలలోనూ నువ్వు మహ రాజులకు వ్యతిరేకంగా ప్రవర్తించినట్లేగా??"

"అదేమో నాకు తెలియదు. నాకు తెలిసింది పేదవాడికి వ్యవస్థ చేస్తున్న అన్యాయం. పరిపాలనా వ్యవస్థ సామాన్యుడికి అండగా ఉండాలి. ఉండి తీరాలి. వాడిపై న్యాయం, చట్టం అంటూ అధికా రులు చెలాయిస్తున్న పెత్తనం. ఏమీ చేసినా వాడి కడుపునిండక పోవడం.. పైపెచ్చు ఆ పన్ను, ఈ పన్ను అంటూ తలకు మించిన పన్నులు. వాడి ఆదాయం చిటికెడు. వాడి అప్పులచిట్టా మాత్రం బారెడు. ఇలా ఎంతకాలం? అది నాప్రశ్న!"

గణపతిదేవుడు దీర్ఘాలోచనలో ఉండగా శిబి రాధ్యక్షుడు తిక్కనామాత్యుడు కలగజేసుకున్నాడు.

"మంచిది డిండిమ. మీరు పూర్తిగా ప్రజాపక్షం వహించి మీ అనుభవాలు చెప్పడం సంతోషం. ప్రభువులు ఆసాంతం విన్నారు. వారి పాలనలో ఇలాంటి వాటిని తప్పక పరిష్కరిస్తారని నేను నమ్ముతున్నాను..'' అంటూ సాలోచనగా గణపతిదేవుని చూశాడు.

ఆయనకు కూడా తిక్కనామాత్యుడు చేసిన ముక్తాయింపు నచ్చింది. అవునన్నట్లు తల ఊపాడు.

తర్వాత తిక్కనామాత్యుడు చెప్పాడు.

"గొప్ప సంగతి మహారాజా! ఓ మహారాజు ఇలాంటి చింతనా సమావేశంలో ప్రజా ప్రతినిధి లాంటి డిండిమతో మాట్లాడించడం.. అతడు ప్రజలు పడుతున్న బాధలను నిస్సంకోచంగా వివరించడం నిజంగా గొప్ప సంగతి.." అభినందనగా ఆయన చప్పట్లు చరచగా గణపతిదేవునితో సహా అందరూ చప్పట్లతో తమ అంగీకారాన్ని తెలి పారు.

"ప్రజలకు ఈ తరహా సమస్యలకు కారణం దుర్మార్గులైన మహారాజులే అని కదా నీ అభిప్రాయం డిండిమా?!" తిక్కన అడిగాడు మళ్లీ...

"నిస్సంకోచంగా. మొదటి కారణం ఉచ్ఛల కుంటల్లాంటి చిన్నచిన్న రాజ్యాలు. సహజంగా మంచివాడయినా మంచి చేయలేని మహారాజులే ఎక్కువ మహామాత్యా! చిన్నచిన్న రాజ్యాలలో ఎప్పుడూ ఈ సమస్యలు తప్పవు. ప్రతి చిన్న రాజ్యంలో సహజ వనరులు ఉండవు. అప్పుడది స్వయం పోషితం కానేరదు. రాజు మంచివాడయినా.. చెడ్డవాడయినా ఆ రాజ్యప్రజలకు సమస్యలు తప్పవు కదా మహారాజా? ఇది నేను ఎన్నో రాజ్యాలలో చూశాను. వణిజుల్లో అంకాలశెట్టి లాంటి ఉత్తములు ఎంతమంది ఉంటారు!.. కాబట్టి?!.."

"ఊ.. కాబట్టి.."

"రాజ్యం వీలయినంత పెద్దదిగా ఉండాలి. చిన్నరాజ్యం వల్ల రాజులు ఐశ్వర్యంతో కులుకుతు న్నారు కాని ప్రజలు బాధలతో కుంగి కృశించి పోతున్నారు. రాజ్యం చాలదు సామ్రాజ్యం ఏర్పడాలి. అప్పుడు మొత్తం వనరులన్నీ ఒకే ఛత్రం కిందికి వస్తాయి. అప్పుడే ప్రజల సాధారణ జీవితం ఒడుదిడుకులు లేకుండా సాగిపోతుంది."

ఉన్నట్టుండి సముద్రం పొంగినట్లు సమావేశం హోరెత్తిపోయింది.

"అది మీ నేతృత్వంలోనే ఏర్పడాలి చక్రవర్తి.." ఎవడో అరిచాడు,

మళ్ళీ హోరు మూడింతలయ్యింది.

(సశేషం)

**2025 డిసెంబర్ 15 నుంచి 18వ తేదీ వరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ జోర్డాన్, ఇథియో పియా, ఒమన్ దేశాల్లో జరిపిన పర్యటన పైకి సాధారణం గానే కనిపించవచ్చు కానీ, మారుతున్న భౌగోళిక రాజకీయాల నేపథ్యంలో మధ్యప్రాచ్యం, హార్న్ ఆఫ్ ఆఫ్రికా ప్రాంతంలో మనదేశ ఉనికిని వ్యూహాత్మకంగా విస్తరింపజేసే కీలక యత్నంగా దీన్ని భావించాలి. పరిశీలిస్తే గత కొద్ది సంవత్సరాల కాలంలో ఈ ప్రాంతంతో మన దేశ సంబంధాలు క్రమంగా బలపడుతుండటమే కాదు, సత్ఫలితాలనిస్తున్నాయి.**



# మూడు దేశాలతో వ్యూహాత్మక

విదేశాంగ మంత్రి జయశంకర్ ఇజ్రాయిల్ సందర్శన, ప్రధాని నరేంద్రమోదీ ఈ ప్రాంతంలో జరిపిన పర్యటనలను పరిశీలిస్తే, రాజకీయ, మతపర మైన వైరుధ్యాలతో నిండిన ఈ ప్రాంతంలోని దేశాలతో సంబంధాలను బలోపేతం చేసుకునేందుకు చాలా జాగ్రత్తగా అడుగులు ముందుకేస్తున్నట్లు అర్థమవుతుంది. ఒక్క టర్కీతో తప్ప ఈ ప్రాంతంలోని అన్ని దేశాలతో మనకు సత్సంబంధాలున్నాయి. గాజాలో శాంతిని నెలకొల్పే ప్రక్రియలో డోనాల్డ్ ట్రంప్ పాకిస్తాన్ సైన్యాన్ని భాగస్వామిని చేయడం, బలీయంగా ఉన్న సౌదీ-పాకిస్తాన్ సంబంధాలు, మనకు కంట్లో నలుసు మాదిరి సలుపుతున్నాయి.

**పర్యటనల ప్రాధాన్యం**

ఈ పరిణామాల క్రమాన్ని పరిశీలించినపుడు ప్రధాని పర్యటన ప్రాధాన్యతను అర్థంచేసుకోవచ్చు. జోర్డాన్ రాజు రెండవ అబ్దుల్లాతో, ప్రధాని మోదీ ఆ దేశ రాజధాని అమ్మన్‌లో జరిపిన చర్చల్లో ఇరు దేశాల మధ్య 75 సంవత్సరాల దౌత్య సంబంధాల సమీక్షతో పాటు ఇరుదేశాల మధ్య వాణిజ్య విస్తరణ, గాజాతో పాటు ఉగ్రవాద వ్యతిరేక పోరుపై దృష్టి కేంద్రీకరించడం కీలకం. పశ్చిమాసియాతో పటిష్ట సంబంధాలను ఏర్పాటు చేసుకోవడానికి భారత్ కృషి చేస్తున్న నేపథ్యంలో, ఆర్థిక-రాజకీయ భాగస్వామిగా జోర్డాన్‌తో మన సంబంధాలు కీలకంగా పరిణమించ నున్నాయి. ఇథియోపియా ప్రధాని అబై అహ్మద్ అలీతో జరిపిన చర్చల్లో ఆఫ్రికన్ యూనియన్ ప్రాంతీయ అజెండాతో, గ్లోబల్ సౌత్ నాయకురాలిగా భారత్ కీలక పాత్రను కలిపి ముందుకు తీసుకెళ్లడం లోని ప్రాధాన్యతను గుర్తించారు. అంతేకాదు ఆ దేశంతో వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని ఏర్పరుచు కోవడానికి అవసరమైన రోడ్‌మ్యాప్ రూపకల్పన జరిగింది. ముఖ్యంగా ఇరుదేశాల మధ్య వాణిజ్య, రక్షణ రంగాల్లో సహకారానికి ఒప్పందాలు కుదిరాయి. ఇథియోపియాలో ప్రధాని నరేంద్రమోదీ పర్య టించడం ఇదే మొదటిసారి. ఇక ఈ ప్రాంతంలో మన దేశానికి సుదీర్ఘకాలంగా సన్నిహిత స్నేహాన్ని కొనసాగిస్తున్న దేశం ఒమన్. రెండు దేశాల ప్రజల మధ్య కొన్ని శతాబ్దాలుగా సన్నిహిత సంబంధాలు కొన సాగుతున్నాయి. ఇరుదేశాల మధ్య ఏడు దశాబ్దాల దౌత్య సంబంధాల నేపథ్యంలో ఈ పర్యటన జరిగింది. ప్రధాని పర్యటన సందర్భంగా ఆ దేశ పాలకుడు సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్‌తో జరిపిన చర్చల్లో సమగ్ర ఆర్థిక సహకార ఒప్పందం (సీఈపీఏ) కుదిరింది. దీనివల్ల ఇరుదేశాల మధ్య వాణిజ్యం, ఉద్యోగ, ఉపాధి కల్పన, పెట్టుబడులు మరింతగా పెరుగుతాయి. పశ్చిమ ప్రాంత పొరుగుదేశాలుగా ఉన్న జోర్డాన్, ఒమన్, ఇథియోపియాలు భౌగోళిక రాజకీయాల పరంగా వీటి స్థానం ప్రత్యేకం. ప్రస్తుతం ఈ దేశాల్లో ప్రధాని పర్యటన, మధ్యప్రాచ్యంలో భద్రత, ఆఫ్రికా ఆర్థికాభివృద్ధి, హిందూమహాసము ద్రంతో అనుసంధానత వంటి సంక్లిష్ట విధాన ప్రక్రియలకు మరింత ప్రాధాన్యతకు దోహదం చేసింది. అయితే ప్రధాని పర్యటనల సందర్భంగా తీసుకున్న నిర్ణయాల అమలులో వైఫల్యం కొనసాగుతుండటం పెద్ద లోపం. ఇప్పుడు చైనా, పాకిస్తాన్‌లు మధ్య ప్రాచ్యం, హార్న్ ఆఫ్ ఆఫ్రికా ప్రాంతంలోని దేశాలతో తమ సంబంధాలను పటిష్టం చేసుకుంటున్నాయి. చైనా ఆర్థిక సంబంధాలపై, పాకిస్తాన్ సైనిక సహకారంపై ప్రధానంగా దృష్టి పెడుతున్నాయి. దౌత్యసంబంధాలు చక్కగా ఉన్నాయి కదా అన్న భరోసా ఎంత మాత్రం పనికిరాదు.

**జోర్డాన్**

మూడు దేశాల పర్యటనలో భాగంగా మొదట ప్రధాని నరేంద్రమోదీ డిసెంబర్ 15న జోర్డాన్ రాజధాని అమ్మన్‌లో దిగారు. 37 సంవత్సరాల తర్వాత మనదేశ ప్రధాని జోర్డాన్‌లో పూర్తిస్థాయి ద్వైపాక్షిక పర్యటన జరపడం ఇదే ప్రథమం. విమానాశ్రయంలో జోర్డాన్ ప్రధానమంత్రి డా॥ జాఫర్ హుస్సేన్ మన ప్రధానికి ఘన స్వాగతం పలికారు. జోర్డాన్ రాజు రెండవ అబ్దుల్లా 2023 ఫిబ్రవరి 27 నుంచి మార్చి 1 వరకు భారత్‌లో అధికార పర్యటన జరిపారు. తర్వాత 2024 జూన్‌లో ఇటలీలోని అపూలియాలో జరిగిన జీ7 సదస్సు, 2023 డిసెంబర్‌లో దుబాయ్‌లో జరిగిన కాప్-28 సదస్సు, 2019 అక్టోబర్‌లో రియాద్‌లో జరిగిన ఫ్యూచర్ ఇన్వెస్ట్‌మెంట్ ఇనిషియేటివ్ సదస్సు, అదే ఏడాది సెప్టెంబర్‌లో న్యూయార్క్‌లో జరిగిన 'యుఎన్‌జీఏ-74'వ సదస్సు సందర్భంగా వీరిద్దరి మధ్య భేటీలు జరిగాయి. 2018లో పాలస్తీనా పర్యటనలో భాగంగా ప్రధాని మోదీ జోర్డాన్ సందర్శించారు. 1947లో ఇరు దేశాల మధ్య స్నేహ సంబంధాలపై కుదిరిన ఒప్పందం మేరకు 1950లో ప్రారంభమైన దౌత్య సంబంధాలు తర్వాతి కాలంలో ఆర్థిక సహకారం అంచెలంచెలుగా వృద్ధి చెందుతూ వచ్చింది. ప్రస్తుతం జోర్డాన్‌కు మనదేశం నాలుగో అత్యధిక వాణిజ్య భాగస్వామి. తృణధాన్యాలు, మాంసం, పెట్రోలియం ఉత్పత్తులు, పశువుల మేత మన దేశం ఎగుమతి చేస్తుండగా, రసాయన ఎరువులు ప్రధానంగా పొటాష్, ఫాస్పేట్లు దిగుమతి చేసుకుం టోంది. 2023-24 ఆర్థిక సంవత్సరం నాటికి ఇరుదేశాల మధ్య వాణిజ్యం 2.875 బిలియన్ డాలర్లు. ఇందులో జోర్డాన్‌కు మనదేశ ఎగుమతుల విలువ 1.465 బిలియన్ డాలర్లు! రాబోయే ఐదేళ్ల కాలంలో ఇరుదేశాల వాణిజ్యం 5 బిలియన్ డాలర్లకు చేరుకోవాలని ప్రధాని నరేంద్ర మోదీ ప్రతిపాదిం చారు. జోర్డాన్ డిజిటల్ చెల్లింపుల వ్యవస్థతో మనదేశంలో అమల్లో ఉన్న యునైటెడ్ పేమెంట్స్ ఇంటర్‌ఫేజ్ (యూపీఐ)తో అనుసంధానించే విషయం కూడా ప్రధాని ప్రస్తావనకు తెచ్చారు. మన దేశంలో ఫాస్ఫేట్‌కు విపరీతమైన డిమాండ్ ఉన్న నేపథ్యంలో, జోర్డాన్‌లో దీని ఉత్పత్తిపై పెట్టుబడులు పెట్టే విషయంలో రెండు దేశాల ఎరువులు కర్మాగారాల ప్రతినిధులు చర్చలు జరిపారు. ఉగ్రవాదం ఏరూపంలో ఉన్నా దానిపై పోరాటం సాగించాలని ఇరుదేశాలు నిర్ణయించాయి. ఈ సందర్భంగా పున రుత్పాదక వనరులు, నీటివనరుల నిర్వహణ- అభివృద్ధి, 2025-29 మధ్యకాలంలో ఇరుదేశాల మధ్య సాంస్కృతిక కార్యక్రమాల పరస్పర మార్పిడి ఒప్పందం పునరుద్ధరణ, డిజిటల్ రంగంలో పరస్పర సహకారం, యునెస్కో హెరిటేజ్ ప్రదేశాలుగా ప్రకటించిన జోర్డాన్‌లోని పెట్రా గుహలు, మనదేశం



ఇథియోపియా పార్లమెంట్

# ...క దౌత్యం!

లోని ఎల్లోరా గుహల పరిరక్షణకు జంట ఒప్పందం వంటి అవగాహనా ఒప్పందాలపై సంతకాలు జరిగాయి.

**ఇథియోపియా**

ప్రధాని నరేంద్రమోదీ ఇథియోపియా రాజధాని అడ్డీస్ బాబాకు డిసెంబర్ 16న చేరుకున్నారు. చర్చలకు ముందు నేషనల్ ప్యాలెస్‌లో మన ప్రధానికి సంప్రదాయిక స్వాగతం లభించింది. అడ్డీస్ ఇంటర్నే షనల్ కన్వెన్షన్ సెంటర్‌లో ఏర్పాటు చేసిన ఒక ప్రత్యేక కార్యక్రమంలో దేశ అత్యున్నత అవార్డు "గ్రేట్ ఆనర్ నిషాన్ ఆఫ్ ఇథియోపియా"ను నరేంద్ర మోదీకి, ఇథియోపియా ప్రధాని డా॥ అబియ్ అహ్మద్ ప్రదానం చేశారు. అనంతరం జరిగిన ద్వైపాక్షిక చర్చల్లో ఇరు దేశాల సంబంధాలను "వ్యూహాత్మక భాగస్వామ్యం" స్థాయికి తీసుకెళ్లాలని నిర్ణయించారు. 2023లో జీ20 గ్రూప్ అధ్యక్షురాలిగా, ఆఫ్రికన్ యూనియన్ దేశాలకు ఇందులో సభ్యత్వం కలిగించడం భారత్ గౌరవంగా భావిస్తున్నదని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ఆరోగ్యభద్రత, డిజిటల్ హెల్త్, సంప్రదాయిక ఔషధాలు, జన్ ఔషధీ కేంద్రాలు, ఆహారభద్రత, సుస్థిర వ్యవసాయం, ప్రకృతి వ్యవసాయం, ఎగ్రి–టెక్ రంగాల్లో సహకారం అందించేందుకు భారత్ సంసిద్ధతను వెల్లడించారు. ఇథియోపియన్ ఆర్థిక వ్యవస్థలో భారత కంపెనీలు ఇప్పటివరకు 5బిలియన్ డాలర్ల మేర పెట్టుబడులు పెట్టిన అంశాన్ని గుర్తు చేశారు. తయారీ, ఔషధ రంగాల్లో పెట్టిన పెట్టు బడుల వల్ల స్థానికంగా 75వేల మందికి ఉద్యోగావ కాశాలు లభించాయి. గ్లోబల్ సౌత్ సమస్యలపై పోరాటం సలిపేందుకు సిద్ధంగా ఉన్నామని ప్రధాని స్పష్టం చేశారు. ఐక్యరాజ్య సమితి సహా, వివిధ వేదికలపై పరస్పరం సహకరించుకునేందుకు ఇద్దరు నేతలు అంగీకరించారు. వాతావరణ మార్పులు, పునరుత్పాదక ఇంధన వనరులు, విపత్తు నివారణ చర్యల విషయంలో మరింత సహకారానికి పిలుపు నిచ్చారు. ఈ సందర్భంగా ఇండియా–ఆఫ్రికా ఫోరం సదస్సు నిర్వహణకు మోదీ ప్రతిపాదించారు. 2024–25 ఆర్థిక సంవత్సరంలో ఇరుదేశాల మధ్య వాణిజ్యం 550.19 మిలియన్ డాలర్లు. ఇందులో భారత్ మిగులు వాణిజ్యం కొనసాగుతోంది. డిసెం బర్ 17న భారత ప్రధాని ఇథియోపియా ఉమ్మడి పార్లమెంట్ సమావేశంలో ప్రసంగించడం విశేషం.

**ఒమన్**

ప్రధాని నరేంద్ర మోదీ తన మూడు దేశాల పర్యటనలో భాగంగా చివరిగా ఒమన్ పాలకుడు సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్ ఆహ్వానం మేరకు డిసెంబర్ 17–18 తేదీల్లో ఆ దేశంలో పర్యటిం చారు. ప్రధానిగా నరేంద్రమోదీ ఒమన్‌లో పర్యటిం చడం ఇది రెండోసారి. ఇరుదేశాల మధ్య దౌత్య సంబంధాలు ప్రారంభమై 70 ఏళ్లు ముగుస్తున్న సందర్భంగా ఈ పర్యటన జరిగింది. 2023 డిసెంబర్‌లో సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్ మన దేశంలో అధికార పర్యటన జరిపారు. ఈ సందర్భంగా ఇరుదేశాల మధ్య సమగ్ర ఆర్థిక భాగ స్వామ్య ఒప్పందం (సీఈపీఏ) కుదరడం విశేషం. దీనిపై మనదేశ వాణిజ్య, పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్, ఒమన్‌కు చెందిన వాణిజ్య, పరిశ్రమలు, పెట్టుబడుల ప్రోత్సాహక శాఖ మంత్రి హెచ్.ఇ. ఖైస్ బీన్ మహమ్మద్‌లు సంతకాలు చేశారు. గల్ఫ్ ప్రాంతంతో సంబంధాలను పెంపొందించుకునే విషయంలో ఈ సీఈపీఏ ఒప్పందం అత్యంత కీలకమైన మైలురాయిగా పరిగణించాలి. మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా దేశాలకు మనదేశ సరుకులు, సేవల రవాణాకు ఒమన్ ముఖద్వారం. ఈదేశంలో ఏడులక్షల మంది భారతీయులు వివిధ రంగాల్లో పనిచేస్తున్నారు. కొన్ని భారతీయ వ్యాపార కుటుంబాలు రెండు, మూడు వందల ఏళ్లనుంచి ఇక్కడ నివాసం ఉండటం విశేషం. వివిధ రంగాలకు చెందిన ఆరువేల భారతీయ సంస్థలు ఇక్కడ తమ కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఒమన్ నుంచి ఇక్కడి ఎన్ఆర్ఐలు ఏటా రెండు బిలియన్ డాలర్ల వరకు మనదేశానికి పంపుతుంటారు. ఒమన్‌తో మన ద్వైపాక్షిక వాణిజ్యం ఏటా 10 బిలియన్ డాలర్లు! ఆర్నెల్ల క్రితం యు.కె.తో మనం కుదుర్చుకున్న స్వేచ్ఛావాణిజ్య ఒప్పందం తర్వాత, ఒమన్‌తో మనకు కుదిరిన రెండో ఒప్పందం ఇది. ఈ ఒప్పందం కింద ఒమన్ భారత్ నుంచి దిగుమతి అయ్యే 90.08% వస్తువులపై సుంకాలను మినహాయించింది. రత్నాలు, ఆభరణాలు, వస్త్రాలు, తోళ్ల ఉత్పత్తులు, పాదరక్షలు, క్రీడా సామగ్రి, ప్లాస్టిక్స్, ఫర్నీచర్, వ్యవసాయ, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, ఔషధాలు, వైద్య పరికరాలు, ఆటోమొబైల్ ఉత్పత్తులపై పూర్తిగా దిగుమతి సుంకాల మినహాయింపుంటుంది. ఒమన్ ఉత్పత్తులపై మనదేశం 77.79% వరకు సుంకాల మినహాయింపు నిస్తుంది. సేవారంగా నికి సంబంధించి ఒమన్ ప్రపంచ దేశాలనుంచి 12.52 బిలియన్ యు.ఎస్. డాలర్ల మేర దిగుమతులు చేసుకుంటుండగా, వీటిల్లో మనదేశ వాటా 5.31%. సీఈపీఏ ఒప్పందం కింద ఒమన్ మొట్టమొదటిసారి ఇంట్రా–కార్పొరేట్ ట్రాన్స్‌ఫరీస్ కోటాను 20% నుంచి 50%కు పెంచడం విశేషం. అంతేకాకుండా కాంట్రాక్చువల్ సర్వీస్ సప్లయర్స్ అక్కడ వుండేందుకు అనుమతిని 90 రోజులనుంచి రెండేళ్లకు పెంచారు. మనదేశానికి చెందిన నిపుణులు ఒమన్‌కు వెళ్లేందుకు నిబంధనలను మరింత సడలించడం మరో ముఖ్యాంశం. ఈ ఒప్పందం ప్రకారం ఒమన్‌లో వందశాతం ప్రత్యక్ష పెట్టుబడులు పెట్టడానికి భారతీయ కంపెనీలకు అవకాశం లభిస్తుంది. సంప్రదాయిక ఔషధ వాడకానికి ఒమన్ కట్టుబడి ఉండటం మరో విశేషం. మన ఆయుష్, వెల్‌నెస్ సెంటర్లు గల్ఫ్ ప్రాంతంలో మరింత విస్తరించడానికి ఇది దోహదం చేయగలదు. ఒమన్ 2006లో యునైటెడ్ స్టేట్స్‌తో కుదుర్చుకున్న ద్వైపాక్షిక ఒప్పందం తర్వాత, మనదేశంతో కుదిరిన ఈ ఒప్పందం రెండవది. ఈ సందర్భంగా సుల్తాన్ హైతమ్ బిన్ తారిక్ మన ప్రధానికి ఒమన్ అత్యున్నత పురస్కారం "ఆర్డర్ ఆఫ్ ఒమన్"ను ప్రదానం చేశారు.



**జమలాపురపు విఠల్‌రావు**

సీనియర్ జర్నలిస్ట్




# తమకూ ఓ స్వయంసేవ ఆకాంక్ష విదేశాల్లో పెరిగి

**తమకూ ఓ స్వయంసేవక్ సంఘ్ కావాలన్న ఆకాంక్ష విదేశాల్లో పెరిగిందని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్‌సంఘచాలక్ మోహన్ భాగవత్ అన్నారు. ఢిల్లీకి చెందిన శ్రీ విశ్వ నికేతన్ ట్రస్ట్, భాగ్యనగర్ లో ఐదు రోజులపాటు నిర్వహించిన 7వ విశ్వ సంఘ్ శిబిరం ముగింపు కార్యక్రమం డిసెంబర్ 28న జరిగింది.**

**ము**గింపు ఉత్సవాన్ని ఉద్దేశించి మోహన్ భాగవత్ ప్రసంగిస్తూ "ధర్మం తప్పడంతో అసమానతలు పెరిగిపోయాయి. అతివాదం ప్రబలింది. చరిత్ర గతి తప్పింది. ఎవ్వరిలోనూ కరుణ అన్నది లేకుండా పోయింది. దీంతో అన్ని సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. ఈ క్రమంలో కోల్పోయిన వాటిని తిరిగి సంపాదించాలని అందరూ అనుకుంటున్నారు. ఈ చర్చ అంతటా ఉన్నదే. మనం కూడా చేస్తున్నాం. మరి ఇది ఎలా జరగాలి? కొలంబస్ అమెరికాను కనుగొన్నారని అంటారు. నిజమా? అబద్ధమా? అన్న చర్చలోకి వెళ్లడం అవసరం లేదు. స్వదేశానికి తిరిగి వచ్చిన తర్వాత రాజు ఇతడి కోసం సన్మాన సభ పెట్టారు. మేధావులు కూడా వచ్చారు. అయితే... ఈ సమయంలో కొలంబస్‌పై ఇతరులకు అసూయ కలిగిందని, ఈ విషయం రాజుగారికి తెలిసింది. వారందరికీ ఓ పని అప్పజెప్పారు. కోడి గుడ్డును ప్రకృతి నియమానికి విరుద్ధంగా నిలబెట్టి చూపించాలని ఆదేశించారు. అందరూ ఆశ్చర్యపోయారు. ఇది ఎలా కుదురుతుందని ఎవ్వరూ ముందుకు రాలేదు. ఈ సమయంలో కొలంబస్ ముందుకు వచ్చి, దానిని పగలగొట్టి, అప్పుడు నిలబెట్టాడు. అప్పుడు.. మిగతా మేధావులు.. ఇలా చిన్న పిల్లవాడు కూడా చేస్తాడు. అని చెప్పగా.. మరి మీరెందుకు చేయలేదని రాజు ఎదురు ప్రశ్న వేశారు. ఎవ్వరూ చేయలేనిది కొలంబస్ చేసి చూపించారన్నారు. ఇవన్నీ జరగాల్సిందే. కానీ ఎవరు చేయాలి? పిల్లి మెడలో గంట కట్టాలని ఎలుకలు అనుకున్నాయి. దీని ద్వారా పిల్లి పరిగెత్తితే.. గంట మోగుతుందని, అందువల్ల మనం పారి పోవచ్చని అనుకున్నాయి. కానీ.. ఎవ్వరూ పిల్లి మెడలో గంట కట్టలేదు. అందుకే పిల్లి మెడలో గంట కట్టడం ఇప్పటికీ సాధ్యపడలేదు" అని అన్నారు.

**సేవ చేసే అవకాశమిస్తే ఐదేళ్ల వరకు కనిపించరు**

దేశంలో ఏ కార్యాలైతే జరగాల్సి ఉన్నాయో.. అవి తన నుంచే ప్రారంభం కావాలని డాక్టర్ హెడ్గేవార్ తలపోశారు. తమ నుంచే కార్యాలు ప్రారంభించే వ్యక్తులను తయారుచేయాలని భావించారు. అలాంటివారే సంఘ స్వయంసేవకులు అవుతారు. వారు వారి నుంచే పనులను ప్రారంభిస్తారు. సేవా తత్పరతతోనే పనులు చేస్తారు. "శివ



భావే జీవ సేవ" అని రామకృష్ణ పరమహంస సేవ అన్న భావనకు అర్థాన్ని నిర్వచించారని మోహన్ భాగవత్ తెలిపారు. సేవను అనేక రకాలుగా చేస్తారు. స్వార్థం కోసం కూడా సేవ చేస్తారు. ప్రతి ఐదు సంవత్సరాలకోసారి సేవ చేసే వారు వరదలా వస్తారు. ప్రతి ఇంటికీ తిరుగుతూ తమకు సేవ చేసే అవకాశం కల్పించాలని పరిపరి విధాలుగా ప్రజలను ప్రార్థిస్తారు. ఆ తర్వాత మళ్లీ ఐదు సంవత్సరాలకు గానీ కనిపించరు. వారు సేవ అంటూ ప్రతిఫలాన్ని ఆశిస్తారు. దీనిని సేవ అనరు. దీనిని ప్రతిఫలాపేక్ష అంటారు అని చెప్పారు.

**పోలీసు ఉంటేనే ఎర్రలైట్ సిగ్నల్ దగ్గర ఆగుతాం**

కొందరు వాహనదారులు ఎర్రలైట్ సిగ్నల్ దగ్గర పోలీసులు నిలబడితే ఆగుతారు. లేదంటే దాటి వెళ్లి పోతారు. మనం చూస్తుంటాం. పోలీసులు లాఠీ పట్టుకొని

**సేవ ఓ పవిత్ర కర్తవ్యం**

సేవ ఓ పవిత్ర కర్తవ్యం, దీని బదులు ఏమీ వద్దు అని కొందరు భావిస్తారు. ప్రామాణికతతో, నిస్వార్థంగా, ఏమీ ఆశించకుండా చేసేవారు ఉంటారు. సేవే తన పరమావధిగా చేసే వారుంటారు. వారే స్వయంసేవకులు. సంఘం పెరుగుతూ ఉంటే స్వయంసేవకులు కూడా పెరుగుతుంటారు. కొందరు స్వయంసేవకులు విదేశాలకు కూడా వెళ్లారు. కానీ.. వారు తమ వ్రతాన్ని మాత్రం మరిచిపోలేదు. హిందూ దేశ సర్వాంగీణ ఉన్నతిని కానీ, హిందూ ధర్మ సంరక్షణను కానీ మరిచిపోలేదు అని మోహన్ భాగవత్ చెప్పారు.

**ప్రపంచమంతటా ధర్మప్రతిష్ఠ జరగాలి**

విదేశీయులు మన చరిత్రను, మన సంస్కృతిని,



# ...క్ సంఘ్ కావాలన్న ...గింది : మోహన్ భాగవత్

నిలబడితేనే.. సిగ్నల్ పాటిస్తాం. ఇది కూడా సేవ కాదు. ఇది భయభీతి. కొందరు బలవంతంగా సేవ చేస్తారు. ఇది కూడా సేవ అనిపించుకోదు. మరి కొందరు సేవ చేస్తారు కానీ.. పేరును ఆశిస్తారు. ఇతరులకు చూపించడానికి సేవ చేస్తారు కొందరు. ఇదంతా అహంకారం. సేవ చేసే వారు కేవలం సేవ కోసమే సేవా కార్యక్రమం చేస్తారు. సేవ ద్వారా తన పాపం ప్రక్షాళన అవుతుందని మరి కొందరు భావిస్తారు అని సర్‌సంఘచాలక్ తెలిపారు.

మన సంప్రదాయాన్ని, మనం ఆచరిస్తున్న పద్ధతులను చూసి, ఎలా జీవించాలో నేర్చుకోవాలి. అలా మనం బతకాలని మన పూర్వికులు నిర్దేశించారు అని సర్‌సంఘచాలక్ తెలిపారు. మన జీవన విధానాన్ని ప్రపంచం ముందు ఉంచి, ప్రపంచంలోని ప్రతి మూల ధర్మాన్ని ప్రతిష్ఠ చేయాలి. మనం ప్రపంచానికి నేతృత్వం వహిస్తాం. కానీ మన మన పద్ధతుల ద్వారానే నేతృత్వం వహిస్తాం. మన సైనిక శక్తి ద్వారా, ఆర్థిక సంపత్తి ద్వారా ఇతరులను అణగదొక్కి ఎదగాలని భావించం. మన జీవన పద్ధతులను ప్రపంచం ముందు ఉంచుతాం అని చెప్పారు.



**విదేశాల్లో నిత్యశాఖ నిర్వహణ**

విశ్వవిభాగ్‌కి సంబంధించిన మొట్టమొదటి ద్వితీయ వర్ష వర్గ బెంగళూరులో జరిగింది. విదేశాల్లో పుట్టి, పెరిగిన 34 మంది స్వయంసేవకులు వచ్చారు. వారి ముందు భేదేజీ ఓ ప్రస్తావన తెచ్చారు. హిందూ స్వయంసేవక్ సంఘ్ ద్వారా హిందువులు విదేశాల్లో సంఘ పనిని ప్రారంభించారు. ఈ సందర్భంగా సంఘ శాఖలు విదేశాల్లో ఎక్కడైనా నడపవచ్చు అని మొదటి తరం నిర్ణయించింది. ఇదే కార్య పద్ధతి ప్రతి దేశ కాల, మాన పరిస్థితుల్లో నిర్వహించవచ్చని తీర్మానించారు. ఆ తర్వాత రెండోతరం వచ్చింది. విదేశాల్లో ఉన్నా.. భోగమయ జీవితం మధ్యలో నివసిస్తున్నా.. దురలవాట్లకు దూరంగా ఉంటూ నిత్య శాఖకు వెళ్లాలని రెండవ తరం వారు నిశ్చయించుకున్నారు అని మోహన్ భాగవత్ చెప్పారు.

**భారత జీవన విధానం వైపు విదేశీయుల మొగ్గు**

సభికులను ఉద్దేశించి సర్‌సంఘచాలక్ ప్రసంగిస్తూ "ఇప్పుడు మూడో తరం వారు ఇక్కడ కూర్చున్నారు. ఆయా దేశాల ప్రజలు తమకు కూడా ఓ హిందూ స్వయంసేవక్ సంఘ లాంటి స్వయంసేవక్ సంఘ్ ఉండాలనుకునే విధంగా మీరు మెలగాలి. అంతటి బృహత్తర బాధ్యత మీ భుజస్కంధాలపై ఉంది. ఎందుకంటే భారత్‌లో ఎలాగైతే సంఘకార్యం వుందో, అచ్చం అలాంటి సంఘటనే, అలాంటి జీవన విధానమే తమకు కూడా ఉండాలన్న చర్చ విదేశీయుల్లో తీవ్రమవుతోంది. ఇది మనకు వినిపిస్తూనే వుంది. స్వయంసేవకులు వారి జీవనపద్ధతులను మాకు కూడా నేర్పిస్తారా? మాకూ శిక్షణ ఇస్తారా? అని విదేశీయులు అడుగుతున్నారు. ఈ చర్చ సాగుతోంది. అలాంటి వారికి హిందూ స్వయంసేవక్ సంఘ్ అనే ఓ సంస్థ వుందని, దాని ద్వారా శిక్షణ



కృష్ణ ఎల్లా

పొందాలని మీరు వారందరికీ చెప్పాలి" అని పిలుపునిచ్చారు.

**సత్యానికి చిహ్నం సర్‌సంఘచాలక్‌జీ: కృష్ణ ఎల్లా**

ముఖ్య అతిథిగా విచ్చేసిన భారత్ బయోటెక్ వ్యవస్థాపకులు, ఎగ్జిక్యూటివ్ చైర్మన్ కృష్ణ ఎల్లా భారత్‌లో జరగాల్సిన ఆవిష్కరణల గురించి మాట్లాడారు. ఆర్ఎస్ఎస్ సర్‌సంఘచాలక్ మోహన్ భాగవత్‌ను "సత్యానికి చిహ్నం" గా అభివర్ణించారు. భారత ప్రజాస్వామ్యాన్ని సంస్థలకు అతీతంగా అర్థం చేసుకోవాలని సూచించారు. ప్రజాస్వామ్యం కంటే పెద్దది భారత్ అని, ఇక్కడ స్వేచ్ఛగా మాట్లాడవచ్చు, ఏదైనా చర్చించవచ్చని, అయినా.. ధర్మబద్ధంగా ఉండాలని తెలిపారు. ఇతర దేశాలపై దాడులకు దిగొద్దని భారత్ నిర్ణయించుకుందని, ఈ నిర్ణయం నాగరికత, సాంస్కృతిక లోతుల నుంచి వచ్చిందన్నారు. వసుధైక కుటుంబకం అన్న సూత్రాన్ని భారత్ ఆవాహన చేసుకుందని తెలిపారు. "మన సంస్కృతి, అంతర్గత గొప్పదనం కారణంగానే మనం ఇతరులపై దాడులకు దిగలేదు" అని తెలిపారు.

**మన సంస్కృతే మనకు అతి పెద్ద సంపద: దాజీ**

గతంలో అమ్మమ్మ నానమ్మల ద్వారా మన సంస్కృతి గురించి, మంచి విషయాల గురించి నేర్చుకునే వారమని, ఇప్పుడు అది తగ్గిపోయిందని హార్ట్‌ఫుల్‌నెస్ మూవ్‌మెంట్ అంతర్జాతీయ ఆధ్యాత్మిక మార్గదర్శి దాజీ అన్నారు. వారి మేధస్సును వచ్చే తరాలకు పంచకపోతే, పరిజ్ఞానం కనుమరుగయ్యే అవకాశం వుందని ఆవేదన వ్యక్తం చేశారు. మన సంస్కృతే మనకు అతి పెద్ద సంపద అని, అలాంటి సంపదను తుడిచేయడానికి కొందరు ప్రయత్నిస్తున్నారని, దీని ద్వారా హిందువులను ఛిన్నాభిన్నం చేసే ప్రయత్నాలు సాగుతున్నాయని అన్నారు. ఇలాంటి క్లిష్ట పరిస్థితుల్లో మనందరి బాధ్యత మరింత పెరిగిందని, మన సంస్కృతి, ధర్మం గురించి అందరికీ చెప్పాలని సూచించారు. ఆత్మ పరమాత్మలో కలిసిపోతే పరమాత్మే అవుతారని కబీర్ చెప్పారని, కైవల్యం గురించి జైనిజం కూడా బోధిస్తుందని, నిర్వాణ అంటూ బుద్ధిజం కూడా చెబుతుందని, కృష్ణుడు కూడా గీతలో చెబుతారని గుర్తు చేశారు.



దాజీ

పతంజలి కూడా ధ్యానం గురించి చెబుతారని, కానీ ధ్యానం ఎలా చేయాలో చాలా మంది తటపటాయిస్తుంటా రన్నారు. మన చేతనావస్థను పెంచేదే ధ్యానమని, అసలైన జ్ఞానం ఏదైతే ఉందో, అటువైపు ప్రయాణింప జేసేదే ధ్యానమని వివరించారు. ఇదే విషయాన్ని వశిష్ఠుడు కూడా శ్రీరాముడికి బోధించారని, ఇలాంటి అత్యుత్తమ జ్ఞాన సంపదను భారత్ ప్రపంచానికి ఇచ్చిందని, అదే వశిష్ఠ సంహిత అన్న పేరుతో ఉందని, దీనిని అందరూ అధ్యయనం చేయాలని సూచించారు. అత్యున్నతమైన స్థితిని వర్ణించడంలో, చెప్పడంలో సైన్స్ కూడా విఫలమైందన్నారు.



## విశ్వ సంఘ శిబిరం విశిష్టత

విశ్వ సంఘ శిబిరం అనేది హిందూ స్వయంసేవక్ సంఘ్, సనాతన ధర్మ స్వయంసేవక్ సంఘ్, హిందూ సేవా సంఘం, సేవా ఇంటర్నేషనల్, సంస్కృత భారతి, విశ్వహిందూ పరిషత్ వంటి సంస్థల సభ్యులు, వారి కుటుంబ సభ్యులతో కలిసి జరుపుకునే ఒక ఆనందోత్సాహాల వేడుక. ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చే ప్రతినిధులు ఒకరినొకరు కలుసుకోవడానికి, పరస్పరం సంభాషించడానికి, ఒకరి అనుభవాల నుండి మరొకరు నేర్చుకోవడానికి ఇది ఒక విశిష్టమైన వేదికను అందిస్తుంది. ఈ సంస్థలన్నీ సంస్కారము (విలువలు), సేవ, సంఘటన్ (సంస్థ) అనే ఉమ్మడి విలువల ద్వారా ప్రేరణ పొందినవి. అనేక దేశాలలో, భారత్ లేదా తూర్పు ఆఫ్రికా నుండి వలస వెళ్ళిన సంఘ స్వయంసేవకులు లేదా సమాజ నిర్మాణానికి వ్యక్తిత్వ నిర్మాణమే పునాది అని నమ్మే నిబద్ధత కలిగిన హిందువుల ద్వారా ఈ సంస్థలు ప్రారంభమయ్యాయి. పైన తెలిపిన ప్రతి సంస్థ తాను సేవలందిస్తున్న సమాజంలో నిర్దిష్ట అవసరాలను తీర్చడానికి స్వతంత్రంగా పనిచేస్తుంది. విశ్వ సంఘ్ శిబిరాన్ని ప్రతి ఐదేళ్లకు ఒకసారి నిర్వహిస్తారు. మొదటి శిబిరం 1990లో బెంగళూరులో జరిగింది. ఆ తర్వాత క్రమంగా వడోదర, ముంబై, గాంధీనగర్, పూణే, ఇండోర్ నగరాలలో జరిగాయి. ఇటీవల ఏడవ విశ్వ సంఘ శిబిరం డిసెంబర్ 25 నుండి 29 వరకు భాగ్యనగర్ సమీపంలోని కన్హా శాంతివనంలో జరిగింది.

2025 శిబిరం ప్రధాన ఇతివృత్తం "ధర్మే సర్వం ప్రతిష్ఠితమ్", అంటే "ధర్మమే అంతటికీ పునాది". వివిధ దేశాల కార్యకర్తలతో కూడిన నిర్వహణ బృందం క్రమం తప్పకుండా ఆన్‌లైన్ సమావేశాల ద్వారా ఈ కార్యక్రమ ప్రణాళికను రూపొందించింది. ఇందులో చిన్నారులు, బాలలు, యువత, పెద్దలు, వృద్ధులు ఇలా అన్ని వయసుల వారికి తగిన సమావేశాలు, కార్యకలాపాలను నిర్వహించారు. ఈ ప్రపంచ స్థాయి సమ్మేళనానికి అన్ని ఖండాలలోని 79 దేశాల నుండి 1,610 మంది కార్యకర్తలు, స్వయంసేవకులు, ప్రతినిధులు హాజరయ్యారు. ★

**పూజ్యశ్రీ గోవింద్ గిరి మహరాజ్ నుంచి సర్‌సంఘచాలక్‌జీ వరకు..**

శిబిరంలో పాల్గొనేవారు డిసెంబర్ 25 ఉదయం కల్లా శాంతి వనానికి చేరుకున్నారు. అనంతరం శ్రీ రామజన్మభూమి తీర్థ క్షేత్ర ట్రస్ట్ కోశాధికారి పూజ్యశ్రీ గోవింద దేవ్ గిరి మహరాజ్ ఆశీస్సులతో శిబిరం అధికారికంగా ప్రారంభమైంది. శిబిర ప్రధాన ఇతివృత్తంపై ఆర్‌ఎస్‌ఎస్ సర్ కార్యవాహ దత్తాత్రేయ హొసబళేగారు ముఖ్య ప్రసంగం చేశారు. 'హార్ట్‌ఫుల్‌నెస్ మూవ్‌మెంట్' ఆధ్యాత్మిక గురువు శ్రీశ్రీ దాజీ కూడా ఈ సందర్భాన్ని పురస్కరించుకుని విచ్చేశారు. తమిళనాడు, పంజాబ్ రాష్ట్రాల మాజీ గవర్నర్ బన్వరీలాల్ పురోహిత్ శిబిరానికి 'శిబిరాధికారి'గా వ్యవహరించారు. డిసెంబర్ 28న జరిగిన శిబిరం ముగింపు కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆర్‌ఎస్‌ఎస్ సర్‌సంఘచాలక్ మోహన్ భాగవత్ ప్రసంగించారు.

**శిబిరంలో కొన్ని మెరుపులు**

- సర్‌సంఘచాలక్ మూడు రోజులు, సర్‌కార్యవహ 5 రోజులు పాల్గొని అందరితో సంభాషించారు.
- దాజీ రెండు రోజుల పాటు అందరికీ ధ్యానంలో శిక్షణ ఇచ్చారు.
- ఏడాది శిశువు నుంచి 92 సంవత్సరాల వయసు వారు కుటుంబాలతో సహా పాల్గొన్నారు.
- ఇంగ్లండ్ శారీరక ప్రముఖ్ సంగీతా ఠక్కర్ ఇక్కడ శారీరక విభాగానికి ముఖ్యశిక్షికగా వ్యవహరించడంతో మహిళా సాధికారితకు ప్రాధాన్యత చేకూరింది.
- ప్రముఖ సంగీత దర్శకుడు, గాయకుడైన శంకరమహదేవన్ ఆలపించిన 'సర్వమంగళ మాంగల్యం' అనే విశ్వవిభాగ్ ప్రార్థన వీడియోను దత్తాజీ విడుదల చేశారు.
- విశ్వవిభాగ్‌కు చెందిన 22 మంది ప్రచారక్‌లు పాల్గొన్నారు.
- డాక్టర్‌జీపై నాగపూర్ కళాబృందం ప్రదర్శించిన నాటకం ప్రేరణదాయకంగా ఉంది.
- ప్రతీ కుటుంబం అత్యంత ప్రయాసతో రాకపోకలకు గాను కనిష్టంగా రూ. 3 లక్షలు, గరిష్టంగా రూ. 9 లక్షలు ఖర్చు చేసింది.

**పరస్పర సహకారానికి వేదిక:**
**శ్రీకాంత్ గుండవరపు, అమెరికా**


శ్రీకాంత్

విశ్వ సంఘ శిబిరం వేర్వేరు దేశాల నుంచి వచ్చిన వారి మధ్య పరస్పర సహకారానికి వేదికగా మారిందని అమెరికా సేవా ఇంటర్నేషనల్ విభాగానికి ప్రెసిడెంట్‌గా వ్యవహరిస్తున్న శ్రీకాంత్ గుండవరపు తెలిపారు. తొలిసారిగా శిబిరంలో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ తమ విభాగం తరఫున 10 మంది వచ్చినట్టు తెలిపారు. శిబిరం ద్వారా పొందిన అనుభవం అనూహ్యమైంది. అంతటా ఆధ్యాత్మిక భావన తొణికిసలాడింది. వేర్వేరు దేశాల నుంచి వచ్చిన అనేక మందిని కలుసుకునే అద్భుతమైన అవకాశం లభించింది. అందరిలోనూ కనిపించిన సేవాభావం అబ్బురపరిచింది. పరస్పరం సహకరించుకోవడంలో ఆత్మీయ భావం వెల్లివిరిసింది అని ఆనందం వ్యక్తం చేశారు. ఇతర దేశాల్లో పాటిస్తున్న పని పద్ధతులను పరస్పరం పంచుకోవడం ఇక్కడే సాధ్యమైంది. అనుభవజ్ఞులైన అఖిలభారతీయ అధికారులు చేసిన ప్రసంగాల నుంచి ఎన్నో విషయాలను నేర్చుకున్నాం అని చెప్పారు.

**కెన్యాలో నీటి సమస్య.. అమెరికాలో ఆహారం, ఆరోగ్యం అభద్రత**

ఇతరదేశాల నుంచి వచ్చినవారిని కలిసినప్పుడు భారతీయ విలువలకు ప్రోత్సాహం, సేవా కార్యక్రమాలు, విద్య, వైద్యం, ఆరోగ్యం, ఆహారం వంటి విషయాలను చర్చించుకున్నట్టు శ్రీకాంత్ తెలిపారు. ఐరోపా, ఆఫ్రికా దేశాల్లో అనుసరిస్తున్న విధానాలు కూడా చర్చకు వచ్చాయి. కెన్యాలో నీటి సమస్య, అమెరికాలో ఆహారం, ఆరోగ్యానికి సంబంధించిన అభద్రతపై ఎలా పనిచేయాలనే దానిపై ఒక కార్యాచరణ రూపకల్పనకు నిర్ణయించినట్టు చెప్పారు.

**సేవా ప్రాజెక్టులకు సాయం**

శిబిరంలో భాగంగా దక్షిణాఫ్రికా, బాంగ్లాదేశ్, నేపాల్, ట్రినిడాడ్, గయానా వంటి దేశాల్లో సేవా ప్రాజెక్టులను పూర్తి చేయడంలో పరస్పరం సహాయం చేసుకోవాలని తీర్మానించినట్టు శ్రీకాంత్ తెలిపారు. ఆ క్రమంలో అందివచ్చిన టెక్నాలజీని వినియోగించుకుంటూ, అందుబాటులో ఉన్న నెట్‌వర్క్‌ను విస్తరించడంపై దృష్టి పెట్టినట్టు తెలిపారు.

**పెళ్లికి వచ్చినట్టుంది**

అమెరికాలో ఉంటున్నప్పటికీ తన స్వస్థలం భాగ్యనగరమేనని శ్రీకాంత్ చెప్పారు. శిబిరం ఒక వైపు మేధోమథనానికి మార్గం చూపుతూనే మరోవైపు వివాహ వేడుకను తలపించింది. వచ్చినవారందరితో మమేకమై వారితో మాట్లాడిన తర్వాత పెళ్లిలోలాగా బంధువులను, ఆప్తులను, మిత్రులను కలుసుకున్న అనుభూతి తనకు కలిగిందని ఆయన భావోద్వేగంతో చెప్పారు.

ఈ శిబిరంలో సహసర్‌కార్యవహలు డాక్టర్ కృష్ణగోపాల్, ముకుంద,అఖిలభారత సేవాప్రముఖ్ పరాగ్ అభ్యంకర్, అఖిలభారతీయ కార్యకారిణి సదస్యులు భాగయ్య, మన్మోహన్ వైద్య, సురేజ్‌జీ సోని, సేవికాసమితి ప్రముఖ కార్యవాహిక సీతక్క, సహకార్యవాహిక అల్కా తాయి, మహిళా సమన్వయ ప్రముఖ్ చందా తాయి సాత్యే, ప్రజ్ఞాప్రవాహ అఖిలభారత సంయోజక్ నందకుమార్ మొదలగు ప్రముఖ అఖిలభారతీయ స్థాయి కార్యకర్తలు పాల్గొని మార్గదర్శనం చేశారు. ★






# తంజావూరు సరస్వతీ

**తం**జావూరు సరస్వతి మహల్ గ్రంథాలయం నేటికీ ఒక అద్భుతం. ఇలాంటివి ఇంకొన్ని- చెన్నై కన్నెమరా పౌర గ్రంథాలయం, ఇండియా ఆఫీస్ గ్రంథాలయం, బొంబాయి కేంద్ర గ్రంథాలయం, బిహార్ ఖుదాబక్ష్ ప్రాచ్య గ్రంథాలయం, అహమ్మదాబాద్ లాల్జాయి దళపత్‌బాయి విద్యా మందిరం, ఢిల్లీ పౌర గ్రంథాలయం, వెంకటగిరి సంస్థాన గ్రంథాలయం,హైదరాబాద్ శ్రీకృష్ణ దేవరాయ ఆంధ్ర భాషా నిలయం, రాజమహేంద్ర వరం గౌతమీ గ్రంథాలయం, అనకాపల్లి శారదా గ్రంథాలయం, వేటపాలెం సారస్వత నికేతన్, విజయవాడ రామమోహన గ్రంథాలయం, నెల్లూరు వర్ధమాన సమాజం. వీటిలో మొదట పేర్కొన్న సరస్వతి మహల్ ఎంతో చారిత్రక నేపథ్యం కలిగినది. అలాంటి జ్ఞానఖనిని ఆంగ్ల ప్రభుత్వం ప్రపంచ మార్కెట్‌లో అమ్మకానికి పెట్టింది.

సరస్వతీ మహల్ అంటే తమిళ చోళుల, తెలుగు నాయకుల, మహారాష్ట్రుల సంస్కృతుల సమ్మేళనం. తెలుగు సాహిత్యానికి, ఆంధ్రతేజానికి నీరాజనాలెత్తిన విజయనగరం సామ్రాజ్య పతనం తరువాత ఆంధ్ర భాషామతల్లి పెనుగొండ, చంద్రగిరి మొదలైన దుర్గాలలో తలదాచుకొన్నది. కొద్దికాలంలోనే చీకటిమబ్బులు తొలగిపోగా తెలుగుతల్లి తంజావూరు సంస్థానంలో దాదాపు రెండు శతాబ్దాల పాటు కవితా విహారం చేసింది. తంజావూరు నేలిన రఘునాథ భూపాలుడు (1600-1634), విజయరాఘవుడు (1634-1677) కవితా హృదయం కల వారేగాక, కవి పోషకులు. కృష్ణాధ్వరి, చేమకూర వెంకటకవి, కవి చౌడప్ప, రంగాజమ్మ, రుద్రమాంబ మొదలైన కవులను పోషించారు. వీరి తరువాత మహారాష్ట్ర ప్రభువుల సాహిత్యసేవ చరిత్రాత్మకమైనది.



మహారాష్ట్ర ప్రభువుల్లో 1వ శహజీ, 1వ ఏకోజీ, 2వ శహజీ, 1వ శరభోజీ, 1వ తులాజాజి, 2వ ఏకోజీ, 2వ తులజాజీ, 2వ శరభోజీ (1797-1838) మొదలైన రాజుల కాలంలో రెండు వందల సంవత్సరాల పాటు, కావ్యాలు, ప్రబంధాలు, యక్షగానాలు, నాటకాలు, ద్విపదలు, శతకాలు, నిఘంటువులు, దండకాలు, గేయాలు వేల సంఖ్యలో వెలువడినాయి.

మహారాష్ట్ర రాజులలో చివరివాడైన 2వ శరబోజీ సంగీత సాహిత్య, నృత్య విద్యా పోషకుడు. వాటిని ప్రోత్సహించడానికి సరస్వతీ మహాల్ అనే కమనీయ మైన భవనాన్ని కన్నుల విందుగా తీర్చిదిద్దాడు. సుందరము, కళాత్మకము అయిన ఈ భవనంలో తన ముందుతరం వాళ్లు, తాను అనేక వ్యయప్రయాసల కోర్చి సేకరించిన రత్నఖనితో సమానమైన వ్రాతప్రతులను భద్రపరిచాడు. ఉత్తమ గ్రంథ సంకలనంలో ఆయనకు గల అభిరుచి ఈ చాటుపద్యంతో తెలుస్తుంది.

*'సంబళము చేసి నిలిపిన*
*నింబుననే పుస్తకంబు నెక్కడనైనా*
*సంభాళించుక తెచ్చెద*
*శంబరహర తుల్యరూప! శరభోజి నృపా!'*

1820-1830 మధ్యకాలంలో శరభోజి మహారాజు కాశీయాత్ర చేశాడు. ఆ సందర్భంలో తనకు లభించిన వ్రాతప్రతులను ధనమిచ్చి కొన్నాడట. ఆపై పైకం నిండుకుంది. ఇంతలో ఓ పండితుడు తన వ్రాతప్రతులను రాజుకు అమ్మ జూపాడట. మెడలోని వజ్రాలహారాన్ని ఇచ్చి వజ్ర వైఢూర్యాల కంటే విలువైన గ్రంథాలను సేకరించాడట. ఆ తరువాత జాంబునాధ భట్ లాండగాయి, పతంగ అవదూత స్వామి, కాగల్‌కర్, ధవలేఖర్, ఎన్.సుబ్రహ్మణ్యశాస్త్రి, మొదలైన మహనీయులెందరో తమ వద్దనున్న వ్రాతప్రతులను ఈ గ్రంథాలయానికి బహూకరించారట.

సరస్వతీ మహల్‌లో దాదాపు 40,000 పైగా వ్రాతప్రతులు ఉన్నాయి. అందులో సంస్కృతం 30,000. ఇంకా మరాఠీ 5000, తెలుగు 2,500, తమిళం 2000, ఇతర భాషాప్రతులు 500



ఉన్నాయి. వీటిలో ఎక్కువ తాళపత్ర గ్రంథ్రాలే. అందుకే ఎ.సి.బర్నెల్ 'ప్రపంచంలోని వ్రాత ప్రతుల గ్రంథాలయాలలో ఇది ముఖ్యమైనదనీ, ప్రసిద్ధమైనదనీ, ఇన్ని సంస్కృత వ్రాతప్రతులు ప్రపంచంలో మరెక్కడా లేవని రాశారు. డా॥ బ్లూహార్ అనే జర్మన్ పండితుడు 'అత్యంత ఉపయోగకరమైన ఇన్ని ప్రసిద్ధ గ్రంథాలు ఎంత సొమ్ము వెచ్చించినా ఎక్కడా లభించవు, కళ్లారా చూడటానికైనా దొరకవు అని వ్యాఖ్యానించాడు. నిజానికి ఆ కాలంలో కవులకు అదొక యాత్రాస్థలం.

ఇక్కడ తత్వశాస్త్రం, తర్కశాస్త్రం, సంగీతం, శిల్పం, లలితకళలు, సిద్ధ ఆయుర్వేద వైద్య గ్రంథాలు, అశ్వశాస్త్రం, గజశాస్త్రం, విమానశాస్త్రంపై చాలా గ్రంథాలు లభిస్తున్నాయి. ఇవిగాక మహారాష్ట్ర ప్రాంత పాలకులు రాసిన అనేక రాజపత్రాలు, పరిపాలనా వ్యవహార పత్రాలు, డైరీలు, రాచరికపు జమా ఖర్చులు ఇంకా ఎన్నో ఉన్నాయి. ఇవి చాలా వరకు అముద్రితాలు. వీటిపై పరిశోధనలు జరగాలి.

అపురూప ముద్రిత గ్రంథాలకు ఇది గొప్ప నిధి. శరభోజి సాహిత్య పిపాసి, సుమారు 4000 ముద్రిత గ్రంథాలను సేకరించాడు. వీటిలో ఎక్కువ ఆంగ్ల గ్రంథాలే. ఇంకా లాటిన్, గ్రీకు, ఫ్రెంచ్, ఇటాలియన్ భాషల పుస్తకాలను సేకరించాడు. వీటిలో ముఖ్యంగా శరీరశాస్త్రం, వృక్ష, జంతు, సముద్ర శాస్త్రాలు, దేశదేశాల చరిత్రలు, ఆచారాలపై కూడా గ్రంథాలున్నాయి. అనేక ఆంగ్ల పత్రికలు బైండు చేయించి భద్రపరిచారు.

శరభోజీ మహారాజు సేకరించిన వ్రాతప్రతులకు, ముఖ్యంగా సంస్కృత గ్రంథాలకు డా॥ బర్నెల్ అనే జర్మన్ పండితుడు సూచీని తయారు చేయగా, 1933లో ఆంధ్ర విశ్వవిద్యాలయం వారు తెలుగు

# మహల్ రహస్యం




గ్రంథాల వివరణాత్మక సూచీని తయారు చేశారు. తరువాత గ్రంథాలన్నిటినీ మైక్రోఫిల్మ్ చేశారు. శరభోజీ కాలానికి ముందు నుండి గ్రంథాలయానికి అను బంధంగా ధన్వంతరీ మహల్ ఉంది. ఇందులో సర్వౌషధాలు భస్మాల రూపంలో, లేహ్యాల రూపంలో సీళ్లు వేసిన సీసాల్లో భద్ర పరిచారు. భారత ప్రభుత్వం వారి దేశీయ వైద్య పరిశోధక సంస్థ కొన్ని రోజులపాటు ఈ గ్రంథాలయంలోని వైద్య గ్రంథాలపై పరిశోధన చేయ నిశ్చయించుకున్నది. ఆయుర్వేదం, అల్లోపతి, సిద్ధ, యునాని వైద్య విధానాలపై పండితులను రప్పించి 18 సంపుటాలుగా "శరబేంద్ర వైద్య మురైగళ్" పేరున సిద్ధం చేశారు. వీటిలో క్యాన్సర్, క్షయ, మధుమేహం వంటి దీర్ఘవ్యాధులకు నివారణోపాయాలు ఉన్నాయి.

సరస్వతీ మహల్‌కూ తెలుగు సాహిత్యానికీ మధ్య అనుబంధం గురించి తెలుసుకోవాలంటే వేటూరి ప్రభాకరశాస్త్రి రచనలను గురించి తెలుసుకోవాలి. అంతకంటే ముందు వారి జీవితం లోనికి తొంగి చూడాలి. కృషితో ఋషిత్వాన్ని పొంది తమ యావజ్జీవితాన్ని సాహిత్యంనే పండించుకొని అంకితభావంతో పనిచేసిన వారి వాఙ్మయ సేవ అమోఘం. వాఙ్మయ చరిత్రలో నిత్యస్మరణీయులు వేటూరివారు. నాడు సాహిత్యానికి, సంస్కృతికి కేంద్రం మద్రాసు.

కందుకూరి వీరేశలింగం పంతులు, వేదం వేంకటరాయశాస్త్రి, కొక్కొండ వెంకటరత్నం పంతులు వంటి ఉద్దండ పండితులకు చెన్నపట్టణం నిలయం. ప్రభాకరశాస్త్రి 1906లో మద్రాసు చేరారు. ఆయన మద్రాసు వెళ్లకపోతే ఆంధ్రదేశం ఎంతో నష్టపోయేది. 22-08-1910న మద్రాసు ప్రభుత్వ ఓరియంటల్ మాన్యు స్క్రిప్టు లైబ్రరీలో తొలుత కాపీయిస్టు (లేఖకుని) గా రూ.20-1-25ల వేతనంపై చేరారు. లేఖకుని నుండి క్యూరేటర్‌గా మారి తెలుగు పుస్తకాల కేటలాగు తయారు చేశారు. ఆ సందర్భంలోనే కొన్నేళ్లపాటు చెన్నపురి నుండి బరంపురం వరకు తెలుగు నాడు అంతటా ప్రాచీన గ్రంథ సేకరణార్థం పర్యటించారు. ప్రాచీన గ్రంథ సేకరణార్థం మద్రాసు ప్రభుత్వం మానవల్లి రామకృష్ణ కవిని, ప్రభాకరశాస్త్రిని ఎన్నిక చేసింది. వీరిరువురు కొన్ని సంవత్సరాలపాటు ప్రాచీన తాళపత్ర ప్రతులకై తిరిగారు. ఆ సందర్భంలోనే నెల్లూరు, ప్రకాశం జిల్లా ప్రాంతంలో దీపాల పిచ్చియ్యశాస్త్రి, దివి నరసింహాచార్యులువారు (కృష్ణాజిల్లా) శాస్త్రి గారికి బాగా సాయం చేశారు.

1916లోనే మద్రాసు ప్రభుత్వ ఆదేశానుసారం మానవల్లి రామకృష్ణ కవి, వేటూరి ప్రభాకరశాస్త్రి సరస్వతీ మహల్ లైబ్రరీలోని పుస్తకాల విలువల వివరాలు తేల్చడానికి కొన్ని మాసాలు పనిచేశారు. అంతకు ముందే 1914లో పరిశోధనా పిపాసతో తంజావూరు వచ్చారు.

ఇంతటి మహోన్నత గ్రంథాలయానికి బ్రిటిష్ జాతి తలపెట్టిన హాని గురించి, ఇందులో కీలకంగా వ్యవహరించి భంగపడిన పెంట్‌లాండ్ గురించి తెలుసుకోవాలి. బ్రిటిష్ రాజకీయ నాయకుడు జాన్ సింక్లైర్ 1వ బేరన్ లార్డ్ పెంట్‌లాండ్‌ను మద్రాసు గవర్నర్‌గా నియమించారు. నియామకం జరిగిన తరువాత 32 రోజులు ఓడలో ప్రయాణించి అక్టోబరు 29, 1912న మద్రాసు చేరుకున్నాడు. ఇతడు 1912-1919 మధ్యకాలంలో మద్రాసు గవర్నర్‌గా పనిచేశాడు. మొదటి ప్రపంచ యుద్ధం జరిగినది అప్పుడే. ఈతడు పంబన్ ద్వీపాన్ని భారత ప్రధాన భూభాగంతో కలుపుతూ వంతెన నిర్మించాడు. మద్రాసు పట్టణ ప్రణాళికను 1914లో చేపట్టాడు. 1వ ప్రపంచ యుద్ధానికి నిధులు, పౌరులను సరఫరా చేశాడు. దక్షిణ రైల్వే ప్రధాన కార్యాలయం (ఎమ్&ఎస్.ఎమ్) రైల్వే భవనానికి శంస్థాపన చేశాడు. రాయపురం హాస్పటల్, స్కూలుకు 1913 డిసెంబరు 19న పునాది వేసాడు. దీనివలన ఆర్థిక ఇబ్బందులు వచ్చాయి. ఆ సందర్భంలో తంజావూర్ సరస్వతి మహల్ లైబ్రరీని అమ్మడానికి ప్రయత్నించాడని ఒక వార్త ప్రజలకు తెలిసింది. దానితో ప్రజలు పెద్ద ఎత్తున ఆందోళనకు దిగారని వెంటనే ఆలోచనను విరమించుకున్నాడని ప్రజలు అనుకునేవారు. (వాస్తవం ఇది కాదు).

వేటూరి ప్రభాకరశాస్త్రి అసంపూర్ణ ఆత్మకథ 'ప్రజ్ఞా ప్రభాకరము' తన అనుభవాలను గ్రంథస్థం చేశారు. నాడీ గ్రంథము అనే అధ్యాయంలో ఇలా వ్రాశారు. "తంజావూరిలో పరిశీలించిన గ్రంథముల విషయమున జరుపవలసిన తర్వాతి కార్యములను జరుపుటకు మద్రాసులో మేము కొంత పని చేయవలసియుండుటచే మూడు నాలుగు నెలలు మద్రాసులోనే యుంటిమి. అప్పుడు మద్రాసు గవర్నర్‌గా పెంట్లండు దొర గారుండిరి. ఆయన్నెవరో ఇంగ్లాండు వారో, జర్మనీవారో ప్రేరేపించిరట! తంజావూరి లైబ్రరీని మాకు గొని పెట్టవలసినది", అందుకై ఆ లైబ్రరీ విలువ కట్టుటకు గ్రంథముల పరిశీలనము జరుపవలెనని మమ్మందుకు తంజావూరు పంపిరి. ఈ రహస్యము పైకి పొక్కినది. గవర్నరు గారు తమ తంత్రము కట్టిపెట్టిరి". (పేజీ 139).. ఒక విధముగా మేమక్కడికి వెళ్లి జరిపిన పరిశీలనము వ్యర్థమైనది. కాని వారు వ్రాసిన తంజావూరు కేటలాగులు లైబ్రరీ వారు వుపయోగించుకొనిరి. పుస్తకములన్నింటిని సరిగి గుర్తించారు, గణించారు. ఈ విధంగా ఈ లైబ్రరీని కాపాడుకో గలిగారు.

శ్వేతజాతికి వ్యాపార వస్తువు కానిదేదీ లేదు. షాజహాన్ కట్టించిన తాజ్‌మహల్‌ను 1825లో బెంటిక్ అమ్మజూపాడు. కాని కొన్ని అవాంతరాలవల్ల అది ఆగిపోయింది. మరోసారి 1899లో కర్జన్ అమ్మజూపాడు. ఫిబ్రవరి 7, 1899 నాడు ఆగ్రా నగరంలో తాజ్‌మహల్ వేలం వేయడానికి నిర్ణయం జరిగింది. కాని అది కొన్ని అనివార్య కారణాల వల్ల ఆగిపోయింది.


***1. ప్రజ్ఞా ప్రభాకరం: వేటూరి ప్రభాకరశాస్త్రి***

***2. ఇ.టి.వి. భారత్, తేది. డిసెంబరు 9, 2025***

***3. శ్రీ వేటూరి ప్రభాకర శాస్త్రి (1888-1950) జీవితం వాఙ్మయసేవ : డా॥ ప్రాచిరాజు శేషగిరిరావు***

***4. తెలుగు రాతప్రతుల వివరణాత్మక కేటలాగు (తంజావూరు మహారాజ సెర్ఫోజీ సరస్వతీ మహల్ గ్రంథాలయం: సుందర శర్మ.***

**5. The Right Honourable John Sincair, Lord PentLand G.C.S.I a memoir, by Lady Pent Land (Page 131 to 159)**

***6. ప్రసిద్ధ గ్రంథాలయాలు: వెలగా వెంకటప్పయ్య***





**డా. కాశింశెట్టి సత్యనారాయణ**

విశ్రాంత ఆచార్యుడు

భారతీయ మజ్దూర్ సంఘ్(బీఎంఎస్) అనేది శ్రమ జీవుల, కార్మికుల సంఘటన అని, దేశ ఆర్థిక రథ చక్రాలను ముందుకు తీసుకెళ్లే వ్యక్తులే శ్రమజీవులు, కర్షకులు అని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ సర్‌కార్యవాహ దత్తాత్రేయ హోసబలె అన్నారు. ఇన్ని రోజుల తర్వాత తిరిగి తెలంగాణ ప్రాంతంలో బీఎంఎస్ రాష్ట్ర కార్యాలయాన్ని పునఃనిర్మాణం చేశారని, దీని వెనుక అనేక మంది కార్యకర్తల కృషి ఉందన్నారు. డిసెంబర్ 25న భాగ్యనగరంలో బీఎంఎస్ తెలంగాణ ప్రాంత కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం విశ్వకర్మ సేవాసమితి, బీఎంఎస్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దత్తాత్రేయ హోసబలె హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కార్మిక రంగంలో బీఎంఎస్ ప్రథమ స్థానానికి చేరుకుందని, అయితే..ఇందుకు కార్యాలయం కారణం కాదని, కార్యాలయం లేని పరిస్థితుల్లో కూడా ఆ స్థాయికి చేరుకున్నామని అన్నారు. బీఎంఎస్ కార్యకర్తలు దేశ హితం, ఉద్యోగుల హితం, శ్రామికుల హితం కోసమే పనిచేస్తున్నారని, వారి మనసంతా వీటిపైనే లగ్నమై ఉంటుందన్నారు. అందులో కూడా మొదట బీఎంఎస్ సంఘటనా కార్యం గురించి, శ్రామికుల గురించి ఆలోచించిన తర్వాతే, వారి వ్యక్తిగతం గురించి ఆలోచిస్తారని ప్రశంసించారు. ఇదేమీ బీఎంఎస్ నినాదం కాదని, ఇదో జీవన శైలి అని, ఇది బీఎంఎస్ దృష్టికోణమని వివరించారు.

# బీఎంఎస్

త్యాగం, బలిదానమే బీఎంఎస్ చిహ్నమని, దీనిని స్థాపన నుంచే చెబుతూ వస్తున్నామని హోసబళే గుర్తు చేశారు. అయితే.. ఇదేమీ శబ్దాల ఉచ్చారణ కాదని, దీని వెనుక మహాకార్యం నడుస్తోందని, దీని కోసం చాలామంది సర్వస్వాన్నీ అర్పణ చేసిన వారున్నారని, అలాగే అహోరాత్రాలు సంఘటన కోసం, బీఎంఎస్ కోసం తపస్సు చేశారని, అంతకంటే ఓ అడుగు ముందుకు వేసి, అవసరం అనుకుంటే బలిదానం కూడా చేశారన్నారు. బలిదానం కోసం ఎన్నడూ వెనుకడుగు వేయలేదన్నారు. ఈ గుణాల న్నింటికీ సంబంధించిన ఉదాహరణలు కోకొల్లలుగా ఉన్నాయని తెలిపారు.

వీటన్నింటివల్లే బీఎంఎస్ 70 సంవత్సరాలలో ప్రపంచవ్యాప్తంగా బృహత్ సంఘటనా శక్తిగా నిలబడిందని, అత్యంత పెద్ద శక్తిగా రూపాంతరం చెందిందని తెలిపారు. అయితే ఇదంతా కూడా




కేవలం కార్యాలయ భవనం వల్లే కాలేదని, త్యాగం, తపస్సు, పరిశ్రమ వల్ల, దేశం కోసం పనిచేయాలన్న దృష్టి కోణంతోనే ఇంత పెద్ద పని జరిగిందని స్పష్టం చేశారు. ఇలాంటి సైద్ధాంతిక భూమిక వల్ల, పరిశ్రమ వల్లే బీఎంఎస్ ప్రపంచంలోనే అగ్రగామి సంస్థగా నిలబడిందని, ఈ కారణాల వల్లే అందరూ బీఎంఎస్ చెప్పినట్లు వింటున్నారని తెలిపారు.

బీఎంఎస్ శ్రామికుల ఐక్యత, వారి ఆర్థిక పరిస్థితుల్లో అభ్యున్నతి, దేశహితం, పర్యావరణ సంరక్షణ వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకొని, భారతీయ మూలాల ఆధారంగా నిర్మితమైంది. ఆ క్రమంలో కార్యకర్తలకు శిక్షణను ఇచ్చింది. ఉద్యమాలు చేసింది. సైద్ధాంతిక భూమికపై కలిసొచ్చే వారితో ఓ జాబితా కూడా రూపొందించింది. ఈ కారణాల వల్ల కూడా ప్రపంచంలో బీఎంఎస్ గురించి కార్మికులు, శ్రామికులు, సాధారణ ప్రజలు వినడానికి ఉత్సుకతను ప్రదర్శిస్తున్నారని వివరించారు. అలాగే బీఎంఎస్ ఉద్యమ రూపాన్ని అధ్యయనం చేయడానికి ముందుకు కూడా వస్తున్నారని తెలిపారు.

బీఎంఎస్ వ్యవస్థాపకులు దత్తోపంత్ ఠేంగ్డే చైనాలో పర్యటించారు. అక్కడ రేడియోలో ప్రసంగించారు. ఆ ప్రసంగానికి అక్కడి కరుడు గట్టిన కమ్యూనిస్టులు కూడా మంత్ర ముగ్ధులయ్యారు. బీఎంఎస్ ఇంత పటిష్ఠంగా, వేగంగా ఎలా సంఘట నాత్మక రూపం తీసుకుందో చెప్పాలని ఠెంగ్డేజీని వారు కోరారని హోసబళే గుర్తు చేశారు. అప్పటి నుంచి నేటి వరకు ప్రపంచ వేదికలపై బీఎంఎస్ సిద్ధాంతాన్ని, భావజాలాన్ని ప్రత్యేకంగా ప్రస్తావిస్తున్నారని అన్నారు.

శ్రామికుల వికాసం, దేశ వికాసం, ఈ ప్రపంచంతో సమతుల్యం, సమన్వయం, అలాగే ప్రపంచంలోని వివిధ రంగాలను సమన్వయం చేయడం, సామరస్యపూర్వకంగా ఓ శ్రామిక కుటుం బాన్ని నిర్మించడం అనే భావన అత్యంత విశిష్ట మైందని, ఇతరులకు ఇది అసాధ్యమైందని, అలాంటి సైద్ధాంతిక భూమికను బీఎంఎస్ ప్రపంచానికి అందించిందన్నారు.

వీటన్నింటి నేపథ్యంతో అనేక మంది బీఎంఎస్ వైపు ఆకర్షితులవుతున్నారని, కలిసి వస్తున్నారని అన్నారు. బీఎంఎస్ ఎదిగిన విధానం భారతీయులను కూడా ఆశ్చర్యపరిచిందని తెలిపారు. ఠెంగ్డేజీ నుంచి స్ఫూర్తి పొందిన వారు, కార్యకర్తలు బీఎంఎస్ ధ్యేయాన్ని ప్రజల ముందు ఉంచారన్నారు.

బీఎంఎస్ కార్యాచరణ కేవలం ఇటుకలు, మట్టి, రాళ్లు, సిమెంటు భవనాల ద్వారా జరగలేదని, కార్యకర్తల మనస్సు, కుశాగ్ర బుద్ధి, మనుష్యుల ప్రయత్నం, సైద్ధాంతికత, సమాజంలో బీఎంఎస్ సంఘట నను ప్రేమించే వారి వల్ల జరిగిందన్నారు.

# భవనంతో పాటు కార్యాచరణా ఎదగాలి

ప్రేమ, త్యాగం, బలిదానం, సైద్ధాంతికతే బీఎంఎస్ పునాదులు అని అభివర్ణించారు. వీటి ఆధారంగా మజ్దూర్ సంఘ్ సంఘటన నిలబడిందన్నారు.

కానీ భౌతికంగా చూసుకుంటే ఓ కార్యాలయం అత్యంత ఆవశ్యకమని అన్నారు. కార్యాలయంలో వసతులు కూడా అవసరమేనని, పని విస్తరిస్తోందని, అందుకే డాక్యుమెంటేషన్, కమ్యూనికేషన్ వ్యవస్థ, సభ్యత్వం కూడా కావాలని, అయితే మజ్దూర్ సంఘ్‌లో ఆర్థిక దృష్టికోణం, స్వదేశీ, ఆత్మనిర్భరత లాంటి విషయాలపై కూడా ఆలోచించాల్సిన అవసరం ఉందని నొక్కి చెప్పారు. అలాగే కార్యకర్తలకు ఎప్పటికప్పుడు శిక్షణ ఇస్తూ ఉండాలని సూచించారు.

భారత ప్రభుత్వం తాజాగా కార్మికులకు సంబంధించి లేబర్ కోడ్‌లను తీసుకొచ్చిందని తెలిపారు. వీటిని కేవలం జాతీయ స్థాయి కార్యకర్తలే కాకుండా క్షేత్ర స్థాయి కార్యకర్తలు కూడా అధ్యయనం చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. కేవలం శారీరక శ్రమ సరిపోదని, బుద్ధి బలాన్ని ప్రదర్శించాలని పిలుపునిచ్చారు. ప్రతి స్థాయిలో కూడా అధ్యయనం చేసే కార్యకర్తలు, ఆందోళనలు, సమావేశాలు నిర్వహించే కార్యకర్తలు కూడా కావాలని దత్తాత్రేయ హోసబళే అన్నారు.

బీఎంఎస్ ప్రపంచంలోనే అతిపెద్ద సంస్థ అని, కొత్త కొత్త కార్యాలయాలకు భవన నిర్మాణంతో సరిపుచ్చుకో కూడదని, కార్యాచరణ కూడా విస్తరించాలని తెలిపారు. తద్వారా కార్యకర్తల నిబద్ధత, సమర్పణా భావం, విస్తరించాలని హోసబళే సూచించారు. నాలుగు అంతస్తుల కార్యాలయంలో సిద్ధాంతాన్ని పది అంతస్తుల స్థాయిలోకి తీసుకెళ్లాలని సూచించారు.



హోసబళే భాగయ్య సురేంద్రన్

**కార్యాలయ ప్రారంభోత్సవంతో ఆనందం, స్వాభిమానం : భాగయ్య**

బీఎంఎస్ ప్రాంత కార్యాలయ నూతన భవన ప్రారంభోత్సవం వల్ల ఆనందంతో పాటు స్వాభిమానం కలుగుతోందని ఆరెస్సెస్ అఖిల భారతీయ కార్యకారిణి సదస్యులు భాగయ్య అన్నారు. ఓ వ్యక్తి జీవితంలో ఇల్లు కట్టుకోగానే ఆనందంతో పాటు ఓ స్థానం ఏర్పడుతుందని, అలాగే సంస్థ జీవితంలో కూడా కార్యాలయం కట్టుకున్న తర్వాత ఓ స్థానం ఏర్పడుతుందని, బీఎంఎస్‌కి కూడా ఇదే తరహా స్థానం ఏర్పడిందన్నారు. బీఎంఎస్ కార్యకర్తలు తమ రక్తాన్ని చెమటగా మార్చి, పైసా పైసా కూడబెట్టి కార్యాలయాన్ని కట్టుకున్న సందర్భంగా బీఎంఎస్ కార్యకర్తలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

బీఎంఎస్ ప్రారంభం నుంచీ ప్రభుత్వంపై ఆధారపడకుండా సంస్థ మనుగడ కోసం కేవలం శ్రామికులు, కార్మికులు తమ రక్తాన్ని చెమటోడ్చి సంపాదించిన ధనంతో ముందుకు సాగాలనే సంప్రదాయాన్ని ఇప్పటికీ ఆచరిస్తోందని అన్నారు. మనకు సుఖం ఉండాలి కానీ.. సుఖంపై కోరిక ఉండకూదని సూచించారు. సుఖపడాలనే కోరికకు లొంగిపోయేవారు రాజకీయాలకు, అహంకారానికి లొంగిపోతారన్నారు. బీఎంఎస్ కుటుంబం, కార్యకర్తలు అత్యంత సుఖంగా జీవించాలని, అయితే ఒక్క పైసా కూడా వృథా చేయవద్దని కోరారు. అలాగని పిసినారులు కారాదని, అనవసర ఖర్చులు మాత్రం చేయవద్దన్నారు. సంఘటితంగా ఉన్న వారు అసంఘటిత కార్మికుల కోసం సమయం వెచ్చించాలని భాగయ్య పిలుపునిచ్చారు.

**బీఎంఎస్ ఎదుగుదలలో తెలుగువారి పాత్ర: సురేంద్రన్**

బీఎంఎస్ అఖిల భారతీయ సంఘటనా కార్యదర్శి సురేంద్రన్ మాట్లాడుతూ బీఎంఎస్ 70 సంవత్సరాలను పూర్తి చేసుకొని, 71 పడిలోకి అడుగు పెట్టిందని తెలిపారు. 1986 లో ప్రారంభమైన ఈ కార్యాలయం నేడు భవ్యంగా మారిందని, ఇందులో వేలాది కార్యకర్తల శ్రమ ఉందన్నారు. ఇది ఇప్పుడు కళ్లకు కట్టినట్లుగా కనిపిస్తోందన్నారు. బీఎంఎస్ అనేది ప్రపంచంలోనే బృహత్తరమైన సంస్థ అని అన్నారు. సంస్థ రెండుసార్లు ప్రథమ స్థానంలోకి వచ్చిందని, ఇందులో తెలుగు రాష్ట్రాల పాత్ర కూడా ఉందని గుర్తు చేశారు. 1989, 2002లో అత్యధిక సభ్యత్వాలు చేసిన రాష్ట్రం సంయుక్త తెలుగు రాష్ట్రమని గుర్తు చేశారు. బీఎంఎస్ అనేది అత్యంత పెద్ద ట్రేడ్ యూనియన్ అని, ఇందులో 5,836 యూనియన్లు బీఎంఎస్ తో కలిసి నడుస్తున్నాయన్నారు.

బీఎంఎస్ తెలంగాణ ప్రాంత కార్యాలయం ప్రారంభం కావడం ఆనందంగా ఉందని బీఎంఎస్ జాతీయ అధ్యక్షులు హిరణ్మయి పాండ్య అన్నారు. ఇందు కోసం చాలా మంది కార్యకర్తలు చెమటోడ్చారన్నారు. ఈ నూతన కార్యాలయం కార్యకర్తలందరికీ ప్రేరణాదాయకమని అభివర్ణించారు. నూతన కార్యాలయం ప్రారంభం కావడంతో కార్యకర్తల బాధ్యత కూడా పెరిగిందన్నారు.

(వీఎస్‌కే-తెలంగాణ సౌజన్యంతో)



గ్రామీణ పేదల అభ్యున్నతికి సంబంధించినంత వరకూ ఇది నిజంగా ఒక అద్భుతమైన పథకం. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎం.జి.ఎన్.ఆర్.ఇ.జి.ఏ) పేరును పూజ్య బాపు గ్రామీణ రోజ్‌గార్ యోజనగా మార్చడం గాంధీజీకి మరింతగా ఔన్నత్యాన్ని కల్పిస్తుందే తప్ప దాన్ని ఏమాత్రం కించపరచడం కాదు. అదే విధంగా ఈ పథకం వల్ల గ్రామీణ పేదలకు మరింతగా ఉపాధిని కల్పించే అవకాశమే ఉంది తప్ప వారిని ఆకలి దప్పులతో మాడ్చడం జరగదు. కేంద్ర మంత్రి వర్గం ఈ జాతీయ ఉపాధి హామీ పథకం పేరును మార్చాలనే నిర్ణయం తీసుకుంది. గ్రామీణ పేదలకు ఏడాదికి 100 రోజులు మాత్రమే ఉపాధి కలిగేది. ఇప్పుడు దాన్ని 125 రోజులకు పెంచారు. అంతేకాదు, గ్రామీణ పేదలకు చెల్లిస్తున్న దిన భత్యాన్ని 240 రూపాయలకు పెంచారు. పైగా కేంద్ర ప్రభుత్వం ఈ పథకం కోసం ఏకంగా రూ. 1.51 లక్షల కోట్లు కేటాయించడం న భూతో న భవిష్యతి లాంటిది.



# ఉపాధి పథ

సుమారు 20 ఏళ్ల క్రితం జాతీయ గ్రామీణ ఉపాధి పథకం (ఎన్.ఆర్.ఇ.జి.ఏ)గా ప్రారంభమైన ఈ కార్యక్రమం ఆ తర్వాత కొద్ది సంవత్సరాలకే మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంగా మారిపోయింది. గ్రామీణ పేదలకు, పేద రైతులకు, రైతు కూలీలకు ఏడాదిలో వంద రోజులు కల్పించి వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయాలన్న ఉద్దేశంతో రూపొందించిన కార్మిక చట్టం, సామాజిక సంక్షేమ పథకం ఇది. ఇది గ్రామీణ పేదలకు 'పని హక్కు' కల్పించింది. ఈ పథకానికి పేరు మారడం అన్నది ఇది మొదటిసారి కాదు. మొదటగా అక్టోబర్ 2, 2009న ఈ పేరును మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంగా మారింది. అయితే, అప్పట్లో దీని పేరును మార్చారే తప్ప నిధులను పెంచడం, ఈ పథకాన్ని విస్తరించడం వంటివేవీ జరగలేదు. ఈ పేరును పూజ్య బాపూజీ గ్రామీణ ఉపాధి పథకంగా ప్రస్తుతం కేంద్ర ప్రభుత్వం మార్చదలచుకున్న తర్వాత దీనికి నిధులను పెంచడం,




దీన్ని ప్రాథమిక సదుపాయాల కల్పనకు, పట్టణాభివృద్ధికి కూడా విస్తరించడం, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన వికసిత్ భారత్ కార్యక్రమంలో దీనిని కూడా భాగం చేశారు జరిగింది. ఈ పథకానికి సంబంధించిన చట్టం పేరును వికసిత్ భారత్ గ్యారంటీ ఫర్ రోజ్గార్ అండ్ అజీవికా మిషన్ (గ్రామీణ్) బిల్, 2025గా పార్లమెంట్‌లో డిసెంబర్ నెలలో ప్రవేశపెట్టారు.

**పథకానికి మెరుగులు**

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకాన్ని ప్రక్షాళన చేయడం, దీన్ని మరింత మెరుగుపరచడం, మారుతున్న పరిస్థితులు, అవసరాలకు తగ్గట్టుగా పునర్నిర్మాణం చేయడం కేంద్ర ప్రభుత్వ ప్రధానోద్దేశం. కేవలం వంద రోజులు మాత్రమే పని దినాలు కల్పించే ఈ పథకాన్ని 125 రోజులకు విస్తరించడం ఈ కారణం వల్లే జరుగుతోంది. ఈ పథకాన్ని మరింతగా విస్తరించాలని కేంద్ర ప్రభుత్వం భావించి చాలా కాలంగా దీన్ని పరిశీలిస్తోంది. మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టానికి మరింత ప్రాధాన్యం, ప్రాభవం, ప్రాబల్యం కల్పించడానికి ఈ చట్టం పేరును పూజ్య బాపూజీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంగా మార్చడంతో పాటు, దీన్ని ప్రక్షాళన చేయడం అవసరమని కేంద్ర ప్రభుత్వం భావించింది. ఈ పథకం ద్వారా గ్రామీణ పేదలకు వంద రోజులు ఉపాధి కల్పించాలని గత ప్రభుత్వం ధ్యేయంగా పెట్టుకున్నప్పటికీ, ఏడాదికి 50 రోజులకు మించి ఉపాధి కల్పించ లేదు. ఇది 2024-25 వరకూ కొనసాగింది.

అంతేకాదు, దేశంలో వంద రోజుల పాటు ఉపాధి పొందిన గ్రామీణ పేద కుటుంబాల సంఖ్య ఇటీవలి వరకు 47 లక్షలు దాటలేదంటే ఆశ్చర్యం కలుగుతుంది. ఇక 2025లో అయితే, కేవలం 6.75 లక్షల కుటుంబాలు మాత్రమే వంద రోజుల ఉపాధిని పొందగలిగాయి. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఈ పథకంలోని లోపాల వల్ల ఈ పథకం ఉద్దేశం ఏ ఏడాదీ సవ్యంగా లక్ష్యాన్ని సాధించలేకపోయింది. ఈ కారణాల వల్లే కేంద్ర ప్రభుత్వం ఈ పథకాన్ని మరింత మెరుగుపరచి, దీని పని దినాలను వంద రోజుల నుంచి 125 రోజులకు పెంచి మరింత పటిష్టంగా అమలు చేయాలని నిర్ణయించింది. ఈ పథకం తీరుతెన్నులను కూలంకషంగా పరిశీలించి, లబ్ధిదారుల స్థితిగతులను కూడా పరిగణనలోకి తీసుకుని, దీన్ని మరింత ప్రయోజనకరంగా అమలు చేయడానికి సిఫారసులు, ప్రతిపాదనలు చేయడానికి ప్రభుత్వం 2022లో గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ పర్యవేక్షణలో ఒక ఉన్నతాధికార కమిటీని నియమించింది. ఈ కమిటీ గత ఏడాది తన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి సమర్పించింది. దీన్ని శాశ్వతంగా, పటిష్టంగా కొనసాగించడానికి ఆరవ ఫైనాన్స్ కమిషన్‌లో కూడా చేర్చింది. పార్లమెంట్ ఆమోదం, రాష్ట్రపతి అంగీకార ముద్ర పడిన ఈ పథకం ఏప్రిల్ 1, 2026 నుంచి అమలులోకి వస్తుంది.

**లబ్ధిదారులపై దృష్టి**

గతంలో మన్మోహన్ సింగ్ నాయకత్వంలోని యు.పి.ఎ ప్రభుత్వం ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు కొన్ని రాష్ట్రాలు పని దినాల విషయంలో తీవ్ర అసంతృప్తిని వ్యక్తం చేశాయి. ఈ పని దినాలను వంద రోజులకు పరిమితం చేయవద్దని, ఈ పరిమితిని పెంచాలని ఆంధ్రప్రదేశ్, రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్ తదితర రాష్ట్రాలు డిమాండ్ చేయడం ప్రారంభించాయి. అయితే, కేంద్రంలోని యు.పి.ఎ ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాల సలహాలు, సూచనలను పరిగణనలోకి తీసుకోలేదు. పని దినాలను వంద రోజులకు మించి పెంచితే రాష్ట్ర ప్రభుత్వాలే ఆ అదనపు ఖర్చును భరించాల్సి వస్తుంది. దీనివల్ల కొన్ని రాష్ట్రాలు పని దినాలను పెంచే



# కానికి కొత్త దశ, దిశ!

అవసరమున్నా పట్టించుకోలేదు. పని దినాలను పెంచడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చొరవ తీసుకోలేక పోతుండడంతో పని దినాల సంఖ్య పెరగకపోగా క్రమంగా తగ్గుతూ వస్తోంది. మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా, హిమాచల్ ప్రదేశ్, తెలంగాణ, కేరళ, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాలు తమ సొంత వనరులతో అదనపు పని దినాలకు అవకాశం కల్పించాయి.

మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద గ్రామీణ ప్రాంతాల్లోని పేద కుటుంబాలు, ముఖ్యంగా ఎటువంటి నైపుణ్యాలూ లేని కుటుంబాలు వంద రోజుల పాటు స్వచ్ఛందంగా ఉపాధి పొందడానికి అవకాశం ఉంటుంది. వాస్తవానికి, వంద రోజులు తగ్గకుండా ఉపాధి కల్పించాలని ఈ చట్టం నిర్దేశిస్తున్నప్పటికీ, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి, కేంద్రపాలిత ప్రాంతాల నుంచి నిర్దిష్టమైన అభ్యర్థన రానిదే జాతీయ గ్రామీణ ఉపాధి పథకం సాఫ్ట్‌వేర్ ఈ అభ్యర్థనలను స్వీకరించడం లేదు. మరో 50 రోజులు ఉపాధి పొందడానికి తాము అవకాశం కల్పిస్తున్నామని కేంద్ర ప్రభుత్వం పదే పదే ప్రకటనలు చేసినప్పటికీ, ప్రభుత్వ సాఫ్ట్‌వేర్‌ను మాత్రం మార్చలేదు. అడవుల్లో, లోయల్లో నివసిస్తున్న గిరిజనులు, ఆదివాసీలు 150 రోజుల పాటు ఉపాధి పొందడానికి అవకాశం ఉన్నప్పటికీ, వారికి అనుమతి మాత్రం మంజూరు కావడం లేదు. కరువు, కాటకాలు, ప్రకృతి వైపరీత్యాలు సంభవించిన గ్రామీణ ప్రాంతాల్లోని పేదలు కూడా 150 రోజుల పాటు ఉపాధి పొందడానికి అవకాశం ఉంది. కానీ, అమలులో ఇవన్నీ విఫలం అవుతున్నాయి.

**పెరిగిన అవకాశాలు**

కాగా, 2005లో ఈ పథకాన్ని ప్రారంభించిన తర్వాత ఇంత వరకూ దీని కింద 4,872 కోట్ల పని దినాలు గ్రామీణ ప్రాంత పేదలకు లభించాయి. దీని మీద కేంద్రానికి 11,74,692.16 కోట్ల రూపాయలు ఖర్చయ్యాయి. 2006-07లో మొదటగా 200 వెనుకబడిన గ్రామీణ జిల్లాల్లో ఈ పథకాన్ని ప్రయోగాత్మకంగా అమలు చేశారు. ఆ తర్వాత 2007-08లో మరో 130 జిల్లాలకు దీన్ని విస్తరించారు. 2008-09 నుంచి దేశవ్యాప్తంగా అమలు చేయడం ప్రారంభించారు. ఇది ఇలా ఉండగా, 2020-21లో కోవిడ్ విజృంభించిన సమయంలో ఈ పథకానికి డిమాండ్ బాగా పెరిగింది. సుమారు 7.55 కోట్ల గ్రామీణ పేద కుటుంబాలు ఈ పథకాన్ని పూర్తి స్థాయిలో ఉపయోగించుకుని లబ్ధిపొందాయి. కోవిడ్ లాక్‌డౌన్ సమయంలో లక్షలాది వలస కుటుంబాలు స్వస్థలాలకు తిరిగి రావడంతో దీనికి డిమాండ్ పెరిగింది. ఆ తర్వాత నుంచి గత నాలుగు సంవత్సరాలుగా ఈ పథకాన్ని ఉపయోగించుకుంటున్న వారి సంఖ్య క్రమంగా తగ్గడం ప్రారంభించింది. 2024-25 సంవత్సరానికి ఈ పథకాన్ని ఉపయోగించుకున్నవారి సంఖ్య 5.79 కోట్లకు తగ్గిపోయింది. పశ్చిమ బెంగాల్ రాష్ట్రంలో 2022 మార్చి నుంచి ఈ పథకాన్ని అమలు చేయకపోవడం వల్ల ఈ రాష్ట్రానికి సంబంధించిన గణాంక వివరాలు ఇందులో కలపలేదు. ఇక 2025-26లో డిసెంబర్ 12వ తేదీ వరకు ఈ పథకం కింద లబ్ధి పొందినవారి సంఖ్య 4.71 కోట్ల కుటుంబాలు మాత్రమే.

ఇటీవల కేంద్ర గ్రామీణాభివృద్ధి మంత్రిత్వ శాఖ ఈ పథకాన్ని మరింత విస్తృతంగా కొనసాగించ డానికి వీలుగా దీనికి అయిదేళ్లకు గాను 5.23 లక్షల కోట్ల రూపాయలు కేటాయించాలంటూ, వ్యయ ఆర్థిక కమిటీ (ఇ.ఎఫ్.సి)కి ఒక అభ్యర్థన పంపించింది. ఆర్థిక మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో పని చేసే ఈ కమిటీ ఏ పథకానికి ఎంత కేటాయించాలన్నది నిర్ణయిస్తుంది. జాతీయ గ్రామీణ ఉపాధి పథకం పేరును మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి పథకంగా మార్చిన యు.పి.ఎ ప్రభుత్వం "ఈ పథకాన్ని మరింత అంకిత భావంతో అమలు చేయడానికి, పేదలందరికీ సమానావకాశాలు కల్పించడానికి దీని పేరును మహాత్మాగాంధీ పేరుతో జోడిస్తున్నాం" అని ప్రకటించింది. అయితే, కేంద్ర ప్రభుత్వం దీని పేరును పూజ్య బాపూజీ గ్రామీణ ఉపాధి హామీ పథకంగా మార్చడం పట్ల కాంగ్రెస్ పార్టీతో సహా వివిధ పార్టీలు, వర్గాల నుంచి అభ్యంతరాలు వ్యక్తం అవుతున్నాయి. దేశంలో మొత్తం 47 పథకాలు నెహ్రూ, ఇందిరాగాంధీ, రాజీవ్‌గాంధీ పేర్లతో అమలు జరుగుతున్నాయి. ఇందులో 16 పథకాలకు రాజీవ్ గాంధీ పేరు పెట్టారు. మహాత్మా గాంధీ పేరుతో ఉన్న ఒకే ఒక్క పథకం ఈ గ్రామీణ ఉపాధి హామీ పథకం.

ఈ పథకం నుంచి మహాత్మాగాంధీ పేరును తొలగించడం వల్ల గాంధీజీకి తీరని అపచారం జరిగిందంటూ కాంగ్రెస్ పార్టీ నేతలు విమర్శలు సాగిస్తున్నారు. వాస్తవానికి ఈ పూజ్య బాపూజీ అనే పేరు పెట్టడం వల్ల ఈ పథకానికి మరింత పవిత్రత ఏర్పడిందని, గ్రామీణ ప్రజలకు మరిన్ని అవకాశాలు కల్పించడం, వారి పని దినాలను పెంచడం వారి ఆర్థికాభివృద్ధికి మరింతగా తోడ్పడుతుందని కేంద్ర మంత్రులు వివరించారు. నైపుణ్యాలు లేనివారికి కూడా ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఎక్కువగా వ్యవసాయం, గ్రామీణాభివృద్ధి రంగాలకే పరిమితమైన ఈ ఉపాధి హామీ పథకాన్ని ప్రాథమిక సదుపాయాల కల్పనకు, పట్టణాభివృద్ధికి కూడా వర్తింపజేయడం వల్ల గ్రామీణ పేదలకు మరింతగా ఆర్థిక అభ్యున్నతి సాధ్యమవుతుందని, పేద, సంపన్నుల మధ్య ఉన్న అంతరం తగ్గుతుందని కేంద్ర ప్రభుత్వం వివరించింది. అయితే, మహాత్మా గాంధీ పేరును ఈ పథకం పేరు నుంచి తొలగించడం మహాత్మాగాంధీని రెండవసారి హత్య చేయడం కిందకు వస్తుందంటూ కాంగ్రెస్ సీనియర్ నాయకుడు పి.చిదంబరం తదితరులు వ్యాఖ్యానించడం జరిగింది. మహాత్మా గాంధీని పూజ్య బాపూజీగా మార్చారే తప్ప ఆయన పేరును తొలగించలేదని కాంగ్రెస్ నేతలు గ్రహించాలని కేంద్ర మంత్రులు వ్యాఖ్యానించారు. ఈ పథకాన్ని అమలు చేయడానికి ప్రాధాన్యం ఇవ్వాల్సి ఉందే తప్ప పేరు మీద వాదోపవాదాల వల్ల ఉపయోగం లేదు.



**జి.రాజశుక, సీనియర్ జర్నలిస్ట్**

బాంగ్లాదేశ్



బాంగ్లాదేశ్ హిందువుల మీద దాడులు కొనసాగుతూనే ఉన్నాయి. దాడులలోని పాశవికత కూడా పెరిగిపోతున్నది. కొద్దిగా ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన సమాచారం ప్రకారం డిసెంబర్ 28, 2025 అర్ధరాత్రి ఫిరోజ్‌పూర్ జిల్లా దుమ్రితాల గ్రామంలో ముస్లిం మతోన్మాదులు మరొక అఘాయిత్యానికి ఒడిగట్టారు.

# ఆగని మైనారిటీల వేట

కాగా బాంగ్లాదేశ్ నేషలిస్ట్ పార్టీ నాయ కురాలు బేగం ఖలీదా జియా డిసెంబర్ 30, 2025 వేకువన మరణించారు. ఆమె వయసు 80 ఏళ్లు. ప్రస్తుతం ఆమె కుమారుడు తారిక్ రహమాన్ పార్టీ తాత్కాలిక అధ్యక్షునిగా వ్యవహ రిస్తున్నారు. ఇటీవలనే లండన్ ప్రవాసం వీడి స్వదేశానికి వచ్చారు. ఆమె మరణం ప్రస్తుత రాజకీయ సంక్షోభం మీద ప్రభావమేమీ చూపించదు.

దుమ్రితాల దురంతం చూస్తే, అది ముస్లింలు అధికంగా ఉన్న ప్రాంతం. ఇక్కడే ఒకేచోట ఉన్న ఐదు హిందువుల ఇళ్లకు బయట గొళ్లెం పెట్టి నిప్పు పెట్టారు. కానీ లోపల ఉన్నవారంతా తప్పించు కున్నారు. దీపూచంద్ర దాస్‌ను కార్మికుల రూపంలోని ఉన్మాదులు మైమెన్‌సింగ్ జిల్లాలో కొట్టి చంపి, దహనం చేసిన వారం తరువాత ఇది జరిగింది. ఇళ్లు దహనం చేసి హిందువులను అంతం చేయడానికి రెండు వారాలుగా జరుగుతున్న ప్రయత్నాలలో ఇది ఎనిమిదవది. 2024 ఆగస్ట్‌లో షేక్ హసీనాను గద్దె దింపి తాత్కాలిక ప్రభుత్వాధినేతగా యూనస్ పదవీ బాధ్యతలు చేపట్టిన తరువాత బాంగాదేశ్‌లో మైనారిటీల మీద 2,900 దాడులు జరిగాయని భారత విదేశ వ్యవహారాల శాఖ ప్రకటించింది. నిజానికి 2024లోనూ, ప్రస్తుతం ఏ ఒక్క విదేశీ మీడియా బాంగ్లా మైనారిటీల మీద జరుగుతున్న దాడుల గురించి నోరు మెదపలేదు. విదేశీ మీడియాతో పాటు భారత్ విపక్షం కూడా అదే పని చేసింది. భారత్ ఆరోపణను బాంగ్లాదేశ్ తిరస్కరించిన తీరు కూడా అమానుషమే. తమ దేశాన్ని అపఖ్యాతి పాలు చేయడానికే భారత్ ఇలాంటి ప్రచారం చేపట్టిందని ఆ దేశ విదేశ వ్యవహారాల ప్రతినిధి ఆరోపించారు. తాము కేవలం కట్టుబట్టలతో బతికి బయటపడ్డామని దుమ్రితాల బాధితులు చెప్పారు. ఉదయం ఆరున్నర ప్రాంతంలో జరిగిన ఈ దగ్ధకాండ గురించి దర్యాప్తు జరుపుతామని అధికారులు చెబుతున్నారు. పాలాస్ కాంతిషా, సాహెబ్ షా, దీపక్ షా, శ్యామలేందు షా, అశోక్ షాలకు చెందిన ఇళ్లు పూర్తిగా దగ్ధమయ్యాయి. ఒక ముస్లిం గార్డు హిందూ గార్డును కాల్చిచంపిన సంఘటన కూడా వెలుగులోకి వచ్చింది.



ఖలీదా జియా

ఇంతకు ముందు చిట్టగాంగ్‌లో రావ్‌జాన్ ప్రాంతంలో ఏడు హిందువుల ఇళ్లకు నిప్పు పెట్టారు. సుల్తాన్‌పూర్‌లో రెండు, కియోషియా అనే చోట మూడు చోట్ల హిందువుల ఇళ్లు ఎంచుకుని నిప్పు పెట్టారు. వీటన్నిటిని ఒకే విధంగా ఇంటి బయట తలుపులకు తాళాలు వేసి నిప్పు పెట్టారు. రాజబరీ జిల్లాలో మొండాల్ అనే వ్యక్తిని కూడా కొందరు కొట్టి చంపారు. అయితే ఇది మతానికి సంబంధించిన విషయం కాదని, అతడు గ్యాంగ్‌స్టర్ అని, పాత కక్షలతోనే చంపారని ప్రభుత్వం వివరణ ఇచ్చింది.

కాగా, వచ్చే ఫిబ్రవరిలో జరిగే ఎన్నికలకు అక్కడ అప్పుడే వేడి మొదలయింది. ఖలీదా జియా కుమారుడు రహమాన్ ఢాకా 17 నియోజకవర్గం నుంచి పోటీ చేయడానికి డిసెంబర్ 29న నామినేషన్ పత్రాలు దాఖలు చేశారు. భారత్‌లో తలదాచు కుంటున్న షేక్ హసీనా నాయకత్వంలోని ఆవామీ లీగ్‌ను తాత్కాలిక అధ్యక్షుడు యూనస్ నిషేధించారు. దీనితో ఆ పార్టీకి ఎన్నికలలో పోటీ చేసే అవకాశం లేదు. అందుకే బాంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీకి ఎన్నికలలో ఎక్కువ లబ్ధి దక్కుతుందని చెబుతున్నారు. అయితే ఈ పార్టీ ఎన్నికలలో విజయం సాధించినా జమాత్ ఇ ఇస్లామి పార్టీ పెద్ద బెడదగా తయారు కావడం తథ్యమన్న వాదనలు కూడా అప్పుడే మొదలయ్యాయి. తాత్కాలిక అధ్యక్షుడు యూనస్ పోటీ సంగతి ఇంకా స్పష్టం కానప్పటికీ, బాంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీకి, జమాత్ ఇస్లామి పార్టీకి, విద్యార్థులు బలపరుస్తున్న పార్టీలకు కూడా ఎన్నికల ప్రచార వస్తువు భారత్.

భారత్ బాంగ్లా మీద కుట్ర పన్నిందంటూ ప్రచారం చేయబోతున్నాయి. దీనితో అక్కడ మైనారిటీల మనుగడకు బెడద ఇంకాస్త పెరిగే ప్రమాదమే ఉంది. భారత్ ఒక రకమైన తలనొప్పి భరిస్తుంటే, ప్రస్తుతం అక్కడ ఉన్న ఉదారవాదులు మరొక కోణంలో బలిపశువు లవుతారన్న అంచనాలు కూడా ఉన్నాయి. ఇప్పుడు అక్కడ ఎవరు ముస్లిం మతోన్మాద కోణాన్ని, హింసను ప్రశ్నించినా ప్రమాదంలో పడినట్టే. వారి మీద వెంటనే భారత్ అనుకూల ముద్ర పడిపోతున్నది. తరువాత వారి పరిస్థితి అగమ్యగోచరమవుతోంది. అయితే అక్కడి మైనారిటీలు, అంటే హిందువులు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు తాము బాంగ్లాదేశ్‌లోనే ఉంటామని చెబుతున్నారు. వారి దృఢ నిశ్చయాన్ని నిరూపిస్తూ ఇటీవలనే బాంగ్లాదేశ్ మైనారిటీ జనతా పార్టీని కూడా ఏర్పాటు చేసుకున్నారు. సుక్రితి కుమార్ దీనికి అధ్యక్షుడు. తాము 91 పార్లమెంట్ స్థానాలలో అభ్యర్థులను నిలుపుతామని కుమార్ తెలియచేశారు. ఆ దేశ పార్లమెంట్‌లో 300 స్థానాలు ఉన్నాయి.

– జాగృతి డెస్క్

# అమెరికాలో ఉద్యోగాలు క్రైస్తవులకేనా?

**ఇతర మతాలు, దేశాల నుండి సిబ్బందిని నియమించుకునే కంపెనీలు 'క్రైస్తవానికి వ్యతిరేకం' అని జేడీ వాన్స్ చెప్పడం అవాంఛనీయం.**

అమెరికా సంయుక్త రాష్ట్రాల (యూఎస్ఏ) ఇటీవలి చరిత్రలో మొదటిసారిగా, వ్యాపారాలు, ఆర్థిక వ్యవస్థ, పెట్టుబడులు పెట్టడం, సిబ్బంది నియామకాలకు విశ్వాసం, మతంతో ముడిపెట్టడం జరిగింది. అమెరికా వైవిధ్యమైన సంస్కృతిని విలువైనదిగా భావించడం ఆ దేశ ప్రాథమిక నైతికతకు లేదా సిద్ధాంతాలకు విరుద్ధం కాకపోవచ్చు.కానీ ఒక 'క్రైస్తవ దేశం'గా, అమెరికన్ కంపెనీలు, వ్యాపారాలు మూడవ ప్రపంచ దేశాల నుండి తక్కువ జీతాలకు ప్రతిభావంతులైన వ్యక్తులను నియమించడం గురించి పునరాలోచించవలసి ఉంటుందని సూచించడం అవాంఛనీయం.



అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ అమెరికాను "క్రైస్తవ దేశం"గా అభివర్ణించారు. ఇతర దేశాల నుంచి చౌకగా లభించే కార్మికుల నుంచి అమెరికన్ ఉద్యోగాలను రక్షించాల్సిన అవసరం ఉందని అన్నారు. టర్నింగ్ పాయింట్ నిర్వహించిన అమెరికా ఫస్ట్ కాన్ఫరెన్స్-2025లో మాట్లాడుతూ, పోటీతత్వ పరంగా ఇతర మతాలకు చెందిన వ్యక్తులను నియమించడం 'నిజమైన క్రైస్తవ రాజకీయాల్లో' భాగం కాదని వాన్స్ వాదించారు. అలా మాట్లాడుతున్న వాన్స్‌కి వాస్తవిక పరిస్థితిని చూపించాల్సి ఉంటుంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ లేదా ఆయన ఉపాధ్యక్షుడు తీసుకున్న 'అమెరికా ఫస్ట్' విధానం పట్ల ఎక్కువ మందికి ఎలాంటి అభ్యంతరాలు లేవు.కానీ నియామకం, ఉపాధి, వ్యాపారాలను నిర్వహించడం వంటి వాటికి మతపరమైన లేదా విశ్వాస సంబంధిత విషయాలతో ముడిపెట్టడం సమర్థనీయం కాదు.

2028లో తన అధ్యక్ష ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించాలనే ఆసక్తితో ఉన్న వాన్స్ అనే రిపబ్లికన్ సైద్ధాంతికంగా అతిక్రమణకు పాల్పడుతూ మతతత్వంతో, రాజకీయంగా ఊగిసలాడుతున్న అజెండాను అనుసరించి ఉండవచ్చు. నేడు వివిధ తెగలకు చెందిన క్రైస్తవులు అమెరికా మెజారిటీ రాజకీయాలను శాసిస్తున్నారు. అమెరికా కూడా రెడ్ ఇండియన్ల సమాధులను పునాదులుగా చేసుకొని తన అస్తిత్వాన్ని నిర్మించుకుంది. ప్రపంచీకరణ ఆర్థిక వ్యవస్థలో, వ్యాపారాలను నిర్వహించడంలోనూ, సిబ్బంది నియామకంలోనూ అభ్యర్థుల విద్యార్హతలు, వారు పొందిన శిక్షణ, వారి ప్రతిభ, విలువ జోడింపు, వారి పనితీరు, వారికి అయ్యే ఖర్చులు ఒక ప్రాతిపదికగా ఉంటాయి. జేడీ వాన్స్ వ్యాఖ్యలను అమెరికాలోని వ్యాపారాలు, పరిశ్రమలు అంత తీవ్రమైనవిగా పరిగణించకపోవచ్చు. వారి సిబ్బందిలో అత్యధికంగా ఉన్న క్రైస్తవేతరులను, వాన్స్ ప్రత్యేక రాజకీయ అజెండాకు మద్దతు ఇవ్వని వారిని తొలగించడానికి ముందుకు రాకపోవచ్చు. వాన్స్ సూచించినట్లుగా కంపెనీలు టాలెంట్ వేటలో తమ ఎంపికను అమెరికన్ క్రైస్తవులకు పరిమితం చేస్తే, నాస్తికులు, భౌతిక వాదులు, ఇతర మైనారిటీల పరిస్థితి ఏమిటి?

వాన్స్ వ్యాఖ్యలు 162 మిలియన్ల ప్రొటెస్టంట్ క్రైస్తవులకు మద్దతు ఇస్తున్నప్పటికీ, కాథలిక్కులు ఏమీ నీరుగారిపోవడంలేదు. కానీ ప్రతిభతో సంబంధం లేకుండా, ఆర్థిక విలువ పరంగా వారి సహకారంతో సంబంధం లేకుండా దేశంలో ఉన్న క్రైస్తవేతరులను, విదేశాల నుంచి వచ్చే క్రైస్తవేతరులను తిరస్కరించడమనేది ఎక్కువ కాలం నిలబడదు. అది తాత్కాలికంగా మాత్రమే పనికి వస్తుంది.

ఉద్యోగాల కోసం, అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు విలువైన సహకారాన్ని అందించడానికి వస్తున్న వారి పట్ల జేడీ వాన్స్ వివక్ష చూపిస్తున్నారా? వాన్స్‌కు వివిధ దేశాల విద్యార్థులు, నిపుణుల కారణంగానే అనేక విశ్వవిద్యాలయాలు, సంస్థలు నడుస్తున్న విషయం అర్థం కావడంలేదా? వాన్స్ క్రైస్తవ, 'ఇతరుల' రాజకీయ ప్రచారాలకు ఒక దుర్మార్గమైన రోడ్ మ్యాప్ వేస్తున్నారా?

అమెరికన్ సాంస్కృతిక, నాగరిక పరిణామం, శ్రామికుల మూలాలు లేదా వారు ఇంటికి తీసుకువెళ్ళే జీతభత్యాలకు అతీతంగా అమెరికాను ఒక 'అత్యంత విలువైన శ్రామికులతో కూడిన దేశం'గా మార్చడానికి దోహదపడింది. యూదులు, హిందువులు, బౌద్ధులు, జైనులు వంటి మతపరమైన మైనారిటీలు దేశాభివృద్ధికి అందిస్తున్న సహకారం వాన్స్ కంటికి ఆనదా?

జార్జ్ వాషింగ్టన్ కాలం నుండి, ప్రభుత్వ వ్యవహారాల్లో మతపరమైన జోక్యానికి భారీ ప్రతిఘటన ఉన్నప్పటికీ, అమెరికాను పాలించడంలో చర్చికి పెద్ద పాత్ర ఉంది. ఇప్పుడు, దానిని ప్రైవేట్ రంగానికి విస్తరించడం అనేది వాన్స్ చేస్తున్న ప్రతిపాదన. ఇది ప్రపంచ వ్యాప్తంగా ప్రతిభను ఉదారంగా వాడుకుంటూ, వాటి ఉనికిని నిలబెట్టుకుంటున్న అమెరికన్ వ్యాపారాలపై తీవ్రమైన ప్రభావాన్ని చూపుతుంది. ప్రతిభావంతులైన శ్రామికులు తగినంతగా లభ్యం కాకపోవడం లేదా వారి సంఖ్య పరిమితమైన పక్షంలో అమెరికన్ ఆర్థిక వ్యవస్థకు కీలకమైన పారిశ్రామిక, సేవల రంగాలలో అధిక విలువ ఆధారిత వరుసలలో అంతరాలకు దారితీస్తుంది. అందువల్ల, అనేక మంది విశ్లేషకులు అమెరికాను దేశ రాజ్యాంగం పరిపాలిస్తుందా లేక మతపెద్దలు పరిపాలిస్తారా? హక్కుల బిల్లుపై 'టెన్ కమాండ్‌మెంట్స్' పైచేయి సాధిస్తాయా? అనే ప్రశ్నలు లేవనెత్తారు. ట్రంప్ ప్రభుత్వానికి చెందిన అనేక మంది విధాన నిర్ణేతలు జేడీ వాన్స్ ప్రతిపాదిం చిన క్రైస్తవ దేశం చైనాతో పోటీ పడటానికి అవసర మైన అత్యంత ప్రతిభావంతులైనవారిని ఉద్యోగులుగా నియమించుకోవడానికి అనుమతించకపోవచ్చని భావిస్తున్నారు. ప్రత్యేకమైన లేదా నిర్బంధ విధానాలు ఇతర మతాలకు చెందినవారికి అవకాశాలను పరిమితం చేయడమే కాకుండా, అగ్రశ్రేణి సాంకేతిక దిగ్గజాలను వాటి పెట్టుబడులను మరింత పోటీ తత్వంతో కూడుకున్న, సౌకర్యవంతమైన బహిరంగ మార్కెట్లకు మళ్లించడానికి దారి తీస్తుంది.



**కె.ఎ.బదరీనాథ్**
**డైరెక్టర్ & చీఫ్ ఎగ్జిక్యూటివ్, సెంటర్ ఫర్ ఇంటిగ్రేటెడ్ అండ్ హోలిస్టిక్ స్టడీస్, న్యూఢిల్లీ.**



# ముస్లింలీగ్ వారికీ ఉంది 'శుద్ధి'

కేరళలో ఈ మధ్య స్థానిక సంస్థల ఎన్నికలు జరిగిన సంగతి తెలిసిందే. ఎర్రదండుకి గుండె గుభేలుమనిపించే ఫలితాలు వచ్చాయి. రాష్ట్ర రాజధాని తిరువనంతపురం కార్పొరేషన్ పై 45 ఏళ్ల నుంచి ఎగురుతున్న ఎర్రజెండాను కిందపడేసి బీజేపీ జెండా ఎగరేసింది. ఇవన్నీ సరే, పుండు మీద కారం చల్లడం అనేదానికి చాలా చక్కని ఉదాహరణ ఒకటి జరిగింది. వాళ్లకి పుండు మీద కారం చల్లినట్టు ఉంటే, యూడీఎఫ్‌లో భాగస్వామి ఇండియన్ యూనియన్ ఆఫ్ ముస్లింలీగ్ పార్టీ నిర్వాకం థూ అనేటట్టు ఉంది. చంగరోత్ అనే పంచాయతీ కార్యాలయంలో ఆకుపచ్చ జలం చల్లి దానిని ముస్లింలీగ్ సభ్యులు డిసెంబర్ 15న 'శుద్ధి' కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల ఫలితాలు వెలువడగానే ముస్లింలీగ్ సభ్యులు కొందరు ఆ ఆకుపచ్చ జలం పట్టుకొచ్చి కార్యాలయం మీద చల్లారు. తరువాత చీపురుతో తుడిచారు. ఈ శుద్ధి కార్యక్రమాన్ని కాంగ్రెస్ సభ్యులు కూడా వీక్షించారు. ఎందుకు? ఇంతకు ముందు ఆ పంచాయతీ అధ్యక్షునిగా ఉన్నీ వెంగేరి అనే దళితుడు ఉండడమేనని సీపీఎం యువ విభాగం డీవైఎఫ్ఐ బాహాటంగా ఆరోపించింది. ముస్లింలీగ్ చర్యను నిరసిస్తూ డిసెంబర్ 16న డీవైఎఫ్ఐ ఒక ప్రదర్శన కూడా నిర్వహించింది. చంగరోత్ పంచాయతీ మాజీ అధ్యక్షుడు దళితుడే అన్న విషయమూ వాస్తవమేనని కూడా పోలీసులే చెప్పారు. ఈ వార్తను స్థానిక టీవీ చానళ్లు కూడా ప్రసారం చేశాయి. నిజానికి లెఫ్ట్ ఫ్రంట్ అధికారంలో ఉన్న నాలుగు పంచాయతీలను యూడీఎఫ్ గెలిచింది. మిగిలిన చోట్ల ఇలాంటి శుద్ధి కార్యక్రమాలేవీ జరగలేదు. చంగరోత్‌లో ఇలా జరగడానికి కారణం దళిత అధ్యక్షుడు ఉండడమేనని వెంగేరి టీవీ చానళ్ల ఎదుట వాపోయారు. ఇది తనను చాలా బాధించిందని కూడా చెప్పారాయన. దళితులు తప్పనిసరిగా నేర్చుకోవలసిన పాఠాలు, గ్రహించవలసిన వాస్తవాలు ఈ 'శుద్ధి' కార్యక్రమంలో దండిగా ఉన్నాయి.

# ఇంగ్లండ్ నుంచి 90 లక్షల మంది ముస్లింలకు ఉద్వాసన?



బ్రిటన్ ప్రస్తుతం అమలు చేయదలచిన పౌరసత్వ చట్టాల ప్రకారం ఆ దేశంలో ఉన్న 90 లక్షల మంది ముస్లింలు పౌరసత్వం కోల్పోయే అవకాశాలు దండిగా ఉన్నాయి. వీళ్లందరినీ దేశం నుంచి పంపడం కూడా తప్పదు. దీనితో వాళ్లలో ఎక్కువ మంది భారత్, పాకిస్తాన్, బాంగ్లాదేశ్‌ల మీద పడే అవకాశం ఉందని, మరీ ఎక్కువగా భారత్‌లో ఆశ్రయం కోరతారని విశ్లేషకులు చెబుతున్నారు. 2022లో అక్కడ రూపొందించిన చట్టాల ప్రకారం ప్రభుత్వం ఎవరి పౌరసత్వాన్ని అయినా ఎలాంటి ముందస్తు సమాచారం ఇవ్వకుండానే రద్దు చేయవచ్చు. మరొక దేశ పౌరసత్వం ఉందని హోమ్‌శాఖ కార్యదర్శి విశ్వసిస్తే చాలు ఎవరి పౌరసత్వాన్ని అయినా రద్దు చేయవచ్చు. రన్నీమేడ్ ట్రస్ట్, రిప్రీవ్ అనే రెండు ప్రముఖ సంస్థలు ఇచ్చిన ఒక నివేదికలో ఇందుకు సంబంధించిన చాలా వివరాలు ఉన్నాయి. దక్షిణ ఆసియా, మధ్య ప్రాచ్యం, ఆఫ్రికా దేశాలకు చెందిన 90 లక్షల మంది పౌరులు ప్రస్తుత చట్టాలతో పౌరసత్వం కోల్పోయే అవకాశాలు ఎక్కువ అని ఆ నివేదిక తేల్చింది. ప్రస్తుతం బ్రిటన్ హోం కార్యదర్శిగా షబానా మహమ్మద్ అనే మహిళ ఉండడం విశేషం. వేరే దేశంతో వ్యక్తిగత బంధం లేకున్నా, పౌరసత్వం ఉందని తెలిస్తే బ్రిటన్ పౌరసత్వం పోతుంది. అంటే ఈ పద్ధతిలో 13 శాతం జనాభా బయటకు వెళ్లవలసి వస్తుంది. 2025లో ప్రారంభమైన ఒక చట్టం ప్రకారం ఎలాంటి నోటీసు లేకుండానే పౌరసత్వం రద్దు చేయవచ్చు. దీనిని కోర్టు ఆమోదించకపోయినా, పౌరసత్వం కోల్పోయిన వారి విన్నపాన్ని పరిశీలించిన తరువాత మాత్రమే పునరుద్ధరిస్తారు. కానీ ఈ ప్రక్రియకు ఏళ్ల కాలం పడుతుంది.



## ఓట్‌చోరీ కాంగ్రెస్ గొడవ... ఈవీఎంలను శంకించను

ఓట్‌చోరి హడావిడితో ఇండియా కూటమికి ఎలాంటి సంబంధం లేదని అది కాంగ్రెస్‌కు మాత్రమే పరిమితమని జమ్మూకశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా డిసెంబర్ 16న కరాఖండీగా చెప్పేశారు. విలేకరులతో మాట్లాడుతూ ఒమర్ ఈ విషయం సుస్పష్టంగా వెల్లడించారు. ఓట్‌చోరీతో ఇండియా కూటమికి ఎలాంటి సంబంధం లేదు. కూటమిలో ఉన్నప్పటికీ ప్రతి పార్టీకి తమదైన ఎజెండాను రూపొందించుకునే స్వాతంత్ర్యం ఉందని ఆయన అన్నారు. కాంగ్రెస్ ఎస్ఐఆర్, ఓట్‌చోరీని తన ఎజెండాగా ఎంచుకుంది. మేం మా ఎజెండాను తయారు చేసుకుంటాం అని కూడా స్పష్టం చేశారు. ఎస్ఐఆర్ (ఓటర్ జాబితాల ప్రత్యేక సవరణ) ఎవరినో లక్ష్యం చేసుకుని అమలు చేస్తున్నది కాదని ఒమర్ గుర్తించారని బీజేపీ నాయకులు వ్యాఖ్యానించారు.

'అవే ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలతో నేను నాలుగు సార్లు ఎంపీని అయ్యాను. వాటిని నేను శంకించను' అన్నారు, సుప్రియా శూలే. శరద్‌పవార్ కుమార్తె సుప్రియ బారామతి లోక్‌సభ నియోజక వర్గం నుంచి నాలుగుసార్లు నెగ్గారు. శూలే ప్రాతినిధ్యం వహిస్తున్న ఎన్‌సీపీ-ఎస్‌పీ మహారాష్ట్రలో విపక్ష కూటమి మహారాష్ట్ర వికాస్ అఘాడీ సంకీర్ణంలో భాగస్వామి అయిన సంగతి తెలిసినదే. ఇంకా కాంగ్రెస్, శివసేన (యూబీటీ) కూడా భాగస్వాములే. ఎన్నికల సంస్కరణల మీద లోక్‌సభలో జరిగిన చర్చలోనే ఆమె ఈ మాటలను ఎలాంటి శషభిషలు లేకుండా చెప్పేశారు.



## క్రిస్మస్ చెట్టుకు కేరళ కాంగ్రెస్ నిరసన!

ఎంత అపచారం! అన్న తీరులో కేరళ కాంగ్రెస్ పార్టీ శాఖ గగ్గోలు పెట్టింది. గురువాయూర్ మునిసిపాలిటీ చేసిన పని చూసి కాంగ్రెస్ తలడిల్లిపోయింది. ఏకేజీ స్మారక ద్వారం వద్ద ఏర్పాటు చేసిన క్రిస్మస్ చెట్టును చూచి శతాధిక సంవత్సరాల పార్టీ బాగా బాధపడింది. అదేమిటి? క్రిస్మస్ వేళ, క్రిస్మస్ చెట్టు పెడితే కాంగ్రెస్ బాధపడి పోవడం ఎందుకు? అలా జరక్కూడదే! కానీ ఆ క్రిస్మస్ చెట్టును తయారు చేయడానికి మునిసిపాలిటీ ఖాళీ బీరు సీసాలు ఉపయోగించింది. కేరళ త్రిశ్శూరు జిల్లాలోని ఈ మునిసిపాలిటీ లెఫ్ట్ డెమాక్రటిక్ అలయెన్స్ చేతిలో ఉంది. ఇటీవల జరిగిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఈ మునిసిపాలిటీని ఎల్‌డీఎఫ్ గెలుచుకుంది. తొలి సమావేశం సందర్భంగా ఈ ఘనకార్యం నిర్వహించింది. దీనితో కాంగ్రెస్ కౌన్సిల్ తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేసింది. కొందరు ఇతర పార్టీల సభ్యులు కూడా బీరు సీసాలతో క్రిస్మస్ చెట్టు పెట్టడం ఏమిటి అంటూ నిలదీశారు. సమావేశం ముగిశాక కాంగ్రెస్, ఇతర వామపక్షేతర సభ్యులు మునిసిపాలిటి కార్యదర్శి హెచ్. అభిలాష్ దగ్గరికి వెళ్లి అభ్యంతరం వ్యక్తం చేశారు. ఇదేమిటి అసలు అన్నారు. అందుకు ఆయన సమాధానం ఇలా ఉంది. వాడేసిన వస్తువులను సృజనాత్మకంగా ఎలా తిరిగి ఉపయోగించుకోవచ్చునో తెలియచేయడానికి ఇలా క్రిస్మిస్ చెట్టును మొలిపించామన్నాడు. మీ సృజనాత్మకత తగలెయ్యా! ఇలా మద్యం సీసాలతో క్రిస్మస్ చెట్టును తయారు చేసి సమాజానికి ఎలాంటి సందేశం పంపిద్దామని అనుకుంటున్నారు? అని వాపోయారు కాంగ్రెస్ సభ్యులు. అసలు క్రిస్మస్ అంటే లోకానికి వెలుగు ఇచ్చే పండుగ. ఆ వెలుగును బీరు సీసాలతో సాధించాలనా మీద ఉద్దేశం అని నిలదీశారు. ముందు ఆ చెట్టును తొలగించండి అని కూడా కోరారు. ఒక్కటే ప్రశ్న. అయ్యప్ప గుడిలో అన్ని అక్రమాలు, అప్రాచ్యపు పనులు జరిగినా ఏనాడూ నోరెత్తని కాంగ్రెస్ వారు, బీరు సీసాల క్రిస్మిస్ చెట్టు చూసి అంత కలవరపడిపోవడం ఎందుకో అర్థం చేసుకోవడం కష్టమేమీ కాదు.



## జలాంతర్గామిలో రాష్ట్రపతి విహారం

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము డిసెంబర్ 28న జలాంతర్గామిలో విహరించారు. కర్ణాటకలోని కార్వార్ నావికా స్థావరం వద్ద భారత నావికాదళానికి చెందిన స్వదేశీ కల్వరి తరగతి జలాంతర్గామి ఐఎన్ఎస్ వాఘ్‌షీర్‌లో ఆమె ప్రయాణించారు. ద్రౌపది ముర్ముకు జలాంతర్గామిలో ప్రయాణించడం ఇది మొదటి సారి. దేశంలో ఇలాంటి ప్రయాణం చేసిన రెండవ రాష్ట్రపతిగా ఆమె నిలిచారు. అంతకమునుపు 2006లో అప్పటి రాష్ట్రపతి ఏపీజే అబ్దుల్ కలామ్ జలాంతర్గామిలో విహరించారు. త్రివిధ దళాల సుప్రీం కమాండర్, రాష్ట్రపతి ముర్ముతో పాటుగా నావికాదళానికి అధిపతి అడ్మిరల్ కే త్రిపాఠి కూడా ఈ ప్రయాణంలో పాల్గొన్నారు. నావికాదళపు యూనిఫారం ధరించిన రాష్ట్రపతి జలాంతర్గామిలోకి ప్రవేశించే ముందు సిబ్బందికి అభివాదం చేశారు. ఈ సందర్భంగా వారి అంకితభావం, నిబద్ధత, నిస్వార్థ సేవను ప్రశంసించారు. భారత నావికాదళపు వృత్తిపరమైన శ్రేష్ఠత, యుద్ధ సన్నద్ధత, జాతీయ భద్రత పట్ల అచంచలమైన నిబద్ధతకు ఈ స్వదేశీ జలాంతర్గామి మెరుగైన ఉదాహరణ అని అన్నారు.

కథ

నిరంజన్ ముఖం సీరియస్‌గా వుంది. ఎదురుగా కూతురు రంజిత ఉంది. ఆమె తండ్రినే చూస్తోంది. అప్పటి దాకా ఆలోచిస్తున్న అతను  రంజిత కళ్లల్లోకి సూటిగా చూస్తూ... "శ్రీరామ్‌ని నువ్వు ప్రేమించావన్నావు. మేం కలిసి బతకాలనుకుంటున్నాం అన్నావు. అతని గురించి నీకెంత వరకు తెలుసు అన్నాను. మేం డేటింగ్ చేశాము అన్నావు. మా ఇద్దరికీ ఒకరి గురించి మరొకరికి తెలుసు అన్నావు. డేటింగ్‌తో పాటు సహజీవనం చేశావా? అని నిన్ను అడగలేదు. ఎందుకో తెలుసా?" రంజిత మాట్లాడకుండా చూస్తోంది.

"చిన్నప్పటి నుంచి నీకు స్వేచ్ఛనిచ్చాను. నువ్వు అడిగింది ఏదీ కాదనలేదు. నా కూతురికి ఓ మంచి మిత్రుడిగా ఉండాలనుకున్నాను. కొన్ని విషయాల మీద నా అభిప్రాయాలు చెప్పాను తప్ప నా భావాలను ఎప్పుడూ నీ మీద రుద్దలేదు. ఎవరి జీవితాలను వారు దిద్దుకోవాలి. మనం అవసరం అనుకున్నప్పుడు ఓ సలహా ఇవ్వాలి. అంతేగాని ఎదుటివారి అభిరుచులను, అనుభవాలను, అవగాహనను తక్కువగా చూడకూడదు. మనం అంగీకరించినా, అంగీకరించక పోయినా వారిని గౌరవించాలి అని నమ్మే నేను ఎప్పుడన్నా ఇలానే చేయమని నిన్ను శాసించానా?" అన్నాడు.

రంజితకు తన బాల్యం, యవ్వనం గుర్తు వచ్చింది.

ఠాగూర్‌ని చదివింది. శరత్ చంద్రుడ్ని చదివింది. అలాంటి స్త్రీ పాత్రలను ఊహించుకుంది. మైదానాల్లోకి పరుగులు తీసుకుంటూ పోయి, అక్కడి చెట్లు తలలూపి ఆహ్వానిస్తుంటే, తను వాటిని ఎక్కేది. కొమ్మల మధ్యకు చేరిపోయేది. చల్లటి గాలిని, ఆకాశంలో తేలిపోతున్న మబ్బుల్ని పలకరిస్తూ ఎందాకా మీ పయనం? మీ ఇల్లు ఎక్కడ? మీది ఏ దేశం? ఎప్పుడు వర్షిస్తారు? ఎప్పుడు తేలిపోతారు. కొన్ని నెలలూ, సంవత్సరాలు మీరు ఎందుకురారు? మీకు పిల్లలు ఉంటారా? మళ్లీ మళ్ళీ మీరు పుడుతుంటారా? పువ్వుల్లా కొన్ని గంటలు, కొన్ని రోజులు మాత్రమే అలరించి అంతరిస్తుంటారా?

ఇవే ప్రశ్నలు నిరంజన్‌ని అడుగుతుంటే హాయిగా నవ్వేవాడు.

"తల్లీ... నేను కూడా చిన్నప్పుడు ఇలాంటి ప్రశ్నలు అడిగేవాడిని. గాలిలో, నీడలో, వానలో, చలిలో, ఎండలో మొత్తంగా ప్రకృతిలో నాకు స్త్రీ మూర్తులే కనిపిస్తున్నారు. నేను మగవాడిని అయినందుకా? ఆడపిల్లలు కూడా అంతేనా? ప్రకృతిలో పురుషుడ్ని చూసుకుంటారా? వెన్నెల్లో ఆడుకునే మగపిల్లల్ని ఊహించుకుంటారా అనిపించేది."

''మీరు ఏ ఆడపిల్లలనూ ఈ ప్రశ్నలు అడగలేదా?"

"లేదు. బిడియం. అది జయించటానికి చాలా సంవత్సరాలు, దశాబ్దాలు పట్టాయి. ఎవరి ప్రశ్నలకు వారు సమాధానాలు వెతుక్కోవడంలో ఆనందం ఉంటుంది రంజితా!"

అదో ఫేజ్. తర్వాత రంజని చదివే పుస్తకాలు



మారాయి. చదువుల కోసం అమ్మానాన్నలకు దూరంగా రకరకాల నగరాలు వెళ్లింది. అప్పటి వరకూ ఉన్న తన భావాలు వేగంగా మారుతూ వచ్చాయి.

"నువ్వు సైలెంట్‌గా ఉంటే కాదు. మాట్లాడు" అన్నాడు నిరంజన్.

ఉలిక్కిపడింది.

"లేదు" అంది.

"శ్రీరామ్‌తోనీ పెళ్లిని నేను కాదన లేదు. మీ అమ్మకు అసంతృప్తి ఉన్నా నీ సంతోషాన్ని కాదనటం ఎందుకని సరిపెట్టుకుంది. మీ పెళ్లి జరిగి ఎన్ని నెలలు అయింది. ఇప్పుడు ఎందుకు విడాకులు తీసుకోవాలనుకుంటున్నావు?"

"శ్రీరామ్‌తో నేను కొన్ని విషయాల్లో డిఫర్ అవుతున్నాను."

"నాతో, మీ అమ్మతో నూరుశాతం ఏకీభవిస్తున్నావా? అందుకని మాతో కూడా విడిపోదలుచుకున్నావా? అమ్మానాన్నల బంధాన్ని తెంచేసుకుంటున్నావా?"

నిశ్శబ్దం.

"అవున్లే. ఆడపిల్లలకు పెళ్లి అయ్యేంత వరకు మాత్రమే కదా పుట్టింటితో అనుబంధం. ఆ రోజు నిన్ను అడిగాను. శ్రీరామ్ గురించి నీకు ఎంత వరకు తెలుసు అన్నాను. ఇద్దరికీ ఒకరి గురించి ఇంకొకరికి తెలుసు అన్నావు. ఇదేనా తెలియటం. నువ్వు కూడా వయసు తాలూకు మోహానికి లోనయ్యావా?"

"నాన్నా... నేను పొరపాటుపడ్డాను అని తెలిసినప్పుడు ఆ బంధాన్ని కొనసాగించాలా?"

"అవసరం లేదు. నువ్వు పొరపాటు అనుకున్నది పొరపాటేనా! అనేది కూడా తెలియాలి.

ఇంకా ఈ విషయం గురించి నేను మాట్లాడను. మేం కూడా పొరపాటు పడ్డాం. మా అమ్మాయితో మేం పరిమితులకు మించి ప్రవర్తించాం. అది కేవలం ఆదర్శం అనుకున్నాం. ఇప్పటి నుండి నీ జీవితం నీది. నీ నిర్ణయాలు నీవి. మనం లా ప్రకారంగా విడిపోకపోవచ్చు. బంధం పరంగా విడిపోతున్నాం. చివరిసారిగా చెబుతున్నాను. నీకు మేం జన్మనిచ్చాం. కొంతవరకు నీ బాగోగులు చూశాం. ఇప్పుడు నువ్వు సర్వస్వతంత్రురాలివి. నువ్వు ఏ నిర్ణయం తీసుకున్నా అది నీకు సంతోషం ఇవ్వాలి. అప్పుడు ఈ ప్రపంచాని పట్టించుకోనవసరం లేదు."

రంజిత తండ్రికేసి కొద్ది క్షణాలు చూసి అతని అక్కడి నుంచి వెళ్లిపోయింది. అప్పుడు అతని భార్య వసుంధర అతని దగ్గరకు వచ్చింది.

''మొదటి నుంచి మనం ఇలా ఉంటే బాగుండేదా?" అంది మెల్లగా.

"ప్రతి అయిదు సంవత్సరాలకూ కొత్త కొత్త మార్పులు వస్తున్నాయి వసూ... ప్రతి పదానికి, ప్రతి ఆచారానికీ, పద్ధతికీ అర్థాలు మారుతున్నాయి. ఇవన్నీ వ్యక్తులకు చెందినవి. వారి పరిణతిని బట్టి నిర్ణయాలు ఉంటాయి. అవి వారి బతుకుల్ని ప్రభావితం చేస్తాయి. ఇప్పటి వరకు రంజిత మన కూతురు. ఇప్పుడు అలాంటి తరంలో ప్రయోగం చేస్తున్న ఓ అమ్మాయి" అన్నాడు.

* * *

సరిత రంజితను కాస్త ఆశ్చర్యంగా చూస్తూ ఆహ్వానించింది.

"ఏంటోయ్... సూట్ కేసుతో వచ్చేశావు. డివోర్స్ అయ్యేంత వరకు కూడా శ్రీరామ్‌తో కలిసి ఉండలేక పోయావా" అంది.

"అవి రావటానికి సమయం పడుతుంది. అయినా ఓసారి మనం కాదనుకున్నాక అయిదు నిమిషాలు కూడా అయిదు యుగాల్లా అనిపిస్తాయి."

"అవును రంజితా! అయినా అత్తవారింటికి కాకపోతే అమ్మ వారింటికి దారి ఉంది కదా! అందులోనూ మీ నాన్న ప్రోగ్రెసివ్ కదా!"

"ఛాదస్తంలోనా! ఎంత బాగా కబుర్లు చెప్పేవారయినా ఆడవాళ్ల విషయంలో ఇలానే వుంటారు. శ్రీరామ్‌ని నువ్వు ప్రేమించి పెళ్లి చేసుకున్నావు కదా అన్నారు. ప్రేమ చచ్చేంత వరకూ ఉండాలని వారు అనుకుంటారు. ప్రేమ వేరు. డిఫరెన్సెస్ వేరు అనుకోరు. అయినా నేను ఎవరి మీదా ఆధారపడి బతకటం లేదు కదా!"

"అవును. మగవాళ్లలోనే కాదు. ఆడవారిలోనూ

# శ్వేత పత్రం

పి. చంద్రశేఖర అజాద్



భండారు సదాశివరావు స్మారక దీపావళి కథల పోటీలో విశిష్ట బహుమతి పొందిన రచన

ఇలాంటి వారున్నారు. ఇప్పుడు మనం అలాంటి ఓ మహిళను కలుస్తున్నాం. ఆమె పేరు శ్వేతాదేవి. వయసు తొంభై సంవత్సరాలు. మాకు దూరపు బంధువు.”

“అవసరమా వారిని కలవటం?”

“నాకూ ఇంట్లో సమస్యలు ఉన్నాయి రంజితా. మన ఇద్దరం ఒకే పడవలో ప్రయాణం చేస్తున్నాం. మా అమ్మ ఓసారి ‘ఆమెని కలువు. తర్వాత నువ్వు విడిగా ఉంటావో, ఏం చేస్తావో నీ ఇష్టం అంది’. ఆమె గురించి వినటం తప్ప నేను ఇంత వరకు కలవలేదు. క్లాసులు వాళ్లే కాదు. మనమూ తీసుకోవాలి” అంది సరిత.

* * *

ఇద్దరూ శ్వేతాదేవిని కలిశారు. రంజితకు ఆమెను చూడగానే టైటానిక్ సినిమా హీరోయిన్ గుర్తు వచ్చింది. సినిమా ప్రారంభంలో, ముగింపులో అత్యంత వృద్ధురాలిగా కనిపిస్తుంది. ఆమె ముఖంలో అన్నీ ముడతలుంటాయి. అయినా ఓ అందం. అక్కడ నుండి దర్శకుడు ప్రేక్షకుల చేతిని అందుకుని ఓ మహాస్వప్న లోకంలోకి తీసుకు వెళ్తాడు. అప్పుడు యవ్వనంలో ఉన్న కథానాయికను పరిచయం చేస్తాడు.



ఇద్దరూ శ్వేతాదేవిని కలిశారు. రంజితకు ఆమెను చూడగానే టైటానిక్ సినిమా హీరోయిన్ గుర్తు వచ్చింది. సినిమా ప్రారంభంలో, ముగింపులో అత్యంత వృద్ధురాలిగా కనిపిస్తుంది. ఆమె ముఖంలో అన్నీ ముడతలుంటాయి. అయినా ఓ అందం. అక్కడ నుండి దర్శకుడు ప్రేక్షకుల చేతిని అందుకుని ఓ మహాస్వప్న లోకంలోకి తీసుకు వెళ్తాడు.

శ్వేతాదేవి ముఖంలో అలాంటి ముడతలు లేవు. ఆమె దేహచ్ఛాయను చూసి ఆ పేరు పెట్టారా అనిపించింది. ఆమెలో అలనాటి నటీమణులు వైజయంతిమాల, నర్గీస్, పద్మిని, సావిత్రి ఇంకా ఎందరెందరో కనిపిస్తున్నారు. ఆమె కంఠస్వరంలో లతా మంగేష్కర్ వినిపించింది.

రంజిత రవివర్మ బొమ్మలను చిన్నప్పుడు చూసింది. అప్పటి భావోద్వేగాలు గుర్తులేవు. ఆ బొమ్మల్లో ఏదో దివ్యత్వం ఉంది. అర్థం కాకపోయినా! ఆమె ఇంటిని చూశారు. గోడల మీద చిత్రాలు చూస్తుంటే నాలుగయిదు తరాల చరిత్రను చూస్తున్నట్లు ఉంది. ఎంత వద్దనుకున్నా రంజితకు ఒకప్పటి బ్రిటిష్ యువరాణి ‘డయానా’ గుర్తు వచ్చింది.

ఆమెతో పాటు పెద్ద కుటుంబం ఉంటుందను కున్నారు. ఓ సహాయకురాలు ఉంది. తను ఒంటరిగా ఉండటం ఆశ్చర్యం కలిగించింది. అంటే ఈమె వెనుకాల ఏదో కథ ఉంది. సరిత అమ్మ ఇక్కడికి పంపటం వెనుక ఈ విషాదాన్ని చూస్తే నీకు కొన్ని విషయాలు అర్థం అవుతాయి అనుకునుంటుంది.

ఇంటి ముందు అందమైన తోట ఉంది. ముగ్గురూ నడుస్తున్నారు. అక్కడ ఎన్నెన్నో రకాల పూలమొక్కలు. అప్పుడే వికశిస్తున్నవి, రాలిపోతున్నవి. రాలి పోయినవి. రంగులు మారుతున్న ఆకులు. మొక్కలు, చెట్లు రాలిన వాటిని చూసి కన్నీరు పెడుతున్నాయా అనిపిస్తోంది. అక్కడున్న కుర్చీల్లో కూర్చొన్నారు.

“మీరు ఒంటరిగా ఉంటున్నారు. ఇది మీకు...” అంటుంటే,

“నేనే కాదు. మనుషులందరూ ఒంటరిగానే వస్తారు. ఒక్కోసారి కవలలు, ఇంకొంతమంది. ఒకరి తర్వాత ఒకరు వస్తారు. అలాగే ముందుగానో, వెనకాలో అందరూ వెళ్లిపోతారు. ఇది సహజం. సమూహంలో ఉన్నా ఒంటరితనంలో మనుషుల మనసులు వుంటాయి.”

‘‘ఇది మనుషుల జీవితంలో విషాదం అంటారా?”

“ఎందుకు అనాలి! మొదట్లో ఓ స్త్రీ–ఓ పురుషుడు, ప్రకృతి మాత్రమేగా. అసలు ప్రకృతి ఉన్నంత కాలం ఎవరయినా ఒంటరివారెలా అవుతారు. బతకటం ఓ కళ. కలిసి బతకటం, ఒంటరిగా ఉండటమూ అంతే. అందుకే అనేక మంది పది మందితో ఉన్నా, ఒక్కరే ఉన్నా విషాదంతో ఉంటారు. అయినా నన్ను చూడటానికి నాలుగు తరాల వారు వస్తుంటారు. మీ గురించి చెప్పండి” అంది శ్వేతాదేవి.

ఇద్దరూ తమ భర్తలతో గల విభేదాల గురించి చెప్పారు. అప్పుడు నవ్వింది. “ఎందుకు నవ్వు తున్నారు” అన్నారిద్దరు.

“ఇవన్నీ ఇప్పుడు మీ ఇద్దరే అనుభవిస్తున్నారా?”

“నిన్నటి తరాలు వేరు బామ్మగారూ... వారు బానిసలుగా బతికారు. రాజీ పడి బతికారు. వారు స్వేచ్ఛ గురించి ఆలోచించలేదు. అలా పుట్టి, ఏ మాత్రం గుర్తింపు లేకుండా, ఏ మాత్రం స్వతంత్రత లేకుండా కాలగర్భంలో కలిసిపోయారు.”

“స్వేచ్ఛ అంటే ఏమిటి?” అందామె సూటిగా.

“మీరు రాజీపడటం లేదా? మీరు ఎవరికీ బానిసలు కాదా? ప్రేమ గురించి మీ అభిప్రాయాలు ఏమిటి? మీ చిన్న అనుభవంతో మీరు పరిపూర్ణత సాధించాం అనుకుంటున్నారా?” అని ఆగింది.

“ఏ సంఘర్షణా లేకపోతే అది కుటుంబం ఎలా అవుతుంది? మనుషులంతా ఒకే రకంగా ఉండరు. ఒకే రకంగా ఆలోచించరు. పాతతరం వారిని బానిసలు అంటున్నారు. స్వేచ్ఛ, బానిసత్వాలకు కూడా లెక్కలున్నాయి. అప్పట్లో కుటుంబాల కోసం వారు రాజీపడకపోతే ఈ సమాజం ఇలా ఉండేదా? మీరు కేవలం పురుష అహంకారం గురించే మాట్లాడ తారా? అహంకారం స్త్రీలలో లేదా? మీరు కుటుం బాన్ని, మీరు పని చేస్తున్న సంస్థలని విడిగా ఎందుకు చూస్తున్నారు. కేవలం స్త్రీలు మాత్రమే యజమానులుగా ఉన్నా ఇవే పరిస్థితులు” అంది.

సహాయకురాలు జ్యూస్‌లు తీసుకుని వచ్చింది.

శ్వేతాదేవి అమ్మా నాన్నల గురించి, తన అన్న దమ్ముల గురించి, అక్కా చెల్లెళ్ల గురించి, అత్తవారింటి గురించి, తర్వాత తరాల గురించి చెప్పింది. నేను చిన్న చిన్న విషయాలకు ఇలా ఆలోచించుకుంటూ బయటకు పోవాలనుకుంటే ఎన్ని పెళ్లిళ్లు చేసుకోవాలి. ఎంతమందితో సహ జీవనం చేయాలో అంటూ నవ్వింది.

“అంటే అసలు ఏ పోరాటాలు వద్దు అంటారు. ఈ రోజుల్లో అది కుదురుతుందా?” అంది సరిత.

“నేను వద్దు అనటం లేదు. గత కాలం వారు ఏ పోరాటాలూ చేయకుండానే ఇన్ని ఆలోచనలు వచ్చాయా? ఇన్ని మార్పులు వచ్చాయా? పోరాటాలు కుటుంబాల్లోనేనా? వ్యక్తుల మధ్యనేనా? చివరికి ప్రకృతితో మనం అనుభూతి చెందుతూనే మనకు తగిన రీతిలో మార్చుకుంటున్నాం. వద్దన్నా ఏ పోరాటం ఆగదు తల్లులూ... నేను నచ్చనివారు చాలా మందున్నారు. నా కుటుంబంలో అనేక రకాల వారున్నారు. అందరికీ ఒకటే చెబుతాను. మీ పోరాటాలు మీవి మాత్రం కాదు. పక్కవారితో ముడిపడుంటాయి. ఇప్పుడు మీ ఇద్దరూ మీ భర్తలతో విడిపోవాలనుకుంటున్నారు. మంచిదే. సర్దుకుపోయే దారులు మూసుకుపోతే ఎవరూ కలిసి ఉండరు. చివరిగా ఓ విషయం చెబుతాను. ప్రపంచమంతా అంగీకరించేది అంటూ ఏదీ వుండదు. మీకు తృప్తి కలిగించే నిర్ణయాలు తీసుకోండి.”

* * *

సరిత, రంజితలు గదిలో వున్నారు.

“ప్రేమంటే ఏమిటి? స్వేచ్ఛ అంటే ఏమిటి? ఇవన్నీ ఎందుకు?” అంది సరిత.

“అన్వేషిద్దాం.” “ఒంటరిగానా? సామాజికం గానా? కుటుంబ పరంగానా?”

“ఆలోచిద్దాం. శ్వేతాదేవి గారు చెప్పారు కదా. ఇక్కడ కంప్లీట్ మాన్‌లూ, ఉమన్లూ ఉండరని. అదే నిజం అనిపిస్తోంది. ఇప్పుడు అమ్మా నాన్నలను చూడాలి. తర్వాత శ్రీరామ్ దగ్గరకు వెళ్తాను. మనసు విప్పి మాట్లాడతాను.”

‘మీటూ’ అంటూ, ‘మా వారితో మరోసారి శ్వేతాదేవి గారిని కలుస్తాను’ అంది సరిత. ★






తెలుగు రాష్ట్రాల బంగారు ఆర్చర్ జ్యోతి సురేఖతో భారత అత్యున్నత క్రీడాపురస్కారం దోబూచులాడుతోంది. 90కి పైగా అంతర్జాతీయ పతకాలతో పాటు ఒలింపిక్స్‌కు అర్హత సాధించినా మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్న పురస్కారం అందని ద్రాక్షలా తయారయ్యింది.

# తెలుగు తేజానికి ఎండమావిలా ఖేల్‌రత్న!

2028 లాస్ ఏంజెలిస్ ఒలింపిక్స్‌లో పాల్గొనటానికి అర్హత సాధించిన 29 ఏళ్ల ఈ విజయవాడ ఆర్చర్‌కు దేశఅత్యున్నత క్రీడాపురస్కారం ఖేల్ రత్న మినహా మిగిలిన పురస్కారాలన్నీ దక్కాయి.

**77 అంతర్జాతీయ పోటీలు- 91 పతకాలు**

కృష్ణాజిల్లా విజయవాడకు చెందిన జ్యోతి సురేఖ 11 సంవత్సరాల చిరుప్రాయంలోనే విలువిద్య సాధన మొదలుపెట్టి అత్యంత నిలకడగా రాణిస్తూ భారత అత్యుత్తమ కాంపౌండ్ ఆర్చరుగా గుర్తింపు తెచ్చుకొంది.

ప్రపంచవ్యాప్తంగా గత 15 సంవత్సరాల కాలంలో జరిగిన 77 అంతర్జాతీయ పోటీలలో భారత్‌కు జ్యోతి ప్రాతినిధ్యం వహించడమే కాదు.. ఇటీవలే ముగిసిన తైపీ అంతర్జాతీయ టోర్నీ వరకూ 91 పతకాలు సాధించడం ద్వారా తనకుతానే సాటిగా నిలిచింది. ఆసియా క్రీడలు, ఆసియా విలువిద్య పోటీలతో పాటు ప్రపంచకప్, కామన్వెల్త్ గేమ్స్, ప్రపంచ విలువిద్య పోటీలలో సైతం సత్తాచాటుకొంటూ వచ్చింది. భారత విలువిద్య క్రీడ చరిత్రలోనే ఆమె సాధించినన్ని పతకాలు, రికార్డులు మరే ఆర్చర్ సాధించలేదంటే ఆశ్చర్యంలేదు.

**అరుదైన, అసాధారణ రికార్డులు**

77 అంతర్జాతీయ పోటీలలో 7 ప్రపంచ, మూడు ఆసియా, 20 ప్రపంచకప్, రెండు ఆసియా క్రీడలు, 5 ఆసియా విలువిద్య పోటీలు, రెండు ప్రపంచ విశ్వవిద్యాలయ క్రీడలు, రెండు జూనియర్ ప్రపంచకప్ టోర్నీలు, దక్షిణాసియా (శాఫ్) దేశాల క్రీడలు సైతం ఉన్నాయి.

25సార్లు జాతీయ విలువిద్య పోటీలబరిలో నిలిచిన తొలి, ఏకైక ఆర్చర్ రికార్డును సైతం జ్యోతి సొంతం చేసుకోగలిగింది. జాతీయస్థాయిలోనే 36 స్వర్ణ, 13 రజత, 9 క్యాంస్య పతకాలు సాధించింది.

2021లో అమెరికా వేదికగా జరిగిన ప్రపంచ విలువిద్య పోటీల మూడు (వ్యక్తిగత, మిక్సిడ్, టీమ్) విభాగాల ఫైనల్స్ చేరడంతో పాటు మూడు రజత పతకాలు సాధించిన భారత తొలి మహిళా ఆర్చర్‌గా జ్యోతి అసాధారణ రికార్డు నెలకొల్పింది.

వివిధ ప్రపంచ విలువిద్య పోటీలలో 9 పతకాలు సాధించిన ఒకే ఒక్క ఆర్చర్ జ్యోతి మాత్రమే కాదు. 2022 ఆసియాక్రీడల విలువిద్యలో ఏకంగా మూడు బంగారు పతకాలతో హ్యాట్రిక్ ఘనను సొంతం చేసుకొంది.

మిక్సిడ్ టీమ్ విభాగంలో మొత్తం 1440 పాయింట్లకు 1431 పాయింట్లు సాధించిన భారత తొలి ఆర్చర్ గాను, 360కి 360 పాయింట్లు సాధించిన ప్రపంచ తొలి మహిళా కాంపౌండ్ ఆర్చర్ గాను, 2024 ప్రపంచ విలువిద్య పోటీల మూడు విభాగాలలోనూ స్వర్ణపతకాలు సాధించిన తొలి మహిళా కాంపౌండ్ ఆర్చర్ గాను ప్రపంచ రికార్డులు నెలకొల్పింది.

ప్రపంచ విలువిద్య కాంపౌండ్ విభాగంలో భారత్ ఇప్పటి వరకూ సాధించిన మొత్తం 15 పతకాలలో ఆమె సాధించినవే సగానికి పైగా ఉన్నాయి. ఇన్ని ఘనతలు, రికార్డులు సాధించినా...? భారత విలువిద్య ఖ్యాతిని అంతర్జాతీయంగా చాటడంతో పాటు దేశానికే గర్వకారణంగా నిలిచిన జ్యోతి సురేఖకు 2017 అర్జున క్రీడాపురస్కారం ఇచ్చి ప్రభుత్వం సత్కరించింది. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సైతం గ్రూపు-1 ఉద్యోగంతో పాటు ఇతర ప్రోత్సాహకాలు ఇచ్చి మరీ వెన్నుతట్టింది. అయితే దేశఅత్యున్నత క్రీడాపురస్కారం మేజర్ ధ్యాన్ చంద్ ఖేల్ రత్నకు అవసరమైన అర్హతలు అన్నీ ఉన్నా ఆమెను దురదృష్టం వెంటాడుతూ వస్తోంది.

2023 సంవత్సరం నుంచి ఖేల్ రత్న పురస్కారం రేసులో జ్యోతి సురేఖ నిలుస్తూ వచ్చింది. అవార్డు మార్గదర్శకాలు, అర్హత విధానం ప్రకారం ఆమె 2023 సంవత్సరంలో 148. 25, 2024లో 132.12, 2025లో 148.37 పాయింట్లతో అగ్రస్థానంలో నిలిచినా..ఆదరణ విషయంలో మిగిలిన (హాకీ, షూటింగ్, కుస్తీ, క్రికెట్, బ్యాడ్మింటన్) క్రీడల కంటే విలువిద్య వెనుకబడిన కారణంగా పురస్కారం దక్కకుండా పోతోంది. తెలుగు రాష్ట్రాలతో పాటు దేశంలోని కోట్లాదిమంది క్రీడాభిమానులు సైతం ఆమె ప్రతిభకు తగ్గట్టుగా న్యాయం జరగాలని కోరుకొంటున్నారు. మరోవైపు ఈ తెలుగు ఆర్చర్ మాత్రం వచ్చే ఏడాది జరిగే ఆసియా క్రీడలతో పాటు 2028లో జరిగే ఒలింపిక్స్‌లో పతకాలు సాధించగలిగితే దేశఅత్యున్నత క్రీడాపురస్కారం దానంతట అదే వస్తుందన్నధీమా, ఆత్మవిశ్వాసంతో తన సాధన కొనసాగిస్తోంది. కనీసం ఈ కొత్త సంవత్సరంలోనైనా జ్యోతి సురేఖ లక్ష్యం నెరవేరాలని కోరుకొందాం.



**కృష్ణారావు చొప్పరపు**
సీనియర్ జర్నలిస్ట్, 84668 64969

# నెల్లూరు విభాగ్ హిందూ సమ్మేళనాల చిత్రచయనిక



**ఒంగోలు** నగరంలోని అచలానంద సమ్మేళనంలో పూజ్యశ్రీ పరిపూర్ణ సిద్ధానంద స్వామివారు ఆశీఃప్రసంగం చేయగా, సహప్రాంత ప్రచారక్ జనార్దన్ ప్రసంగించారు. ఇందులో 620 మంది పాల్గొన్నారు.



**నెల్లూరు** వింజమూరులో సమ్మేళనంలో విభాగ్ కార్యకారిణి సభ్యులు బాలు సుబ్బారావు, రామతులసి, చవలి మల్లీశ్వరి పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 1200 మంది పాల్గొన్నారు.





**నెల్లూరు** నగరం కిసాన్‌బస్తీ సమ్మేళనంలో బేలూరు రామక్రిష్ణ మఠం స్వామీజీ పూజ్యశ్రీ హృదయానంద అనుగ్రహణ భాషణం గావించగా బాలుసుబ్బారావు ప్రసంగించారు. 580 మంది పాల్గొన్నారు.






**నెల్లూరు** జిల్లా సీతారామపురం గ్రామం సమ్మేళనంలో ప్రసంగిస్తున్న విశ్వహిందూపరిషత్ దక్షిణాంధ్ర ప్రాంత సంఘటన మంత్రి శ్రీనివాసులు రెడ్డి. ఈ కార్యక్రమంలో 452 మంది పాల్గొన్నారు.






**నెల్లూరు** నగరం కోటమిట్ట బస్తి సమ్మేళనంలో విశేషంగా ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు. ఈ కార్యక్రమంలో ఇనమడుగు సత్యానంద ఆశ్రమం పీఠాధిపతులు శ్రీశ్రీశ్రీ హరితీర్థస్వామి ఆశీః ప్రసంగం చేశారు. హిందూ చైతన్య వేదిక ప్రాంత సహసంయోజక్ కోదూరు జయరాం ప్రసంగించారు. ఈ సమ్మేళనంలో 429 మంది పాల్గొన్నారు.

# వివిధ స్థలాలలో హిందూ సమ్మేళనాలు




**సత్యసాయి** జిల్లా సోమందేవ్‌పల్లిలో జరిగిన సమ్మేళనంలో భువనేశ్వరి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ కమలానందభారతి స్వామీజీ అనుగ్రహభాషణం చేశారు. ప్రాంత సహకార్యవాహ మాలపాటి శ్రీనివాసరెడ్డి ప్రసంగించారు. సమ్మేళనంలో 5850 మంది పాల్గొన్నారు.




**తాడిపత్రి** సమ్మేళనంలో శ్రీశ్రీశ్రీ కమలానందభారతి స్వామీజీ ఆశీఃప్రసంగం గావించారు. విభాగ్ ప్రచారక్‌లో లక్ష్మణ్ ప్రసంగించారు. 4100 మంది పాల్గొన్నారు.




**మైదుకూరు**లో జరిగిన సమ్మేళనంలో శ్రీశ్రీశ్రీ తురియానంద స్వామిజీ ఆశీఃప్రసంగం చేయగా, ప్రాంత సద్భావన ప్రముఖ్ ఓలేటి సత్యనారాయణ ప్రసంగించారు. ఈ సమ్మేళనంలో 4030 మంది పాల్గొన్నారు.




**బ్రహ్మంగారి** మఠం (కడపజిల్లా)లో జరిగిన సమ్మేళనంలో శ్రీఈశ్వరిదేవి మఠం పీఠాధిపతులు శివకుమారస్వామి, తోట్లపల్లి అచలానంద ఆశ్రమం స్వామిజీ శ్రీశ్రీశ్రీ విరజానంద ఆశీఃప్రసంగం చేశారు. ప్రాంత కార్యకారిణి సభ్యులు యుగంధర్ ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో 2680 మంది ఉపస్థితులైనారు.




**తిరుపతి** పుత్తూరు సమ్మేళనంలో శ్రీ జగన్మాత సేవాశ్రమం పీఠాధిపతులు (రచపాలెం) పూజ్యశ్రీ శివానంద అనుగ్రహణ భాషణం గావించగ సహ ప్రాంత కళాశాల విద్యార్థి ప్రముఖ్ వేములపాటి రవి మాట్లాడారు. 422 మంది పాల్గొన్నారు.

# బాల జాగృతి

## భక్తాగ్రేసరులు

## జ్ఞాన్‌దేవ్



జ్ఞాన్‌దేవ్ సాధారణ శకం 1275లో విఠల్‌పంత్, రుక్మాబాయి దంపతులకు జన్మించారు. తండ్రి వద్దే వేదం అభ్యసించారు. పదమూడవ ఏటనే గీతా వ్యాఖ్యానం 'జ్ఞానేశ్వరీ' రాశారు. ఆత్మజ్ఞాన స్వీయానుభవ గ్రంథం (అమృతానుభవం) ఎనిమిది వందల ద్విపదల్లో రాసిన అసమాన యోగీంద్రులు. ఏటా ఆషాఢ, కార్తిక ఏకాదశుల్లో పండరీయాత్రకు చేసే పర్కారీ సంప్రదాయానికి ఆయనే ఆద్యులుగా చెబుతారు. సోదరులు నివృత్తి, సోహన్, సోదరి ముక్తాబాయితో కలసి ఉత్తర, దక్షిణభారతంలోని ప్రముఖ పుణ్యక్షేత్రాలు... ద్వారక, అయోధ్య, మథుర, హరిద్వార్, వారణాసి, ఉజ్జయిని, తిరుమల, రామేశ్వరం, మథురై, గోకర్ణం తదితర క్షేత్రాలను సందర్శించారు. యోగులైన వీరు భక్తి జ్ఞానమార్గాలను పటిష్టం చేశారు. 'ఏ జాతిలో పుట్టినా చేసే పనులే ప్రధానం. అంతా సమానం' అని చాటి చెప్పారు. శివ, హరి, బ్రహ్మ, సరస్వతి అంశలుగా ప్రశంసలు అందుకున్న జ్ఞాన్‌దేవ్ ఏకోదరులంతా అతి చిన్న వయస్సులోనే సమాధి చెందారు.

## కథ | కోతలరాయుడు

ఒక రోజున ఒక వస్తాదు రాజుగారి వద్దకు వచ్చాడు.

"రాజా! నేను చాలా బలవంతుణ్ణి. ఒకసారి పర్వతాన్ని కూడా పైకి ఎత్తాను. నేను రోజూ వంద శేర్ల పాలు తాగుతాను. సింహాలతో కూడా పోట్లాడగలను" అని చెప్పాడు.

ఆ కండలు తిరిగిన వీరుని చూసి రాజుగారు చాల మెచ్చుకున్నారు. 'ఇటువంటి వీరుడు నా రాజ్యంలో ఉంటే మున్ముందు చాల ఉపయోగ ముంటుంది' అనుకొని రాజుగారు అతణ్ణి తన కొలువులో ఉద్యోగిగా నియమించారు.

నిజానికి ఆ వస్తాదుకు పనేమీ ఉండేది కాదు. మితిమీరి తినడం, గుర్రుపెట్టి నిద్రపోవడం! ఇట్లా కొన్నాళ్లు గడచింది.

అక్కడకు దగ్గరలో ఒక పెద్ద అడవి ఉంది. రాత్రి కాగానే తోడేళ్లు, పెద్దపులుల వంటి క్రూర జంతువులు ఆ రాజ్యంలోనికి ప్రవేశించి పశువులు, మనుషులపై దాడి చేయసాగాయి.

ప్రజలు వచ్చి రాజుగారితో తమ కష్టాల్ని చెప్పుకున్నారు. రాజుగారికి వస్తాదు, అతని సాహస కృత్యాలు జ్ఞాపకం వచ్చాయి. వెంటనే వస్తాదును పిలిపించి 'నీవు ఇదివరకు ఒక పర్వతాన్ని ఎత్తి అవతల పడవేసినట్లు చెప్పావు. అది నాకు గుర్తుంది. ఇప్పుడు మన రాజ్యంలో అడవిలోని పర్వతాన్నిఎత్తి ఎక్కడైనా పడవేయాలి' అని చెప్పారు.

అందుకు అంగీకరించాడు వస్తాదు. ఆ రోజున



## పద్యం

**హీనగుణమువాని నిలుజేరనిచ్చిన**
**నెంతవానికైన నిడుము గలుగు**
**ఈగ కడుపు జొచ్చి యిట్టట్టు సేయదా**
**విశ్వదాభిరామ! వినుర వేమ!**

భావం : ఈగ కడుపులోకి వెళితే వికారం కలిగి ఇబ్బంది పెడుతుంది కదా! అలాగే, నీచుడిని ఇంట్లోకి చేరనిస్తే ఎంత వారికైనా కష్టాలు తప్పవు.

## శ్లోకం

**పద్మాకరం దినకరో వికచం కరోతి**
**చంద్రో వికాసయతి కైరవ చక్రవాలం**
**నాభ్యర్థితో జలధరోపి జలం దదాతి**
**సంతః స్వయం పరహితే విహితాభియోగాః**

భావం : సూర్యచంద్రులు తమను ప్రార్థించకుండానే పద్మాలను, కలువలను వికసింపచేస్తున్నారు. మేఘుడు కూడా అర్థించకుండానే నీటిని ఇస్తున్నాడు. సత్పురుషులు కూడా తమను యాచించకుండానే పరులకు హితం చేయడంలో నిమగ్నులై ఉంటారు.

## జత పర చండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| రామాయణం | కాళిదాసు |
| అర్థశాస్త్రం | విష్ణుశర్మ |
| పంచతంత్రం | మెగస్తనీస్ |
| అభిజ్ఞాన శాకుంతలం | వాల్మీకి |
| ఇండికా | కౌటిల్యుడు |

సమాధానాలు : రామాయణం-వాల్మీకి, అర్థశాస్త్రం-కౌటిల్యుడు, పంచతంత్రం-విష్ణుశర్మ, అభిజ్ఞాన శాకుంతలం-కాళిదాసు, ఇండికా-మెగస్తనీస్.

నిర్వహణ : నయనశ్రీ

## శాస్త్రవేత్తలు

### సూరి భగవంతం



ఆంధ్రప్రదేశ్‌లోని ఉమ్మడి కృష్ణా జిల్లా ఆగిరిపల్లిలో 1909 అక్టోబర్ 14న జన్మించారు. భౌతికశాస్త్రంలో డిగ్రీ పూర్తి చేసి కలకత్తాలో సర్ సీవీ రామన్ దగ్గర రీసెర్చ్ స్కాలర్‌గా చేరి పరిశోధన రంగంలో ఎన్నో మెలకువలు నేర్చుకున్నారు. 1962 చైనా-భారత్ యుద్ధం తర్వాత వై.బి.చవాన్ రక్షణ మంత్రిగా ఉన్నప్పుడు సూరి భగవంతం డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ అధిపతిగా చేరి ఎంతో ప్రగతి సాధించారు. దేశ రక్షణ రంగానికి సంబంధించి కీలక పరిశోధనలు చేశారు. దేశమంతా ఇరవైకి పైగా ప్రయోగ శాలలు ప్రారంభించి యుద్ధ రంగానికి అవసరమైన క్షిపణులు, విమానాలు, ట్యాంకులు, రాడార్లు, ఎలక్ట్రానిక్ పరికరాలు తయారుచేశారు.

## జనరల్ నాలెడ్జ్

1. భారతదేశంలో తొలి జాతీయ ఉద్యానవనం ఏది?
2. భారతదేశంలో తొలి మహిళా గవర్నర్ ఎవరు?
3. మనదేశంలో మొట్టమొదటి ఐఐటీ ఏది?

జవాబులు : 1. జిమ్ కార్బెట్ నేషనల్ పార్క్ (ఉత్తరాఖండ్) 2. సరోజినీ నాయుడు 3. ఐఐటీ ఖరగ్‌పూర్.



మామూలు కంటే ఎక్కువ తిండి తిని, బోలెడన్ని పాలు తాగాడు. రాజు గారు, మిగతా ఉద్యోగులూ తన వెంట రాగా ఆ వస్తాదు.. పర్వతం వద్దకు చేరుకున్నాడు. వెంటనే వస్తాదు రాజుగారితో "మహారాజా! మీ భటుల చేత పర్వతాన్ని తవ్వించండి. అప్పుడు దానిని పైకెత్తి అవతల పడేస్తాను" అన్నాడు.

రాజుగారికి పిచ్చెక్కినంత పనైంది. "పర్వతాన్ని తవ్వడమేంటి? నువ్వే కదా గతంలో ఓ పర్వతాన్ని సైతం ఎత్తి పడేశానని చెప్పావు?" అని అడిగారు.

'ఔను! పర్వతాన్ని ఎత్తినట్లు చెప్పాను కాని నేను తవ్వి పైకెత్తానని చెప్పలేదే' అన్నాడు వస్తాదు.

రాజు గారికి అంతులేని కోపం వచ్చింది. "వీడి మాటలు నమ్మి, ఇంతకాలం అనవసరంగా మేపాం. ఈ మోసగాడిని తన్ని తరిమేయండి. ఇటువంటి కోతలరాయుళ్లు మనకొద్దు" అన్నారు రాజుగారు. ★

## మెదడుకు మేత



ముళ్ల కంచెలో
మిఠాయి పొట్లం..
ఏమిటది?

జవాబు : పనసపండు

## మంచిమాట

విజయావకాశాలు ప్రతి చోట ఉంటాయి. కానీ చాలా మంది వాటిని గుర్తించడంలోనే విఫలమవుతారు




# వారఫలాలు

05-11 జనవరి 2026




సింహంభట్ల సుబ్బారావు

6300674054


**మేషం :** అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం

ఆశ్చర్యకరమైన సంఘటనలు ఎదురవుతాయి. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. పలుకుబడి కలిగిన వారితో పరిచయాలు ఏర్పడతాయి. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. కొన్ని సమస్యలు తీరి ఊపిరిపీల్చుకుంటారు. ఉద్యోగస్తులు కోరుకున్న మార్పులు పొందుతారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులు, రచయితలకు విశేషంగా కలసివస్తుంది. 6,7 తేదీల్లో దూరప్రయాణాలు. కుటుంబంలో సమస్యలు. కనకధారా స్తోత్రాలు పఠించండి.

**వృషభం :** కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు

చిన్ననాటి స్నేహితుల నుంచి శుభవార్తలు. వాహనాలు, భూములు కొనుగోలు చేస్తారు. సేవా కార్యక్రమాలలో పాల్గొంటారు. పాత సంఘటనలు గుర్తుకువస్తాయి. వ్యాపారులు లక్ష్యాల మేరకు లాభాలు అందుకుంటారు. రాజకీయవేత్తలకు ఆహ్వానాలు అందు తాయి. కళాకారులు, పరిశోధకులు పట్టిందే బంగారమే. 8,9 తేదీలలో అనుకోని ఖర్చులు. ఆరోగ్యం మందగిస్తుంది. ఆదిత్య హృదయం పఠించండి.

**మిథునం :** మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు

మీ ప్రతిపాదనలను కుటుంబసభ్యులు వ్యతిరేకిస్తారు. కొన్ని సమస్యలు సహనాన్ని పరీక్షిస్తాయి. ఆరోగ్యంపై దృష్టి సారించండి. విలువైన వస్తువులు చేజార్చుకుంటారు. వ్యాపారులకు కొంత గందరగోళంగా ఉంటుంది. ఉద్యోగులకు మరింత పనిభారం తప్పదు. కళాకారులకు ఒత్తిడులు పెరుగుతాయి. పరిశోధకులు, రచయితలకు విదేశీ పర్యటనలు వాయిదా. 7,8 తేదీల్లో శుభవార్తలు. వాహనయోగం. విష్ణుధ్యానం చేయండి.

**కర్కాటకం:** పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష

పరిచయాలు మరింత పెరుగుతాయి. చిన్ననాటి స్నేహితులను కలుసుకుని మంచీచెడ్డా విచారిస్తారు. వాహనసౌఖ్యం. మీ నిర్ణయాలపై కుటుంబంలో ఆమోదం లభిస్తుంది. వ్యాపారస్తులు గతం కంటే మరింత పుంజుకుంటారు. ఉద్యోగులకు విధుల్లో ఆటంకాలు తొలగుతాయి. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు ఊరటనిచ్చే ప్రకటన రావచ్చు. 10,11 తేదీల్లో వృథా ఖర్చులు. స్నేహితులతో తగాదాలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

**సింహం :** మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం

నూతన ఉద్యోగాన్వేషణలో విజయం సాధిస్తారు. పలుకుబడి పెరుగుతుంది. ఆస్తుల విషయంలో చిక్కులు తొలగుతాయి. వ్యాపారస్తులు ఆశించిన లాభాలు అందుకుంటారు. ఉద్యోగులకు ఉన్నత హోదాలు, ఇంక్రిమెంట్లు. రాజకీయవేత్తలు, కళాకారులు, రచయితలకు మరింత ఉత్సాహ వంతంగా ఉంటుంది. 6,7 తేదీల్లో దూర ప్రయాణాలు. అనుకోని ఖర్చులు. ఆదిత్య హృదయం పఠించండి.

**కన్య :** ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు

ధార్మిక కార్యక్రమాలలో పాల్గొంటారు. ఆధ్యాత్మిక భావాలు పెరుగుతాయి. ఇంటి నిర్మాణయత్నాలు ముమ్మరం. వ్యాపారస్తులు పెట్టుబడులు సమకూరి ఊరట చెందుతారు. ఉద్యోగులకు ఇబ్బందులు తొలగి ముందుకు సాగుతారు. కళాకారులు, రచయితలకు శుభవార్తలు అందుతాయి. 9,10 తేదీల్లో సోదరులతో వివాదాలు. ఆలోచనలు స్థిరంగా ఉండవు. అనారోగ్యం. శివాష్టకం పఠించండి.

**తుల :** చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు

స్థిరాస్తి వివాదాలు కొలిక్కి వస్తాయి. వాహనాలు, ఆభరణాలు కొనుగోలు చేస్తారు. కొత్త కాంట్రాక్టులు దక్కుతాయి. వ్యాపారస్తులు లాభాలు ఆర్జిస్తారు. ఉద్యోగస్తులకు కొత్త హోదాలు దక్కుతాయి. పారిశ్రామికవేత్తలు, క్రీడాకారులు, పరిశోధకులకు అరుదైన ఆహ్వానాలు అందుతాయి. 9,10 తేదీల్లో అనుకోని ప్రయాణాలు. బంధువులతో విభేదాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**వృశ్చికం :** విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ

వాహనాలు కొనుగోలు. ఆత్మీయుల నుంచి ఆహ్వానాలు అందుకుంటారు. వ్యాపారులు ఆశించిన పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు పనిభారం నుంచి కొంత ఉపశమనం. పారిశ్రామిక వర్గాలకు మరింత సానుకూలత. పరిశోధకులు, కళాకారుల ఆశలు ఫలిస్తాయి. 5,6 తేదీలలో అనారోగ్యం. వృథా ఖర్చులు. ఆకస్మిక ప్రయాణాలు. హయగ్రీవస్తోత్రాలు పఠించండి.

**ధనుస్సు :** మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం

ఆత్మీయుల ఆదరణ పొందుతారు. నిరుద్యోగులలో అనుకున్న లక్ష్యాలు సాధించాలన్న తపన పెరుగుతుంది. వ్యాపారులు తగినంత లాభాలతో ఉత్సాహంగా గడుపుతారు. ఉద్యోగులకు పదోన్నతి అవకాశాలు. పారిశ్రామికవర్గాలకు ఆకస్మిక విదేశీ యానం. రచయితలు, వైద్యుల కృషి ఫలిస్తుంది. 7,8 తేదీల్లో కుటుంబంలో చికాకులు. దూర ప్రయాణాలు. శ్రీనృసింహస్తోత్రాలు పఠించండి.

**మకరం :** ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు

పలుకుబడి కలిగిన వ్యక్తులు పరిచయం కాగలరు. ఆలోచనలు వెంటనే కార్యరూపం దాలుస్తాయి. శుభకార్యాలపై దృష్టి సారిస్తారు. దైవకార్యాలు నిర్వహిస్తారు. గృహం కొనుగోలు యత్నాలలో పురోగతి. విద్యార్థుల ప్రతిభ వెలుగులోకి వస్తుంది. రాజకీయవేత్తలకు కొద్దిపాటి పదవులు లభిస్తాయి. కళాకారులు, క్రీడాకారులకు ఆహ్వానాలు రాగలవు. 9,10 తేదీల్లో వ్యయప్రయాసలు. రాఘవేంద్రస్తోత్రాలు పఠించండి.

**కుంభం :** ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు

ఆశ్చర్యకరమైన సంఘటనలు ఎదురవుతాయి. ఆరోగ్యం కుదుట పడుతుంది. ఇంటి నిర్మాణ యత్నాలు కలసివస్తాయి. వ్యాపారులకు అనుకూల స్థితి. ఉద్యోగులకు కీలక సమాచారం అందుతుంది. పారిశ్రామికవేత్తలకు శుభవార్తలు. కళాకారులు, వైద్యులకు ఒత్తిడులు తొలగుతాయి. 10,11 తేదీల్లో వ్యయప్రయాసలు. కుటుంబసభ్యులతో వివాదాలు. ఆంజనేయ దండకం పఠించండి.

**మీనం :** పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి

నిరుద్యోగులకు ఇంటర్వ్యూలు అందుతాయి. స్థిరాస్తి వివాదాలను పరిష్కరించుకుంటారు. దూరపు బంధువుల నుంచి అందిన సమాచారం ఉత్సాహాన్నిస్తుంది. వ్యాపారులు లాభాల దిశగా సాగుతారు. ఉద్యోగులకు విధుల్లో మరింత సానుకూలత. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు శుభవార్తలు. రచయితలు, క్రీడాకారులకు విశేష ఆదరణ. 5,6 తేదీల్లో వ్యయప్రయాసలు. శారీరక రుగ్మతలు. ఆకస్మిక ప్రయాణాలు. నవగ్రహస్తోత్రాలు పఠించండి.

# పదరసం-545

## ఆధారాలు

**అడ్డం**

1. మారీచ సుబాహుల తల్లి (3)
3. నూలు వడికేది...చరఖా (2)
4. అర్జునుడి ధనుస్సు (3)
6. కలహం (3)
7. పీయూషం (2)
9. సంపదలు (3)
10. కణుపు, పండుగ (2)
12. శకటం (2)
13. సంవత్సరం (2)
14. చోటు, స్థానం (2)
15. మహాలక్ష్మి స్తుతి (3)
17. ఇదో కాయ/ఫలం (2)
19. మరో గొప్ప వదాన్యుడు (2)
21. అత్యాశ (2)
22. ముగ్గు (4)
24. ఎక్కువ. ఎటు చదివినా ఒకటే (3)
26. శత్రువు (2)
27. ఆచూకీ (2)
28. ప్రత్యక్షం కానిది... (3)
29. గోగు వంటి సంబంధిత తడప (2)
30. సరస్వతి (2)
31. కవి పాపరాజు ఇంటి పేరు (3)

**నిలువు**

1. తపస్సు చేసే వాడు (3)
2. స్వప్నాలు (3)
3. బాడుగే...చెల్లాచెదరు (3)
4. ఇదో రకం వివాహం (3)
5. నమస్కారాలు (4)
7. మంచిదారి, సన్మార్గం (3)
9. సాక్ష్యం, నిదర్శనం (3)
11. మహాప్రస్థాన కర్త పేరు పొడి అక్షరాలు (2)
12. రుధిరం (2)
13. సంగీత ప్రధాన వేదం (2)
14. మాంగల్యం (2)
16. వరాహం (3)
17. చందమామే (3)
18. రామయ్యకు పండ్లు ఇచ్చిన మాత (3)
19. త్రిమూర్తుల్లో ఒకరు (2)
20. సింహం (3)
21. ఈవిడ కాదు...(3)
23. కిటికి (3)
25. అంగడి, బజారు (3)
26. కదళీఫలం (3)
27. దయ, కరుణ (2)
29. స్వర్గం (2)

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | 2 | ■ | 3 | | ■ | 4 | | 5 |
| | ■ | 6 | | | ■ | 7 | | ■ | |
| 8 | 9 | | ■ | | ■ | 10 | | ■ | |
| ■ | | ■ | 11 | ■ | 12 | | ■ | 13 | |
| 14 | | ■ | 15 | 16 | | ■ | 17 | | ■ |
| | ■ | 18 | ■ | | ■ | 19 | | ■ | 20 |
| ■ | 21 | | ■ | 22 | 23 | | | ■ | |
| ■ | 24 | | 25 | ■ | | ■ | ■ | 26 | |
| 27 | | ■ | 28 | | | ■ | 29 | | ■ |
| | ■ | 30 | | ■ | ■ | 31 | | | ■ |

## పదరసం - 544 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 మ | 2 కు | 3 టం | ■ | 4 గో | 5 వా | ■ | 6 గి | రీ | 7 శం |
| ■ | 8 శ | క | లం | ■ | 9 మ | ది | రి | ■ | క |
| 10 వ | ■ | సా | ■ | 11 సే | న | ■ | 12 జ | 13 ల్లు | లు |
| 14 కు | వ | ల | 15 యం | ■ | ■ | 16 అ | ■ | మ | ■ |
| ళ | ■ | ■ | త్రం | ■ | 17 ల | హ | రి | ■ | 18 కా |
| 19 మా | న | 20 సం | ■ | 21 కా | ■ | ల్య | ■ | 22 జ | యం |
| త | ■ | 23 షా | 24 తా | ళం | ■ | ■ | 25 కా | న | ■ |
| ■ | 26 ప్ర | తి | మ | ■ | 27 తే | రు | ■ | వ | ■ |
| 28 ప్ర | భ | ■ | 29 ర | 30 కా | లు | ■ | 31 తీ | రి | 32 క |
| ■ | 33 వ | ల | లు | డు | ■ | 34 ఓ | ర్పు | ■ | లి |

సి ని మా

తెలుగు సినిమా 2025లో కొన్నిసార్లు పరుగులు తీసింది. మరికొన్నిసార్లు నత్తనడకన సాగింది. ఇంకొన్ని సార్లు ఉసూరుమనిపించింది. వెరసి గతంలో కన్నా తక్కువ సక్సెస్ రేట్‌నే చూసింది. ఈ ఏడాది మూడు సినిమాలు మాత్రమే మూడు వందల కోట్ల గ్రాస్‌ను చూశాయి. మిగిలిన వాటిలో ఏదీ రూ. 200 కోట్ల పై మార్కు టచ్ చేయలేకపోయింది. ఈ ఏడాది స్ట్రెయిట్ మూవీస్ 212 కాగా, 91 డబ్బింగ్ సినిమాలు వెరసి 303 చిత్రాలు వెలుగు చూశాయి. సక్సెస్ రేటు చూస్తే 5 శాతం లోపే ఉండటం గమనార్హం!




# కొత్త ఆశలతో నూతన ఏడాదిలోకి...

ఎప్పటిలానే సంక్రాంతికి సినిమాలు వెలుగులు పంచాయి. బాలకృష్ణ 'డాకూ మహారాజ్'తో తెలుగు సినిమా తొలి హిట్‌ను చూసింది. తరువాత రెండు రోజులకే వచ్చిన వెంకటేశ్ 'సంక్రాంతికి వస్తున్నాం' బంపర్ హిట్‌గా నిలిచింది. అలా ఆరంభంలోనే జనవరి మాసం ఆనందం పంచింది. ఆ నెలలో మొత్తం 22 సినిమాలు విడుదల కాగా, అందులో ఏడు అనువాద చిత్రాలు. అయితే రామ్ చరణ్ 'గేమ్ చేంజర్' అభిమానులకు నిరాశ మిగిల్చింది. ఫిబ్రవరిలో 16 స్ట్రెయిట్ మూవీస్‌తో పాటు ఆరు డబ్బింగ్ సినిమాలు రాగా, నాగచైతన్య 'తండేల్' మాత్రమే మంచి విజయాన్ని సొంతం చేసుకుంది. మిగిలిన వాటిలో సందీప్ కిషన్ 'మజాకా', బ్రహ్మానందం తన తనయుడు గౌతమ్‌తో కలిసి చేసిన 'బ్రహ్మ ఆనందం'తో కాసిన్ని నవ్వులు పూయించాయి. మార్చిలో 23 స్ట్రెయిట్ మూవీస్, ఏడు అనువాద చిత్రాలు వెలుగు చూశాయి. ఇందులో చిన్న సినిమాగా వచ్చి పెద్ద విజయాన్ని చూసింది 'కోర్టు'. లీగల్ డ్రామాగా రూపొందిన ఈ సినిమాలోని కథాంశం జనాన్ని ఆకట్టుకుంది. నెలాఖరులో వచ్చిన 'మ్యాడ్ స్క్వేర్' కూడా సక్సెస్ రూటులోనే సాగింది. 2023లో అలరించిన 'మ్యాడ్' సినిమాకు సీక్వెల్‌గా రూపొందిన 'మ్యాడ్ స్క్వేర్' మార్చిలో విజయం సాధించిన రెండో సినిమాగా నిలిచింది.

ఏప్రిల్‌లో మొత్తం 25 స్ట్రెయిట్ తెలుగు మూవీస్, మూడు డబ్బింగ్ సినిమాలు విడుదలయ్యాయి. 'ఓదెల-2'లో తమన్నా నాగసాధువుగా నటించి మెప్పిస్తుందని జనాలు భావించారు కానీ ఆ సినిమా నిరాశ పరిచింది. విజయశాంతి ప్రధాన పాత్రలో రూపొందిన కళ్యాణ్ రామ్ 'సన్నాఫ్ వైజయంతి' కూడా మురిపించ లేకపోయింది. మోహన్ లాల్ అనువాద చిత్రం 'తుడరుమ్' మంచి ఆదరణ చూరగొంది. నాని హీరోగా రూపొందిన 'హిట్-3' మే 1న వచ్చి మంచి విజయాన్ని అందుకొంది. ఆ స్థాయిలో కాకపోయినా చివర్లో వచ్చిన 'భైరవం' కూడా పరవాలేదనిపించింది. మేలో మొత్తం 17 తెలుగు చిత్రాలు, 12 అనువాదాలు వెరసి 29 సినిమాలు వెలుగు వచ్చినా, పర్సంటేజ్‌లో పస చూపించలేక పోయాయి. డబ్బింగ్ మూవీస్‌లో టామ్ క్రూజ్ నటించిన 'మిషన్ ఇంపాజిబుల్ - ద ఫైనల్ రికనింగ్' తెలుగు వర్షన్‌లో కొన్నిచోట్ల అలరించింది. జూన్ లో 10 స్ట్రెయిట్ మూవీస్, 10 డబ్బింగ్ పిక్చర్స్ వెలుగు చూశాయి. వీటిలో 'కుబేర' ఒక్కటే కాసులు చూసింది. అయినా ఆ సినిమా సైతం లాభాల బాట పట్టింది లేదు. జూలైలో 22 సినిమాలు జనం ముందు నిలిచాయి. వాటిలో నేరుగా తెలుగులో రూపొందినవి 15 కాగా, అనువాద చిత్రాలు ఏడున్నాయి. ఈ నెలలో ఊరించిన సినిమాలుకొన్ని ఉన్నా, అవేవీ అంతగా అలరించలేకపోయాయి. అనూహ్యంగా అనువాద చిత్రం 'మహావతార్ - నరసింహ' ఘనవిజయం సాధించింది. ఆగస్టులో 16 స్ట్రెయిట్ సినిమాలు, 6 డబ్బింగ్ పిక్చర్స్ మొత్తం 22 చిత్రాలు వెలుగు చూసినా ఏదీ విశేషాదరణ పొందలేకపోయింది. జనవరి తరువాత మళ్లీ వెలుగులు పంచిన మాసంగా సెప్టెంబర్‌ను పేర్కొనవచ్చు. ఈ నెలలో చిన్నసినిమా 'లిటిల్ హార్ట్స్' మంచి విజయం సాధించింది. ఇక తేజ సజ్జా నటించిన 'మిరాయ్' సూపర్ హిట్‌గా నిలిచింది. పవన్ కళ్యాణ్ 'ఓజీ' భారీ ఓపెనింగ్స్ చూసింది. ఇలా తెలుగు సినిమాకు వసూళ్ల వర్షాలు కురవడంతో కొంత ఊరట లభించింది.

ఈ యేడాది అక్టోబర్ ఆనందం పంచిందనే చెప్పాలి. 'కాంతారా చాప్టర్ 1' అనూహ్య విజయం సాధించి, తెలుగు నేలపైనా మంచి వసూళ్ళ రాబట్టింది. అక్టోబర్‌లో 14 స్ట్రెయిట్ మూవీస్, 7 అనువాదాలు పలకరించాయి. ఈ నెలలోనే బాహుబలి రెండు సిరీస్‌ను ఏకం చేసి 'బాహుబలి- ద ఎపిక్'ను విడుదల చేయగా ఆ సినిమా సైతం వసూళ్ల వర్షం కురిపించింది. యంగ్ హీరో కిరణ్ అబ్బవరం 'కె-ర్యాంప్' సేఫ్ ప్రాజెక్ట్‌గా నిలచింది. ఈ యేడాది అత్యధిక చిత్రాలు చూసిన మాసంగా నవంబర్ నిలచింది. ఆ నెలలో 45 చిత్రాలు విడుదలకాగా, నేరుగా తెలుగులో తీసినవి 32 ఉన్నాయి. 13 డబ్బింగ్ సినిమాలు. ఇన్ని వచ్చినా ఆనందం పంచినవి లేవనే చెప్పాలి. 'రాజు వెడ్స్ రాంబాయి' మంచి ఆదరణ చూరగొంది. డిసెంబర్ తెలుగు సినిమాకే కాదు యావత్ దక్షిణాది చిత్రసీమకు ఓ గుణపాఠం నేర్పింది. డిసెంబర్ 5వ తేదీన బాలకృష్ణ-బోయపాటి శ్రీను కాంబోలో క్రేజీ ప్రాజెక్ట్ 'అఖండ-2-తాండవం' రిలీజ్ కావలసి ఉంది. ఈ సినిమా కారణంగా ముందుగా ఆ తేదీని ఎంచుకున్న చిన్న చిత్రాలు పక్కకు తొలిగాయి. అయితే అనుకున్న సమయానికి 'అఖండ-2' సందడి చేయలేక పోయింది. వారం తరువాత డిసెంబర్ 12న విడుదలైంది. ఆ రోజును ఎంచుకున్న చిన్న సినిమాలకు మళ్లీ దెబ్బ పడింది. తరువాతి వారం 19వ తేదీన జేమ్స్ కేమరాన్ డబ్బింగ్ మూవీ 'అవతార్-3' కారణంగా పలు చిన్న సినిమాలు చితికి పోయాయి. డిసెంబర్ నెలలో 22 చిత్రాలు రాగా, అందులో 19 నేరుగా తెలుగులో రూపొందినవి - మూడు అనువాదాలు ఉన్నాయి. వీటిలోనూ 'అఖండ-2', 'అవతార్-3' మాత్రమే బాక్సాఫీస్ వద్ద సందడి చేశాయి. ఈ చిత్రాలు ఇంకా థియేటర్లలో కొనసాగుతూ ఉన్నాయి. ఏది ఏమైనా నిర్మాతలు ఎంత భారీ చిత్రం తీసినా దానిని అనుకున్న సమయానికి ఎలా విడుదల చేసుకోవాలో నేర్చుకో వలసిన పరిస్థితి ఏర్పడింది.

2025లో విజయాల శాతం తక్కువగా ఉండటంతో కొత్త సంవత్సరం రాబోతున్న సినిమాల మీద ఆశలు పెట్టుకుని ముందుకు సాగడమే మిగిలింది.

– **అరుణ**, సీనియర్ ఫిల్మ్ జర్నలిస్ట్

# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు
















వెల : ₹.250/- | వెల : ₹.100/- | వెల : ₹.400/- | వెల : ₹.300/- | వెల : ₹.151/-













వెల : ₹.800/900 : 999/1200 | వెల : ₹.100/- | వెల : ₹.150/- | వెల : ₹.99/-
















వెల:₹.1598/- సెట్ | వెల:₹.449/- | వెల :₹.450/- | వెల : ₹.400/- | వెల : ₹.145/-

పై పుస్తకములకు మరియు కొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి..

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

**సాహిత్య నికేతన్ :** కేశవనిలయం, బర్కత్‌పురా. 040-27563236, 9290127329, 8179163138

**సాహిత్య నికేతన్ :** వై.ఎం.ఐ.ఎస్. బిల్డింగ్, సిబిఐ ఆఫీస్ రోడ్, కోఠీ, హైదరాబాద్. 9440589722,

**సాహిత్య నికేతన్ :** ఏలూరు రోడ్, రామమందిరంవీధి, గవర్నరు పేట, విజయవాడ - 2. 8333812687

From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com

Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 78 Issue : 12

Shrutham
SCHOOL - INTERNATIONAL
WISDOM | HARMONY | DHARMA

BLENDING INDIAN ETHOS WITH INTERNATIONAL EXCELLENCE




Campus Highlights

- Nestled in a lush & green 10+ acre campus
- The Neighborhood of Neopolis, Financial District, Tellapur, Mokila and Narsingi
- Designed with advanced, state-of-the-art infrastructure.

At Shrutham, we don't just prepare students for college.
We prepare them for life on the world stage.

ADMISSIONS OPEN

For more details call:
75 99 69 3333
or visit www. shruthamschools.com

scan for website

Near Neopolis, Narsingi Municipality, Hyderabad, Telangana-500075 info@shruthamschools.com